RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 09.03.2024 | సంపుటి : 10 సంచిక : 239 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

పాతబస్తీకి కొత్తశోభ

ఇక మెట్రో పరుగులు

- ఎంఐఎంతో కలిసి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం
- ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు .. తర్వాత అభివృద్ధిపైనే దృష్టి
- గత పాలకులు ధనికుల కోసం ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో ప్రతిపాదిస్తే మేం దానిని పేదలందరికీ పనికొచ్చేలా మార్పులు చేశాం
- పాతబస్తీ మెట్రోకు శంకుస్థాపన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లోని ఇబ్రహింబాగ్‌లో తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి గీసిన తన చిత్రపటాన్ని అందించగా దానిని స్వీకరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.తెలంగాణ 2050 వైబ్రెంట్ మాస్టర్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నాం.ఓల్డ్ సిటీగా ప్రసిద్ధి చెందిన పాతబస్తీనే అసలైన హైదరాబాద్. గత ప్రభుత్వం ధనికుల కోసం ఎయిర్ పోర్ట్‌కు మెట్రో మార్గం ప్రతిపాదించగా, మా ప్రభుత్వం మాత్రం పేదలందరికీ పనికొచ్చేలా మార్పులు చేసింది చంచల్‌గూడ కారాగారాన్ని నగర శివారు ప్రాంతానికి తరలిస్తాం.పాతబస్తీ వాసుల చదువు కోసం విద్యాలయాలను అభివృద్ధి చేస్తాం. దేశంలో ఉన్న అందరు ముస్లింల గొంతుకగా వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాత్రమే..

– ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):

ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ హైదరాబాద్.. దీనిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంతో మంది కష్టపడ్డారు.. ఆ గుర్తింపును కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ మెట్రోలైన్‌కు శుక్రవారం ఫరూక్ నగర్ డిపో దగ్గర శంకుస్థాపసన చేశారు. ఎంజీ బీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మొత్తం 5.5 కిలోమీటర్ల పొడవునా 4 స్టేషన్లతో ఈ రైలు మార్గాన్ని నిర్మించనున్నారు.రూ. 2వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపైనే దృష్టి పెడతామన్నారు. మూడేండ్లలో ప్రాజెక్టు పూర్తయ్యేలా సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు . ఎంజీబీఎస్, దారుల్ షిఫా జంక్షన్, పురానా హవేలీ, ఇత్తేబాద్ చౌక్, అలీ జాకోట్ల, మీర్ మోమిన్ దర్గా, హరిబౌలీ, శాలిబండ, షంషీర్ గంజ్, అలియా బాద్ ప్రాంతాల మీదుగా ఫలక్ నుమా వరకు ఈ మెట్రో లైన్

మిగతా 2లో..

కోదండరాం,అలీఖాన్‌లకే ఎమ్మెల్సీ ఛాన్స్!

వారిద్దరి నియామకాన్ని ఏమాత్రం తప్పుబట్టని న్యాయస్థానం

పున:సమీక్షకు హైకోర్టు అనుమతించడంతో ఇక లైన్ క్లియర్

త్వరలోనే తెలంగాణ కేబినెట్‌లో నిర్ణయం..?

హైదరాబాద్ బ్యూరో, మార్చి 8 (జనంసాక్షి)

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరాం, అమీర్ అలీఖాన్‌లకే తిరిగి ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశాలు పుష్కలంగా కనబడుతున్నాయి. వారి నియామక విషయంలో ఏ మాత్రం తప్పుబట్టని హైకోర్టు న్యాయస్థానం.. కేవలం పున: సమీక్ష చేసుకోవాలని సూచించడంతో ఇక లైన్ క్లియర్ సంకేతాలు వెలువడుతున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిజం వృత్తిలో విశేష సేవలందించిన అమీర్ అలీఖాన్‌లకే కాంగ్రెస్ సర్కార్ తిరిగి ఎమ్మెల్సీ ఛాన్స్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.

మిగతా 2లో..

ఇక.. ఏటా జాబ్ క్యాలెండర్

యూపీఎస్సీ తరహాలో నియామకాలు ● నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నారు. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధి తో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ

మిగతా 2లో..

రాహుల్ మళ్లీ వయనాడ్ నుంచే..

లోక్‌సభ ఎన్నికలకు 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

ఛత్తీస్‌గఢ్ నుంచి భూపేశ్ బఘేల్ ● తిరువనంతపురం బరిలో మరోసారి శశిథరూర్

- తెలంగాణ నుంచి బరిలో నలుగురు
- చేవెళ్ల నుంచి సునీతా మహేందర్ రెడ్డి
- జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్
- నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్
- మహబూబాబాద్ నుంచి బలరాంల పేర్లు
- తొలి జాబితలో చోటు దక్కని వంశీచంద్

న్యూఢిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా పోటీచేయబోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు

మిగతా 2లో..

హైదరాబాద్‌లో తొలి డబుల్ డెక్కర్ కారిడార్

నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్(జనంసాక్షి): జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాల ప్రజలు, వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. జాతీయ రహదారి – 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు. కండ్లకోయ జంక్షన్ నుంచి తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు ప్రస్థానం ప్రారంభం కానుంది.ఈ కారిడాదర్ సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వద్ద ముగుస్తుంది. దీని మొత్తం పొడవు 5.320 కి.మీ. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.650 కి.మీ., అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.600 కి.మీ ఉంటుంది. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు

మిగతా 2లో..

మేడిగడ్డ ఎందుకు కూలింది?

ఎన్డీఎస్ఏ కమిటీ లోతైన అధ్యయనం ● అన్నారం బ్యారేజీ సందర్శన

సీపేజీలపై విస్తృత అధ్యయనం ● కమిటీ నివేదిక తర్వాతే అవసరమైన చర్యలు

కాళేశ్వరంపై నిపుణుల సలహాలే ముఖ్యం : మంత్రి శ్రీధర్‌బాబు

మహదేవ్‌పూర్(జనంసాక్షి):జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిశీలన రెండోరోజు కొనసాగుతోంది. నిపుణుల బృందం ఇవాళ అన్నారం బ్యారేజీని సందర్శించింది. గురువారం రాత్రి రామగుండంలో బస చేసిన కమిటీ సభ్యులు, అక్కడి నుంచి ఇవాళ ఉదయం నేరుగా అన్నారం బ్యారేజీకి చేరుకున్నారు. బ్యారేజీలో ఏర్పడ్డ సీపేజీలు, బుంగలు, లీకేజీల ప్రాంతాన్ని చూసి వివరాలు సేకరించారు. బ్యారేజీపై కలియతిరిగి విస్తృత అధ్యయనం చేశారు. మధ్యాహ్నం వరకు అన్నారం బ్యారేజీ వద్దనే పరిశీలించి అక్కడి నుంచి సుందిళ్ల బ్యారేజీకి వెళ్లారు.ఎన్డీఎస్ఏ కమిటీ మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు, మేడిగడ్డ బ్యారేజీ ఆరు, ఏడు, ఎనిమిది బ్లాక్‌లు, దెబ్బతిన్న, కుంగిన ప్రాంతాలను పరిశీలించారు. బ్యారేజీ వద్ద ఆనకట్ట కుంగుబాటుకు ఏ మేరకు ఉందన్నది నిశితంగా పరిశీలించారు. దిగువకు వెళ్లి, 7వ బ్లాక్‌లోని 19, 20, 21 పియర్ల కుంగుబాటుకు దారితీసిన కారణాలను సమగ్రంగా అధ్యయనం చేశారు. బ్యారేజీకి ఏర్పడ్డ పగుళ్లను నిశితంగా పరిశీలించారు.రాఫ్ట్ దిగువన ఇసుక పూర్తిగా కొట్టుకుపోయి ఖాళీ ఏర్పడి ఉండటాన్ని కమిటీ సభ్యులు గమనించారు. బ్యారేజీ6, 8 బ్లాకుల పియర్లలోనూ పగుళ్లు ఏమైనా ఉన్నాయన్నది, నిపుణుల బృందం పరిశీలించింది. ఆనకట్ట సామర్థ్యాన్ని పూర్తిగా విశ్లేషించి, ఎలాంటి మరమ్మతులు అవసరమో ఈ కమిటీ సిఫార్సు చేయనుంది. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీకి కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వం వహిస్తున్నారు. కమిటీలో మరో ఐదుగురిని సభ్యులుగా నియమించారు. సెంట్రల్ సాయిల్ అండ్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యూసీ విద్యార్థి, సెంట్రల వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన శాస్త్రవేత్త ఆర్‌పాటిల్, కేంద్ర జల సంఘం డైరెక్టర్లు శివ కుమార్ శర్మ, రాహుల్ కుమార్

మిగతా 2లో..

ఎప్పటిలానే ఈసారీ అధికారం మాదే:మోదీ

దిల్లీ(జనంసాక్షి):2014, 2019 ఎన్నికల ఫలితాలనే ఈ సారి పునరావృతం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. శుక్రవారం దిల్లీలోని భారత మండపంలో 'నేషనల్ క్రియేటర్స్ అవార్డు' లను ఆయన అందజేశారు. సృజనాత్మక వీడియోలు, కథనాలతో సమాజంలో మార్పు కోసం కృషి చేస్తున్న కంటెంట్ క్రియేటర్స్‌ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను నూతనంగా ప్రవేశపెట్టింది. "స్టోరీ టెల్లింగ్, సామాజిక మార్పు, పర్యావరణ పరిరక్షణ, విద్య, గేమింగ్ వంటి వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారిని గుర్తించి, ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశం" అని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది."మహిళా దినోత్సవం, శివరాత్రి రోజున ఈ అవార్డులను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. విజేతలకు నా అభినందనలు. సృజనాత్మకతతో ఈ రోజు మీరంతా ఇక్కడిదాకా చేరుకున్నారు. భారత్ భవిష్యత్తు గురించి చర్చించేందుకే మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. పరిస్థితులకు అనుగుణంగా వచ్చే మార్పులను స్వీకరించడం మన బాధ్యత.

మిగతా 2లో..

'జమిలి'పై త్వరలో నివేదిక

అందించనున్న కోవింద్ కమిటీ

దిల్లీ(జనంసాక్షి): ఏకకాల ఎన్నికలపై భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ తన తుది నివేదికను సిద్ధం చేసినట్లు సమాచారం.దీనిని ప్రభుత్వానికి త్వరలో అప్పగించే పనిలో నిమగ్నమైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను అన్వేషించి తగు సిఫార్సులు చేసేందుకుగాను మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో సెప్టెంబర్ 2023న ఓ కమిటీ ఏర్పాటైంది.2029 నుంచి ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేలా నిబంధనలను మార్చే విధానాన్ని సూచించడమే కాకుండా లోక్‌సభ, అసెంబ్లీలతోపాటు అన్ని స్థానిక సంస్థల ఎన్నికలకు ఉమ్మడి ఓటరు జాబితా ఉండాలని సిఫార్సు చేయనున్నట్లు సమాచారం. ఇందుకోసం ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలతోపాటు రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాల్సిన అవసరం ఉంటుందని తెలుస్తోంది. పార్లమెంటు సభల వ్యవధిపై ఆర్టికల్ 83, రాష్ట్రపతి లోక్‌సభ రద్దుపై ఆర్టికల్ 85, రాష్ట్ర శాసనసభల వ్యవధికి సంబంధించి ఆర్టికల్ 172, రాష్ట్ర శాసనసభల రద్దుపై ఆర్టికల్ 174, రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించి

మిగతా 2లో..

గ్యాస్‌పై కేంద్రం తాయిలం

బండపై రూ. 100 తగ్గింపు

మహిళా దినోత్సవ కానుక అన్న మోడీ

ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు

న్యూఢిల్లీ(జనంసాక్షి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా

మిగతా 2లో..

పండుగపూట విషాదం

శ్రీరాంసాగర్‌లో ముగ్గురు యువకులు గల్లంతు

2లో

సారీ నాన్నా.. నేను జేఈఈ చేయలేను

తండ్రికి క్షమాపణలు చెబుతూ సూసైడ్ లెటర్

కోటాలో మరో విద్యార్థి బలవన్మరణం

2లో

మహాశివరాత్రి ఉరేగింపులో అపశృతి

శివ బారాత్‌లో 14 మంది చిన్నారులకు విద్యుద్ఘాతం

2లో

నైజీరియాలో దారుణం

పాఠశాలలపై బందిపోట్ల దాడి..

ఏకంగా 280 మందికి పైగా చిన్నారుల కిడ్నాప్

2లో

పాతబస్తీకి కొత్తశోభ

నిర్మాణం జరగనుంది. సాలర్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నుమా ఏరియాల్లో స్టేషన్లను నిర్మించనున్నారు. మతపరమైన చారిత్రక కట్టడాలకు డ్యామేజీ లేకుండా రోడ్డు విస్తరణను 100 ఫీట్లకే పరిమితం చేశారు. స్టేషన్ల వద్ద రోడ్డును 120 ఫీట్లకు విస్తరించాలని నిర్ణయించారు. ఈ లైన్ అందుబాటులోకి వస్తే చార్మినార్,సాలర్ జంగ్ మ్యూజియం వంటి చారిత్రక కట్టడాలను చూసేందుకు పర్యాటకులకు సౌకర్యంగా ఉటుంది. శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం వెంట ఎంపీ అసదుద్దీన్ తదితరులు ఉన్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మెట్రోను పొడగించనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల పొడవునా ఈ రైలుమార్గంలో 5 మెట్రో స్టేషన్లు ఉంటాయి. దీనికి రూ.2 వేల కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. నిర్మాణం పూర్తయితే సికింద్రాబాద్ నుంచి జేబీఎస్, ఎంజీబీఎస్ మీదుగా పాతబస్తీకి ప్రయాణం చేయొచ్చు. సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్ గంజ్, ఫలక్ నుమా మెట్రో స్టేషన్లు ఉంటాయి. మత పరమైన నిర్మాణాలకు ఆటంకాలు సృష్టించకుండా మెట్రో నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. కేటాయించిన నిధుల్లో రూ.వెయ్యి కోట్లు స్థల సేకరణకే వెళ్తాయని అధికారులు చెబుతున్నారు. ఓల్డ్ సిటీ మెట్రో అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ కష్టాలు తీరడంతోపాటు పాతబస్తీ మరింత అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని అంటున్నారు.

హైదరాబాద్‌లో ప్రతి గల్లీ అభివృద్ధి మా ప్రభుత్వం బాధ్యతే

హైదరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలంగాణ 2050 వైబ్రెంట్ మాస్టర్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. భాగ్యనగర ప్రగతిని నిరాటంకంగా కొనసాగించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు సీఎం వివరించారు. ఎంజీబీఎస్-ఫలక్‌నుమా వరకు ఐదున్నర కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గానికి సీఎం, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో కలిసి శంకుస్థాపన చేశారు.గత ప్రభుత్వాల హయాంలో జరిగిన భాగ్యనగర అభివృద్ధిని ఏమాత్రం తగ్గకుండా సర్కార్ పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. పాతబస్తీలో రోడ్ల విస్తరణకు రూ.200 కోట్లు, మీరాలం వంతెన కోసం 360 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ చాంద్రాయణజంక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పిన సీఎం పాతబస్తీకిఅవసరమైన నిధులన్నీ సమకూరుస్తామని తెలిపారు. "కులీ కుతుబ్‌షా నుంచి మొదలు పెడితే, నిజాం నవాబులు వరకు హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. అంతర్జాతీయ చిత్ర పటంలో భాగ్యనగరానికి ఒక ప్రత్యేకమైన ప్రతిష్ఠను తీసుకువచ్చారు. ఆ ఖ్యాతిని కొనసాగించాల్సిన బాధ్యత మా ప్రభుత్వం మీద ఉంది. ఎన్నికలు వచ్చినపుడే రాజకీయాలు, మిగతా సమయంలో అభివృద్ధినే ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని నడుచుకుంటాం.ఓల్డ్ సిటీగా ప్రసిద్ధి చెందిన పాతబస్తీనే అసలైన హైదరాబాద్‌గా సీఎం అభివర్ణించారు. గత ప్రభుత్వం ధనికుల కోసం ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో మార్గం ప్రతిపాదించగా, తమ ప్రభుత్వం మాత్రం పేదలందరికీ పనికొచ్చేలా మార్పులు చేసిందని సీఎం పేర్కొన్నారు. చంచల్‌గూడ కారాగారాన్ని నగరం శివారు ప్రాంతానికి తరలిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్, పాతబస్తీ వాసుల చదువు కోసం విద్యాలయాలను అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. దేశంలో ఉన్న అందరు ముస్లింల గొంతుకగా వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేని ముఖ్య మంత్రి కొనియాడారు.ఎంపీ అసదుద్దీన్ మాట్లాడుతూ" రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారు "హైదరాబాద్‌కు గుండెలాంటి పాతబస్తీకి వచ్చిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం. ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తారని ఆశిస్తున్నాం. రేవంత్‌రెడ్డి చాలా పట్టుదలతో ఇంతటి స్థాయికి వచ్చారు. రాష్ట్రంలో ప్రజలు కలిసిమెలిసి జీవిస్తు న్నారు. కొన్ని శక్తులు విధ్వంసానికి కుట్రలు పన్నుతున్నాయి, వాటిని సమూలంగా అడ్డుకోవాలి. పాతబస్తీలో అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని కలవగానే రూ.120 కోట్లు విడుదల చేశారు. రాష్ట్రాభివృద్ధిలో రేవంత్‌రెడ్డికి మేం అండగా ఉంటాం." అని పేర్కొన్నారు.

మేడిగడ్డ ఎందుకు కూలింది?

సింగ్‌ఉన్నారు. ఎన్‌డీఎస్‌ఏ టెక్నికల్ డైరెక్టర్ అమితాబ్ మీనా కమిటీ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని కమిటీ నాలుగు నెలల లోపు నివేదిక ఇవ్వాలని ఎన్‌డీఎస్‌ఏ గడువు నిర్దేశించింది. మూడు ఆనకట్టల డిజైన్లకు సంబంధించిన ఫిజికల్, మేథమెటికల్ మోడల్ స్టడీస్‌ను పరిశీలించాలని పేర్కొంది. మేడిగడ్డ ఆనకట్ట కుంగుబాటుతో ఇతర అంశాలకు కారణాలను కమిటీ పరిశీలించాలని స్పష్టం చేసింది. మూడు ఆనకట్టల విషయంలో తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణ, తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయాల్సి ఉంటుంది. భవిష్యత్?లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలను కూడా కమిటీ సూచించాల్సి ఉంటుంది.

డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచన మేరకు నిర్ణయం

డ్యామ్ సేఫ్టీ అధికారులు, నిపుణుల సూచన మేరకే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల విషయంల నిర్ణయం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వారిచ్చే నివేదిక పరిశీలించి ముందుకు వెళతామని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బిక్షేశ్వర స్వామి దేవాలయంలో ఆయన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ సాగునీటికి ఇబ్బందులు లేకుండా.. తాగునీటికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాళేశ్వరం విషయంలో అవినీతిని పక్కన పెట్టి బిఆర్ఎస్ నేతలు గొప్పలు చెబుతున్నారని అన్నారు. అసలు విషయాలను మాట్లాడడం లేదన్నారు. నీళ్లు నింపాలంటే డ్యామ్ సేఫ్టీ అన్న విషయాన్ని గుర్తించడం లేదన్నారు.

కోదండరాం, అలీఖాన్‌లకే ఎమ్మెల్సీ ఛాన్స్!

ఈ మేరకు తెలంగాణ కేబినెట్ సమావేశంలో తీర్మానించి గవర్నర్ ఆమోదానికి పంపనున్నట్టు సమాచారం. జనవరి 5న కోదండరాం, అలీఖాన్‌లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించిన విషయం విదితమే. వారి నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో పిటిషన్ వేయగా గత కొన్ని వారాలుగా పెండింగ్‌లో ఉంది. గత సర్కారు హయాంలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను తిరస్కరించిన గవర్నర్ తీరును తప్పుబట్టిన న్యాయస్థానం.. కోదండరాం, అలీఖాన్ నియమాకానికి సంబంధించిన గెజిట్‌ను కూడా రద్దు చేసింది. అయితే, వారిద్దరి నియామకాన్ని మాత్రం కోర్టు తప్పుబట్టలేదు. కొత్తగా నియామక ప్రక్రియ ప్రారంభించుకోవాలని, ఎమ్మెల్సీల పేర్లను కేబినెట్‌లో ప్రతిపాదించి గవర్నర్ ఆమోదానికి పంపాలని సూచన చేసింది. దీంతో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కోదండరాం, జర్నలిజం రంగంలో విస్తృత సేవలందించిన అలీఖాన్‌లను తిరిగి నియమించేందుకు సీఎం రేవంత్ సర్కారు యోచిస్తున్నట్టు తెలిసింది. అందుకు పార్టీలోని అందరి ఆమోదం కూడా ఉన్నట్టు తెలుస్తోంది.

గ్యాస్‌పై కేంద్రం తాయిలం

ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఫురికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

ప్రజాపాలనలో మహిళల ప్రాతినిధ్యంపెరిగింది

– మహిళలకు సీఎం రేవంత్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్(జనంసాక్షి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో మహిళల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతున్నదని చెప్పారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలని సీఎం ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడుతామన్నారు. మహిళలకు అండగా ఉండేలా తమ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తుందని అన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం తప్పకుండా దేశమందరి దృష్టిని ఆకర్షిస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

'డీప్‌ఫేక్'ల కట్టడికి చర్యలు

ఎన్నికల తర్వాత కొత్త రూల్స్:కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

దిల్లీ(జనంసాక్షి):సమాజానికి, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు.వీటిని అరికట్టేందుకు తగిన పరిష్కారాలు కనుగొనాలని డిజిటల్ మాధ్యమాలను కోరినట్లు తెలిపారు. దీనిపై ఎన్నికల తర్వాత నిబంధనలను ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు."మనలాంటి ప్రజాస్వామ్య దేశాల్లో నకిలీ సమాచార వ్యాప్తి సమాజానికి హాని చేస్తుంది. అది మన దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అందుకే, ఈ విషయంపై మేం డిజిటల్ మాధ్యమాలతో నిర్మాణాత్మక చర్చలు జరుపుతున్నాం. డీప్‌ఫేక్‌ల వ్యాప్తిని అరికట్టేందుకు ఆ సంస్థలు కూడా నిరంతరం చర్యలు చేపడుతున్నాయి. ఎన్నికల తర్వాత ఇందుకు అవసరమైన నిబంధనలను ఖరారు చేస్తాం. ఇందుకోసం చట్టంలో కొత్త నిబంధనలు లేదా అవసరమైతే కొత్త చట్టం తీసుకొస్తాం" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధ ద్వారా డీప్‌ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సరికొత్త సవాళ్లు విసురుతున్న విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో ఇలాంటివి మరింత ప్రమాదకర పరిస్థితులకు దారితీసే అవకాశముందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో వీటిని తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. ఆ మధ్య సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది.

ఇక ఏటా జాబ్ క్యాలెండర్

తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.నియామక పక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధి పతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

పండుగపూట విషాదం

శ్రీరాంసాగర్‌లో ముగ్గురు యువకులు గల్లంతు

నిజామాబాద్(జనంసాక్షి):జిల్లాలో పండగపూట విషాదం చోటుచేసుకుంది. శ్రీరాంసాగర్ జలాశయంలో ముగ్గురు గల్లంతయ్యారు. ఈ విషాదకర ఘటన మెండోర మండలం ముప్కాల్ ఎస్సారెస్సీ లక్ష్మీకాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద శుక్రవారం జరిగింది. యువకుల కోసం స్థానికులు, అధికారులు గాలిస్తున్నారు. గల్లంతైన యువకులు జక్రాన్ పల్లి మండలం గున్యాతండా చెందిన సాయినాథ్, లోకేష్, మున్నాగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆందోళన చెందున్నారు.

మహాశివరాత్రి ఉరేగింపులో అపశృతి

– శివ బారాత్‌లో 14 మంది చిన్నారులకు విద్యుద్ఘాతం

కోట(జనంసాక్షి): మహాశివరాత్రి రోజు ఉరేగింపులో విషాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ లోని కోటాలో శివ బారాత్ ఉత్సవంలో దాదాపు 14 మంది చిన్నారులు విద్యుతాఘాతానికి గురైయ్యారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. కాళీ బస్తీ నుండి భక్తులు కలశంతో ఉరేగింపుగా బయలుదేరారు. అదే సమయంలో ఓ పిల్లవాడు 20 ఫిట్స్ ఉండే ఐరన్ పైప్ పట్టుకొని వెళ్తున్నాడు. పైప్ హైటెన్షన్ వైర్లకు తాకి బాబుతో పాటు చుట్టు పక్కల ఉన్న 13 మందికి తీవ్ర గాయాలైయ్యాయి. వారిని కోటలోని ఓ॥ూ హాస్పిటల్ లో చేర్పించి ట్రీట్మెంట్ అందిస్తున్నారు. సీరియస్ గా ఉన్నవారిని జైపూర్ లోని మరో హాస్పిటల్ కు రిఫర్ చేశారు. వారిలో 25 సంవత్సరాలు ఉన్న వ్యక్తి తప్పా మిగితావారందరూ 14సంవత్సరాల లోపు వారే ఉన్నారు. ఓ పిల్లాడికి లోక్ సభ స్పీకర్, కోటా ఎంపీ ఓం బిర్లా ప్రమాదంపై స్పందించారు. చిన్నారులకు మెరుగైన ట్రీట్మెంట్ అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

హైదరాబాద్‌లో తొలి డబుల్ డెక్కర్ కారిడార్..

వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాకపోకలు సాగించేందుకు వీలుగా బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా రెండు చోట్ల ర్యాంపులు నిర్మించనన్నారు. ఇది పూర్తయిన తర్వాత ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణం మరింత వేగంగా సాగనుంది.ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో ప్యారడైజ్ జంక్షన్ మీదుగా రోజుకు సగటున 1,57,105 వాహనాలు.. ఓఆర్ఆర్ జంక్షన్ సమీపంలో 72,687 వాహనాలు ప్రయాణిస్తున్నాయి. ఇరుకైన రహదారి కావడం, భారీగా వాహన రాకపోకలతో.. నిత్యం వాహనదారులు, ఆయా ప్రాంతాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. తరచూ ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయంతో పాటు ఇంధన వ్యయం, ప్రమాదాల సంఖ్య తగ్గనుంది.

'జమిలి'పై త్వరలో నివేదిక

ఆర్టికల్ 356 ఇందులో ఉన్నట్లు సమాచారం.రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుండగా.. స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు నిర్వహిస్తాయి. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు నిర్వహించాలని భాజపా వంటి పార్టీలు కోవింద్ కమిటీకి సూచించాయి. మరోవైపు ఒకవేళ జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల కోసం ప్రతీ 15 ఏళ్లకు సుమారు రూ.10వేల కోట్లు అవసరమవుతాయని కేంద్ర ఎన్నికల సంఘం అంచనా వేసింది.ఇదిలాఉంటే, జమిలి ఎన్నికలపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రుతురాజ్ అవస్థీ నేతృత్వంలోని న్యాయ కమిషన్ కూడా కీలక సిఫార్సులకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు వీలుగా రాజ్యాంగంలో కొత్త అధ్యాయాన్ని (చాప్టర్) చేర్చాలని అది సూచించనున్నట్లు తెలుస్తోంది. ఈ నివేదిక ప్రకారం.. దేశంలో తొలి జమిలి ఎన్నికలు 2029 మే-జూన్‌లో జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు ఇటీవల వెల్లడించాయి.

ఎప్పటిలానే ఈ సారీ అధికారం మాదే

తక్కువ ధరకు డేటా, మొబైల్ ఫోన్లు లభిస్తుండటంతో ఎంతో మంది కంటెంట్ క్రియేటర్లకు అవకాశం లభిస్తోంది. ఈ అవార్డులు దేశంలోని ప్రతి యువ కంటెంట్ క్రియేటర్ ప్రతిభకు నిదర్శనం. గత ఎన్నికల్లో మాదిరే ఈ సారి భాజపా క్లీన్‌స్వీప్ చేస్తుంది. అదే మా లక్ష్యం" అని ప్రధాన మోదీ అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ అంబాసిడర్ అవార్డు అందుకున్న మల్హార్ కలాంజేను ఉద్దేశించి 'సన్నగా కనిపిస్తున్నావ్.. బాగా తినాలి' అని సరదాగా వ్యాఖ్యానించారు.ఈ అవార్డుల కోసం 20 విభాగాల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 1.5 లక్షల నామినేషన్స్ వచ్చాయి. వారికి మద్దతుగా పది లక్షల మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులోంచి 23 మందిని విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురు అంతర్జాతీయ క్రియేటర్స్ ఉన్నారు. మోస్ట్ క్రియేటివ్ క్రియేటర్ అవార్డును మహిళల విభాగంలో శ్రద్ధ, పురుషుల విభాగంలో ఆర్జే రౌనాక్ అందుకున్నారు.

రాహుల్ మళ్లీ వయనాడ్ నుంచే..

మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీ చంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్ఠానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢిల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. ఇక మార్పు చేర్పులు పూర్తి అయ్యాక, తుది జాబితాను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ నుంచి 7 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యినట్లు సమాచారం వచ్చినా ఎందుకనో నాలుగుసీట్లను మాత్రమే ప్రకటించారు. చేవెళ్ల నుంచి మాజీమంత్రి పి.మహేందర్ రెడ్డి భార్య సునీతా మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. వీరిద్దరూ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఆమె జడ్పీ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. గురువారం ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరాం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ నుంచి పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గాల వారీ బలాబలాలు, సామాజిక సమీకరణల ప్రకారం అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. పదిమంది పేర్లతో తొలి జాబితా విడుదల అవుతుందని ప్రచారం జరిగింది. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. దీంతో మిగతా 16 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా వెలువడాల్సి ఉంది. కాగా, సికింద్రాబాద్, పెద్దపల్లి, నల్గొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి స్థానాలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం .కేరళ- తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల జాబితా ఖరారు చేసేందుకు నిర్వహించిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ వయనాడ్ నుంచి రాహుల్ పోటీ చేస్తారని ఏఐసీసీ ప్రకటించింది. 2019 ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు అమేథీలో కూడా పోటీ చేశారు. అమేథీ నియోజకవ

భోళాశంకరుడి వద్ద బోలెడు భక్తులు

- స్వామివారి దర్శననికి 6 గంటల సమయం
- సామాన్య భక్తుడికి తప్పని తిప్పలు
- వీఐపీల మోజులో అధికారులు

భోళా శంకరుడు, పేదల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే ఏములాడా రాజన్నను దర్శించుకునేందుకు మహాశివరాత్రి సందర్భంగా బోలెడు భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు.. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలలో హర హర మహాదేవ శంభోశంకర... ఓం నమ:శ్శివాయ.. అనే శివ నామస్మరణతో మార్మోగిపోయింది.

- రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 8 (జనంసాక్షి)

శివ నామస్మరణతో మారుమోగిన రాజన్న ఆలయం



భక్తులు సర్వదర్శనం,శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్లలో గంటల తరబడి బారులు తీరారు.కోడెమొక్కు చెల్లించుకునే క్యూలైన్లలో భక్తుల రద్దీ నెలకొంది. సామాన్య భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు 6 గంటలకు పైగా సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు జర్నలిస్టులకు అధికారులకు శుక్రవారం వేకువజామున రెండున్నర నుండి మూడున్నర వరకు ప్రత్యేక దర్శన సౌకర్యం ఉంటుందని ఆలయ అధికారులు తెలిపినప్పటికీ ఆలయ అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజాప్రతినిదులు, జర్నలిస్టుల కుటుంబాలు, అధికారులు ఇబ్బందులు స్వామివారి దర్శనానికి పలు ఇబ్బందులు పడ్డరు. సాయంత్రము మహా మండపంలో స్వామివారికి ఆలయ అర్చకులు లింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

వీఐపీల తాకిడితో సామాన్యుల భక్తులకు ఇబ్బందులు..

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలో నిల్చున్నారు. వీఐపీల కోసం ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 300 రూపాయల టికెట్ కేటాయించడంతో ఆ క్యూ లైన్ లో భక్తులు రద్దీ లేదు. వివిఐపి ల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసిన దానిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి విధులు నిర్వహిస్తున్న పోలీసులు తమకు అనుకూలంగా ఉన్న వారిని క్యూలైన్ ద్వారా పంపడంతో భక్తులకు యిబ్బందులు తలెత్తాయి. పోలీసులకు సంబంధించిన వారితో పాటు అధికార పార్టీకి చెందిన చోటామోటా నాయకులు ప్రతి ఒక్కరు అట్టి క్యూలైన్ ద్వారా లోపలికి వెళ్తుండగా సామాన్య భక్తుడు గంటా తరబడి చూలాల్నే ఉన్నారు. జిల్లా ఎస్పీ పోలీసులతో జాతర సమావేశం ఏర్పాటు చేసిన క్రమంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ఎవరు కూడా తమకు తెలిసిన వారిని,బంధువులను దర్శనానికి అనుమతించవద్దని చెప్పిన పోలీసులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. వేములవాడ ఎంఎల్ ఏ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ ఆవరణలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు. క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు పరిశీలించి, నిర్వాహకులు, వాలంటీర్లను విప్ అభినందించారు. అనంతరం స్వామి వారిని విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆలయ ఆవరణలో పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు చేశారు.

ఆలయంలో హైకోర్టు జడ్జి పూజలు..

హైకోర్టు జడ్జి కె సురేందర్ కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా, ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ హరికిషన్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జితో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి ప్రేమలత, సబ్ జడ్జి రవీందర్, జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్, జ్యోతిర్మయి, సుజన వారి కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకోగా, వారిని ఆశీర్వదించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని కరీంనగర్ ఎం ఎల్ ఏ గంగుల కమలాకర్, జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి తదితరులు దర్శించుకున్నారు.

భక్తుల జాగరణ

మహాశివరాత్రి జాతర వచ్చిందంటే భక్తులు శివరాత్రి పర్వదినం రోజు జాగరణ చేయడం ఆనవాయితీ. వారు ఉంటున్న ప్రదేశాన్ని శుభ్రం చేసి మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగించి నైవేద్యంగా బెల్లము, శనిగలు, కందగడ్డ, వివిధ రకాల పండ్లతో స్వామివారికి నైవేద్యం పెడతారు. జాగరణ ఉన్న భక్తులు ఎలాంటి ఆహారం తీసుకోకుండా రాత్రివేళ నిద్ర పోకుండా జాగరణ చేస్తారు.

లింగోద్భవ కాలంలో ప్రత్యేక పూజలు..

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి 11.30 నుండి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.

శివ స్వాములకు ఇబ్బందులే...

మండల కాలం శివ దీక్ష తీసుకున్న స్వాములు మహాశివరాత్రి రోజున స్వామివారిని దర్శించుకునేందుకు వారికి సమయం కేటాయించారు. ఆ సమయంలో సామాన్య భక్తులను కూడా దర్శనానికి అనుమతించడంతో శివదీక్షాపరులు ఇబ్బందులు పడ్డారు. గతం కంటే అరగంట సమయం పొడిగించినప్పటికీ శివ స్వాములకు ఇబ్బందులు తప్పలేదు.

ఆకట్టుకున్న శివోహం కార్యక్రమాలు..

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శివోహం శివార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ అంతర్జాతీయ కళాకారులతో కళా ప్రదర్శనలు పలువురిని మంత్రముగ్ధుల్ని చేశాయి. మహా శివరాత్రి జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షణలో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ లు భీమ్యనాయక్,గౌతమి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి
జాతీయ స్థాయిలో అత్యల్ప నీటి వినియోగం అవార్డు

- అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్, ఎమ్‌డీ ఎన్.బలరామ్
- డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు

గోదావరిఖని, మార్చి 8 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయస్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్ గా అరుదైన అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయస్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రదానోత్సవ వేడుకలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అతిథులు అందజేశారు. జాతీయస్థాయిలో 500 మెగావాట్ల పై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడం పట్ల సంస్థ చైర్మన్, ఎండి ఎన్ .బలరామ్, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు.

సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఒక గంటలో ఒక మెగా వాట్ విద్యుత్ ఉత్పాదనకు గరిష్టంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ఒక ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు సూచిస్తుంటారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటూ ఉంటుంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తాను తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న సాంకేతికత వలన ఒక గంటలో మెగావాట్ విద్యుత్ ఉత్పాదనకు నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా అనగా 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తోంది. దీనితో ఈ అవార్డును జాతీయస్థాయిలో దక్కించుకుంది. గతంలో కూడా ఈ తరహా అవార్డులను ఇదే ప్లాంటు పలుమార్లు అందుకుంది.

ప్రత్యేక శ్రద్ధ- ఆధునిక సాంకేతికత తో గుర్తింపు

విద్యుత్ ఉత్పాదనకు అతి తక్కువ నీటిని వినియోగించుకోవడం కోసం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ముఖ్యంగా హైడ్రోబిన్ సిస్టం వినియోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. జీరో లిక్విడ్ డిస్చార్జి (జెడ్.ఎల్.డి) వ్యవస్థ లను కూడా నిర్వహించడం వల్ల ప్లాంట్ లో వివిధ విభాగాల నుంచి బయటకు విడుదలవుతున్న అపరిశుభ్ర నీటిని సైతం పూర్తి స్థాయిలో శుద్ధి చేస్తున్నారు. తిరిగి వినియోగిస్తున్నారు. అలాగే ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే ఫ్లై యాష్ ను ఎప్పటికప్పుడు బయటకు రవాణా చేస్తూ ఉండటం వల్ల ఈ ప్రక్రియకు వాడాల్సిన నీటిని కూడా పొదుపు చేయగలుగుతున్నారు.

నిరంతరాయంగా నీటి నాణ్యత, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలోనే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం "బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ ప్లాంట్"గా ఎంపికైంది. ఈ అవార్డును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తరఫున అధికారులు కె చంద్రలింగం, ఎల్. జె. వి సుబ్బారావు , ఐ ఆర్ ఈ డి మాజీ డైరెక్టర్ నుంచి అందుకున్నారు.

పర్యావరణ చర్యలకు అనేక అవార్డులు

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో యాజమాన్యం తీసుకుంటున్న అనేక పర్యావరణహిత చర్యలకు ఇప్పటికే పలు జాతీయస్థాయి అవార్డులను ఈ కేంద్రం అందుకుంది. నూటికి నూరు శాతం ఫ్లై యాష్ ను సద్వినియోగం చేస్తున్నందుకుగాను దక్షిణ భారత స్థాయిలో అత్యుత్తమ ప్లాంట్‌గా మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారి ద్వారా గోవాలో గత నెలలో జరిగిన ఒక కార్యక్రమంలో అవార్డు ను అందుకుంది. ఈ ప్లాంట్ ప్రారంభించినప్పటి నుండి ప్రతి ఏడాది అత్యుత్తమ ఫ్లై యాష్ వినియోగం అవార్డులు కూడా అందుకుంటూ వస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నూరు శాతం పర్యావరణహిత ప్లాంట్ గా రూపుదిద్దడం కోసం సుమారు 696 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డి సల్ఫరైజేషన్ (ఎఫ్.డి.జి) అనే వ్యవస్థను కూడా సింగరేణి సంస్థ ఏర్పాటు చేస్తోంది. త్వరలో నిర్మాణం పూర్తి కావస్తోంది . ఇటువంటి భారీ నిర్మాణాన్ని చేపట్టిన తొలి ప్రభుత్వ సంస్థగా సింగరేణి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందనుంది.

ప్రాజెక్టులపై బిఆర్ఎస్ నేతల అవాస్తవాలు

- బండి సంజయ్ ఓడిపోయినా సవాళ్లేనా?
- మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా

హుస్నాబాద్, మార్చి8 (జనంసాక్షి) : ప్రాజెక్టులపై వాస్తవాలు చెప్పేందుకు తాము ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు మాత్రం డిజిటల్ హంగులు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర, ముత్తారం గ్రామంలోని కైలాస కళ్యాణి క్షేత్రం, త్రికూటేశ్వరాలయాలను ఆయన సందర్శించారు. అక్కడ శివాలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టులో నేడు నీళ్లు లేకుండా పోయాయన్నారు. రాష్ట్రంలో ఒక యాత్ర నిర్వహిస్తున్న నాయకుడు మమ్మల్ని నాస్తికులుగా పోలుస్తున్నాడని, దేవుని పేరుతో రాజకీయం చేసేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఎంపీగా ఉండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయావని, రాజకీయ సన్యాసం తీసుకోవాల్సింది ఆయనేనని పరోక్షంగా బండి సంజయ్‌ను విమర్శించారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రోగ్రాం ప్రారంభిస్తామన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రూ.2కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇప్పటివరకు 26 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. ఫ్రీ జర్నీ కోసం నెలకు రూ.350 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. సీఎంతో చెప్పి కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే గతంలో ప్రకటించిన బాండ్స్ పేమెంట్స్ ఇష్యూ చేస్తామన్నారు.

రెండ్రోజుల పాటు మద్రాస్‌లో ఐఐటీ సమ్మిట్

- కెటిఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మద్రాస్ ఐఐటి ఆహ్వానం అందింది. ఐఐటీ మద్రాస్ తమ విద్య సంస్థలో జరిగే అంట్రపెన్యురల్ సమ్మిట్ అనే కార్యక్రమంలో ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే అంట్రపెన్యురల్ ఫెస్టివల్ ఈ- సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటీ మద్రాస్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఈ- సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అంట్రపెన్యురల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను, ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది. కేటీఆర్‌కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని, భవిష్యత్తు అంట్రపెన్యురల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఐఐటీ మద్రాస్ పేర్కొంది. ఐఐటీ మద్రాస్ విద్యార్థులు ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దేశంలోనే అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమంలో నిలిచింది. శని,ఆదివారాల్లో జరగనున్న ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్, హెచ్‌సీఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది.

బిజెపి ముఖ్యనేతలతో
మాధవీలత భేటీ

- హైదరాబాద్‌లో సహకరించాలని వినతి

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత సైదాబాద్‌లో పార్టీ ముఖ్యనేతలను కలిశారు. అండగా నిలిచి పార్టీ విజయానికి సహకరించాలని ఆమె కోరారు. భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీలను నివాసాలకు వెళ్లి కలిశారు. డివిజన్ ముఖ్య నేతలను పిలిపించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవీలతను సత్కరించారు. చాదర్‌ఘాట్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవిలతను కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డితో కూడిన బృందం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మోదీ గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించి మాధవిలత విజయం కోసం తమ వంతు కృషి చేస్తానని వెల్లడించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్,నాయకులు తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, మందడి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం

- జీవో 3 రద్దు చేయాల్సిందే
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం జరుగుతోందని జీవో 3 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు పోలీస్ శాఖలో కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, జీవో 3 తీసుకొచ్చి ఉద్యోగాల్లో మహిళలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. జీవో 3 వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు అన్యాయం జరిగే ఈ జీవోపై అవసరం అయితే సుప్రీం కోర్టుకైన వెళ్ళాలని కవిత పిలుపుపిచ్చారు. మహిళా వ్యతిరేక ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కార్ మారుతోందన్నారు. పీజీటీ, జెఎల్ పోస్టుల్లో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. ప్రజలను కలవటం లేదని కేసీఆర్‌ను విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ప్రజలకు కనడపడం లేదని ప్రశ్నించారు. ఆయన ఢిల్లీ నేతలనే కలుస్తారని.. ఇక్కడ ప్రజలను కలవరని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం రోజు ధర్నా చేయాల్సి రావడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సంతోషంగా సంబురాలు చేసుకునే ఉమెన్స్ డే రోజున ఆడబిడ్డల ఉద్యోగాలకై ధర్నాలు చేసే దౌర్భాగ్యపు స్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి మహిళల ఉద్యోగాల విషయంలో కోత విధించారన్నారు. వికలాంగులు, మహిళలకు తోడు ఉండకుండా ఎవరికి తోడు ఉంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. మహిళలను కాస్త ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే ఏ ఒక్క కార్యక్రమం బీఆర్ఎస్ చేయలేదని వెల్లడించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లలకు వ్యతిరేకంగా జీవో 3 తెచ్చిందని విమర్శించారు. ఈ జీవో వల్ల ఉద్యోగాల్లో అమ్మాయిలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవోను రద్దుచేసి, హైకోర్టులు పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలతో ముందుకు వెళ్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా నిలదీస్తామని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల గురుకులాల్లో మహిళలకు 12 శాతం ఉద్యోగాలే వచ్చాయన్నారు. తనకే అన్ని చట్టాలు తెలుసున్నట్టు సీఎం రేవంత్ వ్యవహరిస్తారని చెప్పారు. మహిళలకు 33 శాతం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని విమర్శించారు.

రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు.. గుడ్డి గుర్రం

రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని.. గుడ్డి గుర్రమని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మూన్నెళ్ళ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీవో3ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ముగిసింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళల వాటా మహిళకు రావాలని.. గత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారన్నారు. ఒక అమ్మాయి చనిపోతే రాజకీయానికి వాడుకున్నారని మండిపడ్డారు. జీవో 3 నిజమైతే 30వేల ఉద్యోగాల్లో ఎంత రిజర్వేషన్లు అమలు చేశారని ప్రశ్నించారు. నిరుద్యోగులు కన్ఫ్యూజ్‌లో ఉన్నారన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో మహిళలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరని.. తమ పోరాటం మహిళలకే కానీ పురుషులకు అన్యాయం చేయాలని కాదన్నారు.

ప్రజలకు స్వేచ్ఛ, స్వచ్ఛత

రెండూ అవసరమే...!!!

బ్రిటిష్ వాడి పరిపాలనలో మన భారతీయులకు స్వేచ్ఛలేదనే ప్రాథమిక కారణంతో ఎందరో మహనీయులు వారి జీవితాలను ఫణంగా పెట్టి మరణాలను కూడా లెక్క చేయక తెల్లవాడి కబంధ హస్తాల నుండి దేశాన్ని విడిపించి మన చేతులలో పెట్టారు. ఆ తరువాత మన రాజ్యాంగాన్ని మనమే రాసుకుని మనకి మనమే సమర్పించుకున్నాం. అందులో కీలకమైన ప్రాథమిక హక్కులలో మొట్టమొదటిది భావ ప్రకటనా స్వేచ్ఛ. నిన్నటి సుప్రీం కోర్టు తీర్పు ఇదే విషయాన్ని నొక్కి చెప్పింది. ఆర్టికల్ 19(1) (ఎ) ప్రకారం భావ వ్యక్తీకరణ అనేది ప్రతీ భారతీయుని హక్కు. అలాగే తమిళనాడులోని తూత్తుకుడిలోని వేదాంత గ్రూపు సంస్థ స్టీరిలైట్ కాపర్ ఫ్యాక్టరీ మూసివేత సరైనదేనంటూ గౌరవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ గారు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, స్వచ్ఛమైన నీరు త్రాగడం కాలుష్యము లేని గాలిని పీల్చడం, అనారోగ్యం వ్యాధులు లేని జీవితం గడపడం పౌరులు హక్కు అని తీర్పు ఇచ్చారు. రాబడి ఉపాధి పెరిగిన కూడా స్వచ్ఛమైన గాలి నీరు లేకపోతే ఏం ప్రయోజనం అని తెలపడం చాలా మంచి విషయం. ఈ రెండు తీర్పులు దేశ పౌరులకు ఉండే హక్కులను తెలియ జేస్తున్నాయి. మన రాజ్యాంగం యొక్క ఔన్నిత్యం, గొప్పతనం ఎలాంటిదో స్పష్టంగా తెలుసుకోవచ్చు. పరిశ్రమలు ప్రజలకు ఉపాధి కల్పించడం దేశానికి అవసరం. గాలి కాలుష్యం వలన ఎన్నో అనారోగ్యాలు కలుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల మనుషులకు, జంతువులకు వ్యాధులు వస్తాయి. ఇది భూమిపై మరియు నీటిలోని సున్నితమైన పర్యావరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది మరియు గ్లోబల్ వార్మింగ్ మరియు వాతావరణ మార్పులకు కారణమవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక నివేదిక ప్రకారం ఆరుబయట గాలి కాలుష్యం అనేది తక్కువ, మధ్యస్థ మరియు అధిక-ఆదాయ దేశాలలో ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే ప్రధాన పర్యావరణ ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం 2019లో బయటి వాయు కాలుష్యం-సంబంధిత అకాల మరణాలలో 37 శాతం గుండె జబ్బులు మరియు స్ట్రోక్ కారణంగా సంభవించాయి, 18 శాతం మరియు 23% మరణాలు వరుసగా క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ మరియు తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ల కారణంగా సంభవించాయి మరియు 11% మరణాలు శ్వాసకోశంలో క్యాన్సర్ కారణంగా సంభవించాయి. ప్రతి సంవత్సరం, వాయు కాలుష్యానికి గురికావడం వల్ల 7 మిలియన్ల మంది అకాల మరణిస్తున్నారు. కాలుష్య కారకాలలో పర్టిక్యులేట్ మ్యాటర్ , కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, ఓజోన్ మొదలైనవి ముఖ్య కారకాలుగా ఉన్నాయి. భారతదేశంలోని కోట్లాది మంది ప్రజలు నిరంతరం విషపూరితమైన గాలికి గురవుతున్నారు. వారు 24 గంటల సగటున 25 మైక్రోగ్రామ్‌లు/క్యూబిక్ మీటర్ గాలిని పీల్చుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితి 10 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటరుగా ఉంది. ఈ నలుసు పదార్థం ఊపిరితిత్తులలోకి, ఇతర అవయవాలు, వ్యవస్థలకు లోతుగా వెళుతుంది, క్రమంగా శరీరం రక్షణ యంత్రాంగాన్ని ఓడిస్తుంది. విషపూరితమైన గాలిని పదే పదే పీల్చడం వల్ల హృదయ మరియు శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తులు మరియు ఇతర క్యాన్సర్‌లు, స్ట్రోక్స్, ప్రీ-టర్మ్ బర్త్, టైప్-2 డయాబెటిస్ మరియు ఇతర అనారోగ్యాలు వస్తాయి. పట్టణ పరిసరాల్లోని నీటి వనరులు విపరీతంగా కలుషితమవుతున్నాయి. నీటి కాలుష్యానికి ప్రధాన కారణాలలో ఒకటి పరిశ్రమలు విడుదల చేసే విష రసాయనాలు. శుద్ధి చేయని లేదా తగినంతగా శుద్ధి చేయని పారిశ్రామిక వ్యర్థాలను నీటి వనరులలోకి విడుదల చేయడం వల్ల ఉపరితల మరియు భూగర్భ జలాల కలుషితానికి దారి తీస్తుంది. పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు చెత్త, విషపూరిత రసాయనాలను డంపింగ్ చేయడం వల్ల ఇది సంభవిస్తుంది. నీటి కాలుష్యం నీటి జీవులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇది వారి జీవక్రియ, ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది. అనారోగ్యం, చివరికి మరణానికి కారణమవుతుంది. డయాక్సిన్ ఒక రసాయనం, ఇది పునరుత్పత్తి నుండి అనియంత్రిత కణాల పెరుగుదల లేదా క్యాన్సర్ వరకు చాలా సమస్యలను కలిగిస్తుంది. ఈ రసాయనం చేపలు, చికెన్, మాంసంలో చేరుతుంది. ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే పరిశ్రమలు అవసరం లేదు. వాటి వలన వచ్చే లాభం కంటే నష్టాలే ఎక్కువ. అలాగే శుద్ధి చేయకుండా నదులలోనికి, భూగర్భంలోనికి వ్యర్థాలను విడిచి పెట్టే పరిశ్రమలను నిషేధించాలి.

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

రాహుల్ గ్యారంటీల్లో దమ్ముంది!

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన న్యాయ యాత్రలో ప్రకటించిన నిరుద్యోగ యువతకు గ్యారంటీల్లో దమ్మున్నది!ఒక లెక్క ప్రకారం, ఆలోచించి ప్రకటన ను సాధ్య, అసాధ్యలను పరిశీలన చేసి ప్రకటన చేసినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది.గత పది ఏండ్లుగా అధికారం లో ఉన్న బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ ఇచ్చిన పదాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాలేదు! దేశంలో నిరుద్యోగులను అసలు ఆయన పట్టించుకోలేదు. విషయం ఎంత సీరియస్ అయ్యిందో కూడ ఎన్నడూ కేంద్రం యోచించలేదు. కనీసం అడపా, దడపా రిక్రూట్మెంట్ లలో పేపర్ లీకులను పట్టించుకోలేదు.



దేశంలో రిజిస్టర్డ్ నిరుద్యోగులు 20 కోట్లు దాటారు. దేశం లోని ఓటర్లలోని ముగ్గురిలో ఒకరు నిరుద్యోగి దేశంలో ఉన్నారు.ఇది ఎంత తీవ్ర మైన సమస్య!దేశంలో ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డు ఉన్న వారిలో సగం మందికి పని ఇవ్వడం లేదు.దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటికి వచ్చారని కేంద్రం అంటున్నది. అదే నోటితోని 80 కోట్ల మంది పేదలకు 5 కేజీ ల ఉచిత రేషన్ ఇస్తున్నామని అంటున్నారు.ఏడాది కి రెండు కోట్ల ఉద్యోగాలు, నల్ల ధనం వెలికి తీసి 15 వేల రూపాయలు అందరి అకౌంట్స్ లో వేస్తాము, లాంటి పీఎం మోడీ మాటల లాగే 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు రావడం ను చూడవచ్చు! ఆయన మాటలకు, చేతలకు అసలు పొంతన లేదు! దేశం అంతా పది ఏండ్లలో ఈ పీఎం మోడీ కి సంబంధించి అమలు కాని హామీలను చవి చూసింది.

సంపదంత ఇద్దరి చేతుల్లో!

ముఖ్యంగా దేశం సంపదను అంతా ఎలా గౌతమ్ అదాని, అంబానీ లాంటి వారి చేతుల్లో పెట్టారో చూసాము.ఇక్కడ దేశంలో ఉద్యోగాలు లేక, ఆదాయం లేక కుటుంబాలు, కుటుంబాలే ఆగమాగం అయిపోతున్న నేపథ్యంలో పీఎం మిత్రుడు అంబానీ కొడుకు పెళ్ళికి ముందు చేసిన హంగామా, సెలెబ్రేషన్స్ కు వెయ్యి కోట్లు ఖర్చు పెట్టినట్లు విషయం బయటకు రావడం కూడ దేశం చూసింది. దేశంలో అసమానతలు ఎలా పాలకులు పెంచి, పోషిస్తున్నారో ఇంతకన్నా ఉదాహరణ ఏమి కావాలి? ఇలాంటి ఎన్నో పరిస్థితుల కు కారణం అయిన,రాజ్యాంగం లోని హక్కులు హరిస్తూ, ప్రజాస్వామ్యం ను పూర్తిగా దగా చేసిన, బీజేపీ ని ఈసారి గద్దె దించడానికి ఇండియా కూటమి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నది. నేల మీది నిజాలను జనం ముందు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పీఎం మోడీ చేతుల్లో, ఆయన హామీలు నమ్మి మోసపోయిన నిరుద్యోగుల కు చదువులు పూర్తి కాగానే ఉద్యోగం లభించే విధంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గ్యారంటీ లను ప్రకటించారు.

రాహుల్ గ్యారంటీలు!

తాము అధికారం లో వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేత రాహుల్ 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ ఏడాది అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీలు వస్తున్నాయి,వాటి భర్తీ ఉంటుందన్నారు.మరో హామీలో ఏడాది అప్రెంటిషిప్, ఆ ఏడాది లో లక్ష రూపాయలు స్టైఫండ్ చెల్లింపు, ఉద్యోగాల భర్తీ పరీక్షలు, నేరుగా ప్రభుత్వం నిర్వహించి, పేపర్ లీక్ లు లేకుండా చేయడం, ఇందుకు చట్టం తీసుకుని రావడం, గిగ్ వర్కర్స్ కు సామాజిక భద్రత, అలాగే 5000 కోట్లుతో దేశంలోని అన్నీ జిల్లాలలో నిరుద్యోగ యువత ఏర్పాటు చేసే అంకుర సంస్థల కోసం నిధి ఏర్పాటు చేయడం,రైట్ టూ ఎంప్లాయిమెంట్ చాలా ప్రధానమైంది.మొత్తానికి దేశంలో ప్రధానమైన నిరుద్యోగ సమస్య పైన రాహుల్ గాంధీ మాదిరే బీహార్ లో మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ కేంద్రికరించడం వల్లే ఆయనకు ఇటీవల ఆయన నిర్వహించిన విశ్వాస యాత్రకు అద్భుత రెస్పాన్స్ లభించింది. తనకు లభించిన సంవత్సరంన్నర డిప్యూటీ సీఎం అవకాశం ను తేజస్వి సద్వినియోగం చేసుకున్నారు. పది లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఇచ్చి 4 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించడం, చరిత్రాత్మకం గా పేర్కొనవచ్చు. దేశంలో ఎందరో కాకలు తీరిన సీఎం లు, నేతలు చేయలేని పని తేజస్వి యాదవ్ చేసారు. నిజానికి దేశానికీ ఇప్పుడు కావాల్సింది ఉద్యోగాలే!

ఉపాధి కోసం విదేశాలకు..

దేశంలో కనీసం నెల కు పదివేల జీతం ఉద్యోగం కూడ లభించక నిరుద్యోగులు రష్యా వెళ్లి సైన్యంలో చేరు తున్నారు. అటు యుద్ధ భూమి అని తెలిసి కూడ ఇజ్రాయిల్ కి వెళుతున్నారు. అక్కడ లక్ష, లక్ష 50 వేల జీతం కు వెళుతున్నారు. ఇక్కడి నుంచి వెళ్ళేటప్పుడు ఒక పని కోసం తీసుకెళ్లి ఇతర పనులు చేయిస్తున్నారు. మనవాళ్ళు చస్తామని తెలిసి కూడ అక్కడికి వెళ్లడానికి కారణం ఎవరు? కేంద్రం, పీఎం మోడీ కి విషయం పట్టదా? వారు ఎవరు వెళుతున్నారు, ఎలా వెళుతున్నారు? ఎంతమంది వెళుతున్నారు, మన ఎంబసి వారిని పట్టించుకుం టుందా? పైగా ఇజ్రాయిల్ లో ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, వెళ్ళండి అంటూ ప్రభుత్వం పేర్కొనడం సిగ్గు చేటు, అనక తప్పదు! అస్తమానం మందిర్, మస్జీద్, చర్చ్, గురుద్వారా, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ ఎన్నికల్లో జనాన్ని విడదీసి, కులం, మతం మీద ఓట్లు వేయించుకునే, జమా చేసుకునే వారికి ఏమీ పట్టదు! పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం లో రాహుల్ గాంధీ నిరుద్యోగుల కు ఉపాధి లాంటి ప్రధాన సమస్య మీద ప్రకటన చేయడం, దేశంకు, దేశం లోని నిరుద్యోగ యువతకు కొంత ఊరట కలిగించే విషయం అనక తప్పదు!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మహిళాభివృద్ధి మాటలకే పరిమితమైతే చాలదు

మల్లె తీగ వంటిది మగువ జీవితం,చల్లని పందిరి ఉంటే అల్లుకు పోయేను అని ,మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీవీ షో లో ప్రముఖ గాయని పాట విని ఒక్కసారి మనసు కల్లుక్కు మంది. మార్చి 8 మహిళలు ఎవరి పైనా ఆధార పడకుండా తమ హక్కులు సాధించడానికి స్ఫూర్తినిచ్చే రోజు అని చాలామంది మహిళల అవగాహనలో లేదు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్ర గురించి కొంతైనా మనం తెలుసుకోవాలి. ఈ చరిత్రను మరుగుపరిచి మహిళలను పక్కదారి పట్టించడం ఉద్దేశపూర్వకంగానే జరుగుతున్నది.

18 వ శతాబ్దంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి జరుగుతున్న క్రమంలో యూరప్ దేశాలకు అమెరికా వలసలుగా మారింది. మహిళలను కూడా బానిసల్లా ఫ్యాక్టరీలోకి పెద్ద ఎత్తున తీసుకోవడం మొదలయ్యింది. పిల్లలను ఇంటి వద్ద ఉంచే పరిస్థితి లేక అనివార్యంగా తల్లులు తమతో పాటు వారిని పనుల్లోకి తీసుకెళ్ళేవారు. పురుషులకు 7 గంటలకు పని వేళలు మొదలయితే మహిళలు సరిగ్గా పని చేయరని 5 గంటల నుండి మొదలయ్యేది. వీరు రోజుకు అలా 15 గంటలు పనిచేసినా అనేక జరిమానాలతో చాలా తక్కువ వేతనం పొందేవారు. అలా 1820 నుండి మహిళలు సమ్మేలు చేయడం ప్రారంభించారు. న్యూయార్క్ నగరంలో దుస్తుల, జోళి పరిశ్రమల మహిళా కార్మికులతో పాటు ఇతర మహిళా చర్మకారులు, గొడుగులు కుట్టేవారు, చుట్టలు తయారు చేసేవారు ,కుట్టు పని చేసేవారు, బట్టలు ఉతికే వారు కూడా మహిళా యూనియన్ల ఆధ్వర్యంలో సమ్మేలు జరిపారు. 10 గంటల పని దినం, మెరుగైన పని పరిస్థితులు, సమాన పనికి సమాన వేతనం వారి ప్రధాన డిమాండ్లు . మధ్యతరగతి మహిళలు కూడా వీరి పోరాటానికి క్రమక్రమంగా మద్దతు పెరిగింది .1909లో 13 వారాల పాటు గడ్డ కట్టించే చలిలో 16 నుంచి 25 సంవత్సరాల వయసు మహిళలు ప్రతిరోజూ ర్యాలీలు చేశారు,కిరాయి గుండాలచేత పోలిసులచేత దెబ్బలు తిన్నారు. కోర్టు కూడా వీరికి వ్యతిరేకంగా తీర్పులని ఇచ్చాయి. అయినా కూడా వీరి పోరాటం ఆగలేదు .1911లో ట్రయాంగిల్ స్క్వేర్ దుస్తుల కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించి, 146 మంది సజీవ సమాధి అయిన వారిలో 123 మంది మహిళలే ఉన్నారు. కార్మికుల విధుల బహిష్కరణను అడ్డుకోవడానికి ఫ్యాక్టరీ యజమానులే ద్వారాలకు బయట నుండి గోళ్లలు వేయడం వల్ల పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయి. ప్రసిద్ధి చెందిన లారెన్స్ టెక్స్టైల్స్ సమ్మెలో సమాన వేతనాలతో పాటు గౌరవమైన జీవితం కావాలని డిమాండ్ కోసం బ్రెడ్ అండ్ రోజెస్ అనే నినాదాన్ని బలంగా వినిపించారు .ఎనిమిది గంటల పని దినం, ఓటు హక్కు ,ఆర్థిక రాజకీయ హక్కుల కోసం అలుపెరుగని శ్రామిక మహిళ పోరాటాలు దశాబ్దాలు కొనసాగాయి. 1910 లో వీరి పోరాటాలను గుర్తించాలని కోపెన్ హెగన్ లో జరిగిన రెండవ సోషలిస్టు మహిళల అంతర్జాతీయ సమావేశం చర్చించింది. జర్మనీకి చెందిన సుప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ సాధారణ మహిళల అసాధారణ పోరాటాలను స్మరించుకుంటూ మార్చి 8 ని మహిళాదినంగా జరుపుకోవాలని ప్రతిపాదించింది .17 దేశాల నుండి వచ్చిన 100 మంది మహిళలు ఏకాగ్రీవంగా ఆమోదించారు. 1911 లో మొదటి సారి అంతర్జాతీయ మహిళా దినాన్ని డెన్మార్క్,జర్మనీ,ఆస్ట్రియా లో మిలియన్ సంఖ్యలో మహిళలు పురుషులు జరుపుకున్నారు.అలా 1913 నుండి మార్చి 8 రోజున అంతర్జాతీయ మహిళా దినం జరుపుకోవాలని కూడా ఆచరణలోకి వచ్చింది. 1975 లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 జరిపింది. 1977లో అన్ని దేశాలు విధిగా మహిళా దినాన్ని జరుపుకోవాలని కూడా సూచించింది. అది మొదలు మనదేశంలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం క్రమంగా అమలులోకి వచ్చింది. కానీ మార్చ్ 8 వెనక సోషలిస్టు సంస్థల కృషిని మాత్రం వెలుగులోకి రాలేదు. అలా మహిళా దినం అంటే కాస్మోటిక్ రంగం బహుళ జాతి సంస్థల వ్యాపార ప్రకటనల ప్రచారం, అందాల పోటీలు వంటల పోటీలు,ముగ్గుల పోటీలతో మహిళలను వెనక్కి నెడుతున్నారు. ఉన్నత వర్గాల మహిళల్లో మందు పార్టీల వ్యాపారం కూడా జోరుగా సాగుతున్నది.

అయితే ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి మహిళా దినాన్ని 'మహిళలపై పెట్టుబడి -పురోగతి సాధించండి 'అని దేశాలకు పిలుపునిచ్చింది. మహిళలు పురోగతి సాధించాలంటే ప్రధానంగా విద్య ఆరోగ్యం పై పెట్టుబడి పెట్టి ఉపాధి ఉద్యోగాలు ప్రభుత్వాలు కల్పించాలి.కానీ బేటి బచావో బేటి పడావో దాదాపు పది సంవత్సరాలుగా అమలులో ఉన్నా ఇంకా మహిళల అక్షరాస్యత 70 శాతం మాత్రమే సాధించాము . విద్య ఉంటేనే మహిళలు మానసికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతారు. ఇక మహిళల ఆరోగ్యం విషయంలో ఇంకా ఆసుపత్రులకు రాకుండా గూడాలలోనే ప్రసవించే వెనుకబడిన ప్రాంతాలు అనేకం ఉన్నాయి. మహానగరాల్లోనే అరకొర వైద్య సిబ్బందితో మెరుగైన సౌకర్యాలు లేని ఆస్పత్రుల గురించి ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి ఉంది. ఆహార సూచీలో మన దేశం అట్టడుగున ఉండడానికి 80 శాతం మహిళలు పిల్లలు రక్తహీనత కలిగి ఉండడమే ప్రధాన కారణం .ఇటీవల 22 -23 సంవత్సర రిపోర్ట్ ప్రకారం మహిళ శ్రమశక్తి 37% మాత్రమే ఉంది.మొత్తం ప్రపంచ దేశంలోనే మహిళల శ్రమ శక్తిలో మనం అట్టడుగున ఉన్నాం. అది కూడా పురుషుల కంటే 34 శాతం తక్కువ వేతనాన్ని పొందుతున్నారు. మహిళలు గృహిణులు గానే ఉండడానికి ప్రాముఖ్యతనివ్వడం వల్ల కుటుంబాలు ఆర్థిక సంక్షోభం కి గురైనప్పుడు మాత్రమే ఉపాధి పనుల్లోకి వెళ్తారు .పైగా అసంఘటిత రంగం లో ఉన్న మహిళల సంఖ్య రికార్డ్ కాకుండా పోతున్నది. ఏ మేరకు మహిళల ఉపాధి ఉద్యోగాలు పెరుగుతాయో ఆ మేరకు దేశపేదరికం కూడా తగ్గుతుంది. కానీ మన కేంద్ర బిజెపి ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ రూపకల్పన వల్ల అరకొర నిధులే మహిళలకు మంజూరు చేస్తున్నది. అందులో మహిళలు ఎక్కువగా పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి పథకం మన్రేగా లో ఇటీవల బడ్జెట్ లో నిధుల కేటాయింపులు తగ్గించారు. ఇదంతా చూస్తే ఐక్యరాజ్యసమితి ఇచ్చే అంతర్జాతీయ మహిళా దినోత్సవ పిలుపులు మొక్కుబడి పరిహానంగానే ఉంటున్నాయని అర్థమవుతుంది.పైగా మహిళలకు రాజ్యాంగం కల్పించే హక్కులకు సంబంధించిన ఆర్టికల్స్ 14, 15 ,16 లను అమలు చేయడం కన్నా సనాతన ధర్మాన్ని మనుస్మృతిని అమలుపరచడమే మన దేశ పాలకుల హిందుత్వ ఎజెండా .అందుకే స్త్రీల హక్కులను అణచివేసే సనాతన ధర్మాన్ని ఎవరైనా విమర్శిస్తే మోడీ నుండి మొదలుకొని హిందూ సన్యాసులు వరకు అందరూ విరుచుకుపడతారు .అత్యాచారాలు గృహహింసలతో పాటు మతకలహాల్లో, అగ్రకుల దాడులలో, రాజ్య హింసలో మహిళలపై హింస విపరీతంగా పెరిగింది. డ్రగ్స్ ,మద్యం ,అర్థనగ్న దృశ్యాల వ్యాపారాలు లాభసాటిగా నడుస్తూ మహిళలపై పెరిగిన హింసలో మన దేశం ముందున్నది. ఇక మధ్యతరగతి, దిగువ మధ్య తరగతికి చెందిన అధిక శాతం మహిళలు ఇంటికే పరిమితమై ఇల్లు పిల్లలు భర్త చాకిరిని ఇంకా తమ బాధ్యత అనే భావజాలంలోనే ఉన్నారు. ఇక మహిళా ఉద్యోగులు కుటుంబ బాధ్యత వృత్తి బాధ్యతతో ఊపిరి సలపకుండా ఉన్నారు. అయినప్పటికీని మహిళలకున్న అలంకరణ కాంక్షను ఉపయోగించు కొని నగల దుస్తుల మార్కెట్ వ్యాపారం జోరుగా సాగుతున్నాయి.ఒక వైపు చంద్రయాన్ అవిష్కరణలు జరుగుతున్న తరుణంలో కూడా, అన్ని వర్గాల కులాల మహిళలను రకరకాల ఎత్తుగడలతో మత సాంప్రదాయాల వైపు మళ్లిస్తున్నారు. ఈ స్థితిలో సగభాగంగా ఉన్న మహిళల ఓట్లను పొందడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడుతున్నాయి. అడగకుండానే మహిళా పథకాలను అమలు చేస్తున్నాయి .ఈ ఫార్ములా తోనే గత ఎన్నికలలో తెలంగాణతో పాటు చత్తీస్గడ్ ,రాజస్థాన్ ,మధ్యప్రదేశ్ లో గెలిచాయి .ముందున్న ఎన్నికలలో కూడా ఆంధ్రప్రదేశ్ లో వివిధ పార్టీలు కేంద్రంలో ఉన్న బిజెపితో పాటు ఇతర పార్టీలు కూడా మహిళా ఓటర్లను ఆకర్షించడానికి సన్నద్ధమవుతున్నాయి.పోరాట వారసత్వాన్ని అందించే అనేక మార్చి 8 లు గడిచాయి .కానీ మహిళల జీవితాల్లో మార్పు అరకొరగానే చూస్తున్నాం. మహిళల సహనానికి కూడా పరిధిని పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల వేళ మహిళలు పాలకుల కుట్రలను గ్రహించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో ఓట్లకోసం వచ్చే పార్టీలను ప్రశ్నించి నిలదీయడమే ఏకైక మార్గం. మహిళలను అభివృద్ధి పర్చి హింసలేని సమాజం కోసం సంఘటిత మవుదాం.

అనిత,
చైతన్య మహిళా సంఘం

'మహిళా ప్రాశస్త్యము'

సృష్టిలోనీరూపు సృజనకే ప్రతిరూపు
సాటిరాదేదియు నేటికిలను
ద్రౌపది సీతమ్మ ధరణిపై రుద్రమ్మ
ధన్యులై నిలిచిరి ధైర్యముగను
భర్తకు భార్యయై బాలకు తల్లియై
సోదరియైనిల్చె సోదరునికి
స్త్రీమూర్తి జగతిలో సింగారమై యొప్పు
నిల్లంత నిలనంత నిండుదనము
ఆనాడు పార్వతీ అర్జించి సత్కీర్తి
మాతృమూర్తిగనునైమహిమమెరిసె
సద్గుణ రాశియైచక్కంగనొప్పారు
సద్వర్తనము తోడచక్కగాను
సృష్టికిమూలమైసృజియించులోకంబు
తల్లిగా పోషించు తనివి దీర
కల్పవృక్షమువలె కామన లిత్తువు
కరుణ చూపు మమ్మ కాంతి మీర
ప్రేమనింపుపెంపుప్రియముగానెనరు తో
సాటి రారు నీకు సాధు శీల

(మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణు లందరికి శు భాకాంక్షలతో...)

గుడేలి రమేశ్
తెలుగు అధ్యాపకులు
94900 05435

జోహార్లు కొల్లూరి చిరంజీవి సార్!!

పుట్టిన నేల విముక్తి కోసం
నువ్వు అన్నీ వదులుకున్న
నిలువెత్తు త్యాగానివి!!
తొలి దశ ఉద్యమంలో
విద్యార్థి కెరటమై లేచినవ్
పేదల బతుకులు మారాలని
డాక్టర్ చదువు వదిలి
నువ్వు తుపాకీ
భుజానేసుకొని
కొత్తగా పెళ్లి అయినా
సహచరిని వదిలి
అడవి బాట పట్టినవ్!
బుల్లెట్ కాదు
రాజ్యాధిరానికి
బ్యాలెట్ కావాలన్న
మాన్యవర్ కాన్షీరాంతో
కలిసి నడిసినవ్
నీలి జెండా రెపరెపలాడడం
కోసం
నీ ఇల్లునే ఆఫీసు చేసినవ్
పెద్దన్నవై...
అలసి వచ్చిన కార్యకర్తల
ఆకలి కడుపులు నింపినవ్
మలిదశలో మడమ తిప్పకుండా
ఢిల్లీ దాకా కొట్లాడి
అరవయేండ్ల తెలంగాణ కలను
సాకారం చేసినవ్
మూడు ముఖ్యమైన
ఉద్యమాలకు...
పునాదులు వేసి
సొంత ఇల్లు కూడా లేకుండా
బతికినవ్...
కొల్లూరి కానరాడు
నిన్ను మించిన త్యాగశీలి!!
నువ్వు లేకున్నా...
నువ్వు మాలో నింపిన స్ఫూర్తి
బ్రతికే ఉంది...
కడదాక నీ ఆశయాలకై
కొట్లాడుతం!!

బహుజనులే
పాలకులు
అయ్యేదాకా లడాయి
చేస్తాం!!

(మార్చ్ 8 కొల్లూరి చిరంజీవి సార్ మూడవ వర్ధంతి)

- పసునూరి రవీందర్

బెట్టింగ్, సామాజిక మాధ్యమాలకు బానిసలుగా యువత

నేడు యువత సామాజిక మాధ్యమాల బారిన పడి విలువయిన భవిష్యత్ ని సర్వ నాశనం చేసుకుంటూ వున్నారు.కొంత మంది కి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపీఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ వున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు.. తరువాత పందేల్లో రూ.వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ వున్నారు.అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగ్‌లు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ,ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్ ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. తల్లిదండ్రులు కొని ఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ప్లాట్‌ఫాం, యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం, నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్

వీరన్న గుట్ట ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

- బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్
- పలు ఆలయాల సందర్శించిన ఈటల

ఎల్బీనగర్, మార్చి 8 (జనం సాక్షి)

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రాచీనమైన శ్రీ వీరన్నగుట్ట భద్రకాళి రామలింగేశ్వర స్వామి క్షేత్ర మునకు మాజీ మంత్రి, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కార్యకర్తలు నాయకులతో కలిసి ఆలయాన్ని సందర్శించి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్పంచుకున్నారు. ఈ

సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఆలయ కమిటీ వారితో గుడి చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తూ ఎంత అద్భుతమైన పురాతనమైన ఆలయాన్ని దర్శించుకున్నం దుకు సంతోషిస్తున్నానని, వీరన్న గుట్ట ఆలయ క్షేత్ర ఎన్నో ఏళ్ల క్రితం నుండి ఉన్న గుట్ట అని అదేవిధంగా సొరంగాల నుండి సూర్యుడి కిరణాలు శివ లింగంపై పడటం ఎంతో విశేషమని అన్నారు. దేవాదాయ ఎండోమెంట్ వారికి సమాచారాన్ని తెలియజేసి ఇట్టి ఆలయాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గం లోని అతి పెద్ద దేవాలయంగా పేరు ప్రఖ్యాతిని తెచ్చే విధంగా ఏర్పాటు చేసుకుందామని అదేవిధంగా దేవాలయం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాలు, భక్తులు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివక్షత లేనప్పుడే..మహిళా సాధికారత సాధ్యం

- మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలి
- సంబురంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- ఐపీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పెర్కసునీత

జవహర్ నగర్, మార్చి 8, జనం సాక్షి :

సమాజంలో వివక్షత లేనప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు న్నారని ఐపీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పెర్కసునీత అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని దళితభవ న్‌లో భారత ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునితమాట్లా డుతూ 75 సంత్సరాల స్వతంత్ర దేశంలో స్త్రీ సంపూర్ణ స్వేచ్ఛా, స్వతంత్రాల కోసం నిరంతం శ్రామిక మహిళలు పోరాడుతూనే ఉన్నారని అన్నారు. ప్రపంచ శ్రామికోద్యమ చరిత్రలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అత్యంత ప్రముఖ్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, లలిత, మాధవి, ధనలక్ష్మి, జ్యోతి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు

మల్కాజిగిరి మార్చి 8 (జనం సాక్షి)

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మానవసేవే మాధవసేవ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులు కేఎల్ రావు సహకారంతో, శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని,గౌతమ్ నగర్ చౌరస్తాలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు బహూకరించి సన్మానించారు.ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ. సమాజంలో అట్టడుగున ఉన్న మహిళలకు కూడా గౌరవం దక్కిన రోజే మహిళా దినోత్సవ రోజుకు సకారం చేకూరుతుందని,అనే సదుద్దేశంతో ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం రోజున గత 7 సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికులను చీరలతో సన్మానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రషీద్, డాక్టర్ సుధాకర్,కొలుముల లక్ష్మణరావు, వెంకటరమణ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి,ఫిబ్రవరి 8 (జనం సాక్షి)

మహా శివరాత్రి సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గలోనీ వినాయక నగర్,వాణి నగర్,గౌతమ్ నగర్ పరిధిలోనీ మల్లికార్జున నగర్ మల్లన్న స్వామి, కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి తో కలిసి శివాలయములలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని శాల్వాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. నంతరం వాణి నగర్‌లో వినాయక స్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సునీత రాము యాదవ్, బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జగదీశ్ గౌడ్, మరుగేష్, వెంకన్న, బైరి అనిల్, మల్లేష్ యాదవ్, కావాలి శ్రీనివాస్, వెంకటయ్య, చిట్టీ బాబు, నగేష్ గౌడ్, ప్రకాష్, అభిజ్, కృష్ణ గౌడ్, ప్రసాద్ యాదవ్, గణేష్ నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బోలా శంకరుని మహిమలు అమోఘం

- భక్తుల కోరికలు నెరవేర్చడంలో మల్లప్పగుట్ట మైమ అమోఘం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి మార్చి 8 (జనం సాక్షి):

తలకొండపల్లి ఆమనగల్ కడ్తాల్ మండలాల పరిధిలోని గ్రామాల్లోని భక్తులు కోరిన కోరికలు నెరవేర్చడంలో మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి మహిమలు అమోఘమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చెన్నారం గ్రామ సమీపంలోని మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం కళ్యాణ మహోత్స వానికి ఎమ్మెల్యే దంపతులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చుక్కాపూర్ గ్రామానికి చెందిన కాడిగే వనజ శ్రీనివాస్ దంపతులు ప్రస్తుతం హైదరాబాదులోని అంబర్పేట్‌లో నివాసముంటున్నారు. స్వామివారికి 50 వేలు,విలువ చేసే శతగోపం, వెండి ప్లేటును ఎమ్మెల్యే కసిరెడ్డి దంపతుల చేతల మీదుగా ఆలయ పూజారులకు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాడికి లావణ్య, చంద్రకుమార్, ఏమిరెడ్డి పాండురంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రంగారెడ్డి, చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్య, చెన్నారం మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని కొలవాలి

మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు మార్చి 8(జనంసాక్షి)

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని బ్రహ్మ కుమారి సమాజం వారి ఆహ్వానం మేరకు సమాజంలో నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి శు భాకాంక్షలు, మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శివరాత్రి రోజున ఉపవాసం అంటే తినకుండా ఉండటం కాదు, భగవాన్ నామః స్మరణ తో దేవుడికి దగ్గరవ్వడం,మన ధ్యాసంతా మన శ్వాస మీద భగవంతుని మీద ఉండటమని అన్నారు. 19వ శతాబ్దంలో బ్రహ్మ కుమారి సమాజంను రాజారాం మోహన్ రాయ్ స్థాపించి సమాజం లో మార్పుకు శ్రీకారం చుట్టడం జరింగిందని అన్నారు.బ్రహ్మ కుమారి సమాజం సభ్యులు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యంగా విద్య పరమైన, మతపరమైన సంస్కరణల ద్వారా

ఎంతో మందికి మేలు జరగడం జరిగిందని సహజం వారు చేసే సేవలు దీర్ఘకాలికమైన ఫలితాలు ఇస్తాయని అన్నారు. ఎమ్మెల్యే గా తన వంతు కృషి చేసి సమాజం అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం తాండూరు మండలం అంతారంలోని భూకైలస్ దేవస్థానములో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంబడి మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షో 13వ ఎడిషన్

8 నుండి 10 మార్చి 2024 వరకు ప్రాజెక్ట్‌ల ప్రదర్శన

హైదరాబాద్, మార్చి 08 (జనం సాక్షి)

క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో యొక్క 13వ ఎడిషన్ ప్రతిష్టాత్మకమైన హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. ఇది 2024 మార్చి 8 నుండి 10వ తేదీ వరకు నగరంలోని రియల్ ఎస్టేట్ ల్యాండ్‌స్కేప్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. క్రెడాయ్ ప్రాపర్టీ షో గృహ కొనుగోలుదారులకు హైదరాబాద్‌లోని అత్యుత్తమ నివాస, వాణిజ్య ఆస్తులను అన్వేషించడానికి ఒక సమగ్ర వేదికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాపర్టీ షోను తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, ప్రజాసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, క్రెడాయ్ సీనియర్ నాయకత్వ బృందంతో కలిసి ప్రారంభించారు. ఈ నాయకత్వ బృందంలో వి.రాజశేఖర్ రెడ్డి – అధ్యక్షుడు, ఎన్. జైదీప్ రెడ్డి – ప్రెసిడెంట్–ఎలెక్ట్, బి. జగన్నాథరావు – జనరల్ సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్, కొత్తపల్లి రాంబాబు–ప్రాపర్టీ షో కన్వీనర్, వైస్ ప్రెసిడెంట్ క్రెడాయ్ హైదరాబాద్. బి ప్రదీప్ రెడ్డి, సిజి మురళీ మోహన్, ఎం శ్రీకాంత్–ఉపాధ్యక్షులు, మనోజ్ కుమార్ అగర్వాల్, కోశాధికారి, సంయుక్త కార్యదర్శులు క్రాంతి కిరణ్ రెడ్డి, జి. నితీష్ రెడ్డి, అలాగే ప్రాపర్టీ షో నిర్వహణ కమిటీ సభ్యులు –కో–కన్వీనర్లు ఎం శ్రీరామ్, ఎన్. వంశీధర్ రెడ్డి, క్రెడాయ్ యూత్ వింగ్ (సివైడబ్ల్యు) కోఆర్డినేటర్ ఎం. అరవింద్ ఆనందరావు, పవీన్, సెక్రటరీ సివైడబ్ల్యు, ధీరజ్ వున్నారు. ఈ మూడు–రోజుల కార్యక్రమం పరిశ్రమ లోని సంస్థలకు తమ తాజా ప్రాజెక్ట్‌లు, ఆవిష్కరణలు మరియు ఆఫర్‌లను ప్రదర్శించడానికి అవకాశాన్ని అందిస్తుంది, సంభావ్య గృహ కొనుగోలుదారులు తగు సమాచారంతో నిర్ణయం తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. అదనంగా, ఇది హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నెట్‌వర్కింగ్, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రాపర్టీ షో 2వ రోజు తెలంగాణా ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. ఆయన రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను సంబంధించిన అంశాలను ప్రత్యేకంగా వెల్లడించే అవకాశాలున్నాయి. మూడవ రోజు తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముగింపు ఉత్సవానికి హాజరుకానున్నారు.

మహిళలు ధృడంగా ఉండాలి

- సినీ నటి కుషిత కల్లపు
- అపోలో క్రెడిల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మార్చి 8 (జనం సాక్షి)

మహిళలు దృఢంగా ఉంటేనే సమాజం కూడా దృఢంగా ఉంటుందని సినీ నటి కుషిత కల్లపు తెలిపారు. కొండాపూర్‌లోని అపోలో క్రెడిల్‌లో 'స్ట్రాంగ్ ఉమెన్ స్ట్రాంగ్ భారత్' థీమ్తో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె మాట్లాడారు. మహిళలు కుటుంబం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తారో.. అంతే శ్రద్ధ తమ పట్ల వహించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెకప్ చేయించుకోవాలని చెప్పారు. వైద్యుల సలహాలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ ప్రసూతి, గైనకాలజిస్ట్ డాక్టర్ సుధా మాధురి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండటం చాలా కీలకమన్నారు. అపోలో క్రెడిల్‌లో ప్రేమ, ఆప్యాయతతో మహిళలకు సంరక్షణ

అందిస్తున్నామని తెలిపారు. ఒక తల్లి బిడ్డను కనడానికి మా వద్దకు వచ్చినప్పుడు, ఆమెను ఆనందంగా ఉంచడం చాలా ముఖ్యమన్నారు. ఆ ఆనందం ఆమెను మరింత సంతోషంగానూ ఆరోగ్యంగానూ ఉంచుతుందన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ ప్రసూతి, గైనకాలజిస్ట్ డాక్టర్ వంగల్ల పద్మిని శిల్ప మాట్లాడుతూ ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్' అన్నారు.

పరమేశ్వరుని కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై నిరంతరం ఉండాలి

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు మార్చి 8(జనం సాక్షి)

పరమేశ్వరుని కరుణాకరక్షాలు నియోజకవర్గ ప్రజలపై నిరంతరం ఉండాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తాండూరు పట్టణం అంతప్ప బావి శివాలయంలో శు క్రవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రొంపల్లి సంతోష్ కుమార్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మరియు నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని అన్నారు. ఆలయాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేసిన రొంపల్లి సంతోష్ కుమార్ ను అభినందించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న డాక్టర్ సంపత్ కుమార్, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ ,నర్సింలు భక్తులు తదితరులు ఉన్నారు.

ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్‌మార్చ్

డిఎస్పీ బాల కృష్ణ రెడ్డి

తాండూరు మార్చి 8 (జనం సాక్షి)

ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందని డిఎస్పీ బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఎన్. కోటి రెడ్డి ఉత్తర్వుల మేరకు తాండూరు డిఎస్పీ బాల కృష్ణ రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తాండూరు పోలీసులు మరియు కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది(ఐ.టి.బి.పి) తో కలిసి తాండూరు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సంతోష్ కుమార్, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే నారాయణ మహారాజ్‌తో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భేటీ

తాండూరు మార్చి 8(జనం సాక్షి)

మాజీ ఎమ్మెల్యే నారాయణ మహరాజ్‌తో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భేటీ అయ్యారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారాయణ మహారాజ్ నివాసంలో కలిసి రాజకీయ విషయాలపై చర్చించారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించాలని అందుకుగాను గ్రామ గ్రామాన పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను పల్లెల్లోకి తీసుకెళ్లి మరింత బలపడడానికి కృషి చేయాలని చర్చించినారు. అనంతరం శివరాత్రి పర్వదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

క్రోమా భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో నథింగ్ ఫోన్ విడుదల

ఖైరతాబాద్, మార్చి 08 (జనం సాక్షి) :

లండన్‌కు చెందిన వినియోగదారు టెక్ బ్రాండ్, నథింగ్ తమ ప్రత్యేకమైన హ్యాష్ ద 100 డ్రాప్స్‌ను హైదరాబాద్‌లో శరత్ సిటీ కాపిటల్ మాల్‌లో విడుదల చేసినట్లు నథింగ్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. క్రోమాతో వ్యూహాత్మకమైన భాగ స్వామంతో, టాట గ్రూప్ నుండి దేశపు వినియోగ దారుల కోసం మొదటి, నమ్మకమైన ఓమ్నీ–ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, నథింగ్ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని పునః నిర్వచించనుందని తెలిపారు. నథింగ్ ఫోన్ 2(ఏ) ప్రత్యేకమైన పాప్–అప్ డ్రాప్స్ సీరీస్ ద్వారా క్రోమాతో దేశంలో ఈనెల 6 నుంచి 9 వరకు ఆరంభించనున్నట్లు చెప్పారు.

మంచినీటి సరఫరా యథాతథం

హైదరాబాద్, మార్చి 08 (జనం సాక్షి)

హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న ఉస్మాన్ సాగర్ జలాశయం లోని కాండూట్ (నీటి కాలువ)కు హకీంపెట్ ఎంఈఎస్ వద్ద ఏర్పడ్డ భారీ నీటి లీకేజీని అరికట్టడానికి శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం అర్ధరాత్రి వరకు.. 18 గంటల వరకు మరమ్మతు పనులు నిర్వహించాలని జలమండలి అధికారులు నిర్ణయించారు. ఈ సమయంలో తాగునీటి సరఫరాకు అంతారాయం కలుగుతుందని జలమండలి ఇంతకుముందు ప్రకటించింది. అయితే.. ఈ మరమ్మతు పనులు కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగింది. కాబట్టి నగరంలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా యథాతథంగా కొనసాగుతుంది. మరమ్మతు చేపట్టే తేదీలను తిరిగి ప్రకటిస్తాము. వినియోగదారులు గమనించగలరు.

- జన రన్యమైన ఏడుపాయల పుణ్యక్షేత్రం
- ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దంపతులు, కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు
- ఏడుపాయల ప్రాంతం దుర్గమ్మ నామస్మరణతో మార్మోగింది
- ఏడుపాయల లోనే మకాం వేసిన జిల్లా యంత్రాంగం
- దుర్గమ్మ సన్నిధిలో ఉపవాస దీక్షల విరమణ

ఏడుపాయల వనమంతా.. జనమే..!

వైభవంగా ప్రారంభమైన ఏడుపాయల జాతర

పాపన్నపేట మార్చి 08 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్రంలో కాకుండా దేశంలో కూడా ఎంతో ప్రఖ్యాతి గాంచిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎల్లలు దాటి వచ్చిన లక్షలాది భక్తులతో ఏడుపాయల ప్రాంతం జనారణ్యంగా మారింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రారంభమైన ఏడుపాయల జాతరలో ప్రభుత్వం తరపున అమ్మవారికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ దంపతులు, కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఏడుపాయల జాతరను ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో తొలిరోజు మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభమైన ఈ జాతర కోసం భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక చింతనతో భక్తులు తాకిడి క్రమీపి పెరుగుతుందని ఆ వనదుర్గ అమ్మవారిని దర్శించుకుని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మీడియాతో మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో జాతర ఏర్పాట్లు చేశాం. జాతర బ్రహ్మాండంగా జరగాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగిందని అన్నారు. అంగరంగ వైభవంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఏడుపాయలను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటూ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జాతర విజయవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.

జనసంద్రంగా మారిన ఏడుపాయల ప్రాంతం

ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం పరిసరాలు భక్తజనంతో పోటెత్తింది దేశంలో రెండవ అతిపెద్ద వన దుర్గ భవాని ఆలయంగా పేరుగాంచిన ఏడుపాయలకు లక్షల సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు మంజీరా నది వివిధ పాయల్లో పుణ్యస్నానాలాచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసం చేసిన భక్తులు సాయంత్రానికి మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులుతీరారు. దగ్గరలో ఉన్న శివాలయానికి కూడా భక్తులు బారులుతీరారు అమ్మవారిని దర్శించుకుని భక్తులు వివిధ రూపాలలో వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు.

అమ్మవారికి ఒడి బియ్యం తలనీలాలు బోనాలు గండ జ్యోతులు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో పోతరాజుల విన్యాసాలు భక్తులను ఆకట్టుకునే విధంగా వికసింప చేశాయి. నెత్తిపై బోనం చేతిలో ఈర గోల వేప కొమ్మలు నోటిలో నిమ్మకాయ పెట్టుకొని డప్పు చప్పుళ్ళకు డోలు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తులను ఆకర్షితులుగా చేశాయి. మూడు రోజుల పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆలయ చైర్మన్ బాలా గౌడ్, ఈవో పి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి, ఆలయ చైర్మన్ బాల గౌడ్, ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

మహిళలే దేశానికి రక్ష

బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 08 (జనం సాక్షి):

మహిళలను గౌరవించే దేశం భారత దేశమే నని అలాంటి దేశ రక్షణ మహిళలే నని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని మహిళలు పెద్దఎత్తున నిలబడి అనేక ముఖ్యమైన రంగాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. రాజకీయాలు, వృత్తిపరమైన శిక్షణ ఉద్యోగాలు, వైద్యం, వ్యాపారం, చట్టం వంటి రంగాలలో భాగస్వామ్యాన్ని కలిగి అనేక అంశాలలో ముందుకు వచ్చారని అన్నారు. మహిళల పాత్ర మరింత పెంచేందుకు ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల కాలంగా తొక్కి పెట్టిన 33శాతం మహిళా బిల్లును అమలు చేసిందన్నారు. మహిళా బిల్లుతో మహిళలకుచట్ట సభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు.

శ్రీ వరసిద్ధి లింగేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం

కోహెడ మార్చి 08 (జనం సాక్షి)

మండలంలోని గొట్లమిట్ట గ్రామంలో గల శ్రీ వరసిద్ధ లింగేశ్వర దేవస్థానంను రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన ఆ మహాదేవుని కృపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన అన్నారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్, ధర్మ కర్తలు, గ్రామ మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో శైవ క్షేత్రాలా వద్ద ఆయా గ్రామాల ధర్మ కర్తలు సుందరంగా రంగు రంగు దీపాలతో అలంకరణ చేసి స్వామి వారిని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.

ఏనుగొండ సాంబశివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ సాంబ శివాలయంలో శుక్రవారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన మహా శివరాత్రి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయనతోపాటు డీసీసీబీ వైస్ చైర్మన్ కే. వెంకటయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు,నవకాంత్, సాంబ, నరేందర్, నర్సిరెడ్డి, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

అంతరిక్ష విజ్ఞానంపై అవగాహనకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 8 (జనం సాక్షి):

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) యువ విజ్ఞాన కార్యక్రమానికి (యువికా) ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోందని డిఇఓ డాక్టర్ యం గోవిందరాజులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు అవకాశం కల్పించారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత, అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న తొమ్మిదో తరగతి విద్యార్థులు సహ పాఠ్యాంశాలపై పట్టుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బహుమతులు పొంది ఉండాలి. ఎనిమిదో తరగతిలో కనీసం అరవై శాతం మార్కులు రావాలి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు, స్థానాలను బట్టి అదనపు మార్కులు కేటాయిస్తారన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో పాల్గొంటే ఐదు మార్కులు, గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థికి మరో పదిహేను శాతం అదనపు అర్హత కల్పిస్తారు. మే నెలలో పది రోజుల పాటు ఎంపిక చేసిన నగరాల్లో అవగాహన తరగతులను ఇస్రో నిర్వహిస్తుందన్నారు. ఆన్లైన్ ద్వారా వెబ్సైట్లో మార్చి 20 వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతూ ఉండాలి. మార్చి 28, ఏప్రిల్ 4 తేదీల్లో వరుసగా రెండు జాబితాలు ప్రకటిస్తారని, మే 12న ఇస్రో సూచించిన కేంద్రాల వద్ద రిపోర్టు చేయాలన్నారు. మే 13న యువికా కార్యక్రమం నిర్వహిస్తారు.

స్త్రీకి సమాజంలో సముచిత స్థానం కల్పించాలి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి

వనపర్తి బ్యూరో మార్చి 08 (జనంసాక్షి)

ఏ సమాజం, ఏ జాతి, ఏ సంస్కృతి స్త్రీకి సముచిత స్థానం ఇస్తుందో ఆ సమాజం, ఆజాతి ఆ సంస్కృతి అభివృద్ధి పథంలో వుంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సింగిరెడ్డి వాసంతి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా వాసంతి,నాగణమెని నాగమ్మ, నందిమల్ల శారద, ఉంగ్లమ్ ఆలేఖ్య, మున్సిపల్ కార్మికులు, విశ్రాంత ఉపధ్యాయులను మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ స్త్రీలను అన్ని రంగాలలో ప్రోత్సహించిన దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు కదిలాయని అన్నారు. ప్రభుత్వాలు మహిళలకు స్వయం ప్రతిపత్తినీ కల్పించి ఉపాధి అవకాశాలు ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎం.పద్మమ్మ, డి.బాగ్యమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు సింగమ్మ, భారతమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.అర్. యస్ మహిళా నాయకురాలు సాయిలీల, కవిత, జయశ్రీ, నాయకులు నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, ఉంగ్లమ్ తిరుమల్, జోహెబ్, అణపటి రాము, తోట శ్రీను, సత్యం పాల్గొన్నారు.

విద్యను మించిన ఆయుధం లేదు

కాలాన్ని పెట్టుబడిగా వాడుకోవాలి

జీవితంలో మార్పు కావాలంటే ఓర్పు కావాలి

దౌల్తాబాద్ మార్చి 8(జనం సాక్షి)

బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు రావాలంటే విద్యను ఆయుధంగా నమ్ముకొని ముందుకు సాగాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ పేర్కొన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం శౌరిపూర్ గ్రామానికి చెందిన చెన్న రాజు ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ నియామకాలలో ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఆయనను ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం జయించడానికి విద్య ఆయుధంగా వాడుకోవడం ద్వారా ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. డబ్బులు పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేయలేని వారు కాలాన్ని పెట్టుబడిగా పట్టుదలతో విద్యాపైకి మళ్లీస్తే తప్పకుండ మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఒక్క రోజుతో జీవితంలో మార్పు సాధ్యం కాదని ఓపికగా ముందుకు సాగితే జీవితంలో మార్పు అదే వస్తుందని పిలుపునిచ్చారు. మారుమూల గ్రామంలో చదువు కొనసాగించిన పట్టుదలతో ఉద్యోగం సాధించిన చెన్న రాజును యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యా ద్వారానే అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు పొందడని, ఆయన నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం కోసం విద్యా పునాదిగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, రాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు,ఎస్ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

లాభాల బాటలో తెలంగాణ ఆర్టీసీ

- త్వరలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం
- హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మార్చి 08(జనం సాక్షి)

రూపాయి నష్టం లేకుండా ఉండే విధంగా ఆర్టీసీ సంస్థను ముందుకు తీసుకెళ్తున్నమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రెండు కోట్ల రూపాయల అంచనా నిధులతో చేపడుతున్న సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనులకు శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకంతో రాష్ట్రంలో ఇప్పటి వరకు 24 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. 100 శాతానికి పైగా ఆక్యుపెన్సి పెరిగి, ఆర్టీసీ బస్టాండులు ఆడపడుచులతో కళకళలాడుతున్నయన్నారు. 50 వేల మంది ఆర్టీసీ కుటుంబ సభ్యుల దీర్ఘకాలిక సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, ఆర్టీసీ ఎండి, ప్రిన్సిపాల్ సెక్రటరీతో మాట్లాడి ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపో నుండి ఇతర డిపోలకు తరలివెళ్లిన బస్సులను తిరిగి హుస్నాబాద్ డిపోకు తెప్పిస్తానని వెల్లడించారు.

సీఎం హోదాలో రేవంత్ రెడ్డిని చూసి ఓర్వలేకపోతున్న బీజేపీ నాయకులు

- దక్షిణ భారతదేశంలో బిజెపికి ఒక్క ఎంపీ సీటు రాదు
- టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దక్షిణభారత దేశంలో బీజేపీకి ఒక్క పార్లమెంట్ సీటు కూడ రాదని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం హోదాలో పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి నీ చూసి గర్వపడాల్సింది పోయి బీజేపీ నాయకురాలు డీకే అరుణ ఓర్వలేక విమర్శిస్తున్నారని అన్నారు. 60 ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అభివృద్ధికి ఏమిచేయలేదని డీకే అరుణ చెబుతున్నారని, నేనే అభివృద్ధి చేశానని అంటున్నారని, ఈ రెండు మాటలకు పొంతన లేదన్నారు. మీరు అప్పుడు ఏ రాజకీయ పార్టీలో ఉండి జిల్లాను అభివృద్ధి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటే అన్నా విషయం రాష్ట్రంలో ఎవరిని అడిగినా చెప్తారన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో జన్మించిన పులిబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి అని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక వివిధ పార్టీలలోని చాలామందికి వెన్నులో వనికెందుకు పుడుతుందో అర్థం కావడం లేదన్నారు. జిల్లా బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఆయనకు సహకరించాల్సింది పోయి ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆయనను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. మన జిల్లాకు ఓ రైతుబిడ్డ ముఖ్యమంత్రి అయితే పార్టీలకు అతీతంగా జిల్లా వాసులంతా గర్వపడాలన్నారు . ప్రపంచంలోనే 28 శాతం పేదలు భారతదేశంలోనే ఉన్నారని నేషనల్ హ్యూమన్ ఇండెక్స్ ప్రకారం నివేదికలు చెబుతున్నాయన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల 42 వేల పోస్టులను బ్యాక్ లాగ్‌లో పెట్టారని ఆరోపించారు. దేశంలో బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదో ఇక్కడి బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై అవినీతి అక్రమాలు చేస్తున్నారని పదే పదే చెప్పే బీజేపీ నాయకులు సీబీఐతో ఎందుకు విచారణ జరపలేదని ప్రశ్నించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధిచెబుతారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షులు లింగం నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత తదితరులు పాల్గొన్నారు.

పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాక్యం అమ్మ

- ఆమె చల్లని ఒడిలో మొదలైంది ఈ జన్మ
- మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 08 (జనం సాక్షి)

పదాలు తెలియని పెదవులకు అమృత వ్యాఖ్యం అమ్మ..ఆమె చల్లని ఒడిలో మొదలైంది మన జన్మ మహిళగా నీ త్యాగం ఎప్పటికీ మరవలేమమ్మా అని ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలందరికీ ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ప్రతి జీవికి అని సమయంలో అందుబాటులో ఉండలేనని అని ప్రాణులలో అద్భుతమైన అమ్మను సృష్టించి ఇచ్చాడన్నారు. ఆ అమ్మ ఒక అమృతనం వరమై పొందిన గొప్ప జన్మ ఆడజన్మ అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.లోకంతో పాటు మనం అనుకుని ఈ రోజు ఆరోజు అని ఉత్సవాలు చేసుకోవడమేగాని, అసలు ప్రతిరోజూ,ప్రతి గడియ అమ్మ ప్రసాదించిన జీవితమే మనదని, సృష్టే అమే అయినప్పుడు ఇంక అంతా ఆమెదే అవుతుందని అని అన్నారు. అమ్మ ఎన్నో రూపాలలో మన ముందు నిత్యం కనిపిస్తున్నది అన్నారు.అమ్మ బిడ్డ కు జన్మనిచ్చి, అక్కగా, చెల్లిగా ఒకరికి భార్యగా చేరి, ఆ ఇంటి కోడలిగా ఒదిగి, వదినగా బంధువుగా కీర్తి పొంది, స్నేహంతో ప్రేమలు పంచి,మరో అమ్మను కనే అమ్మ జన్మ ఎంత అద్భుతమని అది ఆడజన్మకే సాధ్యం అన్నారు. అన్నింటిలో తానేమీ తక్కువ కాదని నిరూపిస్తూ,వ్యవసాయం నుండి వ్యోమగామి వరకు, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం, కళారంగాలకు వేదికగా మారి సమాజాన్ని చంటి పాపగా మార్చి లాలిస్తూ, పాలిస్తున్న, అమ్మలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు,అమ్మలూ, మీకందరికీ వందనం, అభివందనంఅని,మహిళ మణులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

పదేండ్ల మోడీ పాలనలో మహిళలకు

కరువైన ఉపాధి, శాంతిభద్రతలు

పదేండ్ల నరేంద్రమోడీ పాలన, వెనక్కు తిరిగి చూసుకుంటే జనాభాలో సగభాగమైన మహిళల స్థితి ఏమిటి ? వచ్చే ఎన్నికల్లో ఓట్ల మోడీ గ్యారంటీల పేరుతో ఊదరగొడుతున్నారు. తమ మోడీని ప్రపంచనేతగా గుర్తించారని కీర్తిస్తున్నారు బిజెపి అభిమానులు.ఎవరు గుర్తించారో, ప్రాతిపదిక ఏమిటో ఎవరూ చెప్పలేరు. ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత. తమకు అవసరమైనపుడు వెంపల చెట్లకు నిచ్చెన వేసి ఎక్కేవారిని కూడా ఆజానుబాహుడని పొగడేవారికి ప్రపంచంలో కొరత లేదు. మహిళలకు శాంతి, రక్షణ సూచికలో మనమెక్కడున్నామో తెలుసా ? మన మిత్ర లేదా సహజ భాగస్వామ్య దేశంగా మోడీ అండ్ కో చెప్పుకుంటున్న అమెరికాలోని జార్జిటౌన్ సంస్థ రూపొందించిన 2023 విశ్లేషణ ప్రకారం 177దేశాలలో 128వ స్థానంలో ఉన్నాం.మోడీ గొప్పదనం గురించి చెప్పుకొనేందుకు ఆయన భక్తులు నిత్యం వల్లించే పాకిస్థాన్ 158 స్థానంలో ఉండటం ఎంతో "ఊరట" కలిగిస్తుందని వేరే చెప్పనవసరం లేదు. బేటీ పడావో, బేటీ బచావో నినాదంతో పాటు అచ్చేదిన్ వాగ్దానం చేసిన మోడీ ఏలుబడిలో తొమ్మిది సంవత్సరాల తరువాత పరిస్థితి ఇది. 158కి దిగజారింది. పాయింట్ల వారీ చూస్తే మన కంటే పాకిస్థాన్‌లో మెరుగుదల చాలా ఎక్కువగా ఉంది. మరో పొరుగుదేశమైన చైనా రాంకు ఈ కాలంలో 87నుంచి 82కు పెరిగింది. పాయింట్ల వారీ చూస్తే 0.671 నుంచి 0.7కు(29) చేరింది. ఇరుగుదేశమైన బంగ్లాదేశ్ 127 నుంచి 131కు దిగజారింది, అయినా అక్కడ పాయింట్ల వారీ చూస్తే 0.585 నుంచి 0.593కు పెరిగింది. స్త్రీ-పురుష తేడా 2023 సూచికలో మనదేశం ప్రపంచ ఆర్థిక వేదిక నివేదిక ప్రకారం 146దేశాల్లో 127వదిగా ఉంది. మోడీ అధికారానికి వచ్చిన 2014లో అది 142 దేశాల్లో 114వ స్థానంలో ఉంది. ఈ సంస్థ వెల్లడించిన సమాచారం ప్రకారం 2022లో 135వదిగా ఉంది. ఒక్క ఏడాదిలో ఎనిమిది స్థానాలు ఎలా పెరిగిందన్నది ఆలోచించాల్సిన అంశం. ఒక వేళదాన్నే ప్రామాణికంగా తీసుకుంటే 114 నుంచి 135కు ఎందుకు దిగజారినట్లు ? ఏ రీత్యా చూసినా గడచిన పదేండ్లలో మొత్తం మీద ఈ అంతరం తగ్గకపోగా పెరిగిందని స్పష్టంగా కనిపిస్తోంది. లింగ అసమానతలో 2021 సూచిక ప్రకారం చైనా 48, శ్రీలంక 92, నేపాల్ 113, మనదేశం 122, బంగ్లాదేశ్ 131, పాకిస్థాన్ 149 స్థానాల్లో ఉన్నాయి. మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశాల సూచికలో ఆఫ్ఘనిస్తాన్ 1, పాకిస్థాన్ 4, భారత్ 9, బంగ్లాదేశ్ 17, చైనా 23, శ్రీలంక 65 స్థానాలలో ఉన్నాయి. మనదేశం గురించి ఇలాంటి సూచికలన్నీ ప్రపంచ మంతటా అందరికీ తెలిసినప్పటికీ నరేంద్రమోడీని ప్రపంచ నేతగా గుర్తించిందని బిజెపి నేతలు ప్రచారం చేయటం విడ్డూరం కాదా !

అంబానీ కుటుంబంలో పెండ్లి వేడుకకు తన స్నేహితురాలితో కలసి వచ్చిన బిల్‌గేట్స్ దేశంలో జరిగిన అభివృద్ధి తనను ఎంతగానో ముగ్ధుడిని చేసిందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రశంసలను చూసి మోడీ భక్తులు ఊగి తూగుతారని వేరే చెప్పనవసరం లేదు. ఇంట్లో ఈగల మోత బిల్‌గేట్స్‌కు ఎలా తెలుస్తుంది. పదేండ్ల పాలన గురించి ప్రసార మాధ్యమాల్లో మోడీ గ్యారంటీల గురించి ఎంత ఊదరగొట్టినా పరిస్థితుల్లో పెద్ద మార్పులేదు, దిగజారుడే కనిపిస్తోంది.

ప్రపంచం మొత్తం మీద చూసినపుడు స్త్రీల కంటే పురుషుల సంఖ్య ఎక్కువ. అయితే ఇదే స్థితి అన్ని చోట్లా లేదు. కొన్ని దేశాల్లో పురుషులు, కొన్ని చోట్ల మహిళలు ఎక్కువగా ఉన్నారు.అయితే ఈ పరిస్థితి శాశ్వతంగా ఒకే విధంగా ఉండదు. తూర్పు ఐరోపా కొన్ని దేశాల్లో గతంలో రెండవ ప్రపంచ యుద్ధ కారణంగా, ప్రస్తుతం పురుషుల వలసలు, జీవిత కాలం ఎక్కువగా ఉన్నందున మహిళల సంఖ్య ఎక్కువగా ఉంది.మధ్య ప్రాచ్య దేశాల్లో కార్మికులుగా పురుషులు ఇతర దేశాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన కారణంగా అక్కడ మహిళల శాతం తక్కువగా ఉంది. ఐఎల్‌ఓ నివేదిక ప్రకారం ఉపాధిలో కేవలం 19.2శాతం మంది మాత్రమే మహిళలు ఉండగా పురుషుల్లో 70.1శాతం ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వేదిక లింగ అసమానతల నివేదిక 2022 ప్రకారం 146 దేశాల జాబితాలో 135వ స్థానంలో భారత్ ఉంది.ప్రపంచ శ్రామిక శక్తిలో లింగ సమానత్వం రావాలంటే 132 సంవత్సరాలు పడుతుందని ఆ నివేదిక పేర్కొన్నది. అట్టడుగున్న ఉన్న మన దేశానికి ఇంకా ఎక్కువ వ్యవధి పడుతుందని వేరే చెప్పనవసరం లేదు. 2005లో 32శాతంగా ఉన్న మహిళా శ్రామిక శక్తి 2021నాటికి 19.2శాతానికి తగ్గింది.

అధికారిక సమాచారాన్ని విశ్లేషించినపుడు 2004లో గరిష్టంగా 35శాతం మంది మహిళలు ఉపాధి పొందగా 2022 నాటికి అది 25శాతానికి తగ్గినట్లు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయానికి చెందిన ఆర్థికవేత్త రోజా అబ్రహాం చెప్పారు. ప్రకారం 2022లో ప్రపంచంలోని 180దేశాలలో శ్రామిక శక్తిలో 52.7శాతం మహిళలతో ఆర్మేనియా మొదటి స్థానంలో ఉంది.ప్రపంచ సగటు 39.49శాతం.మన దేశం 23.54శాతంతో 166వ స్థానంలో ఉంది.మనకంటే ఎగువన 147లో నేపాల్, 153, 156 స్థానాలలో శ్రీలంక, బంగ్లాదేశ్, దిగువున 168వ స్థానంలో పాకిస్తాన్ ఉంది. మనతో జనాభాలో పోటీ పడుతున్న చైనా 45.17శాతంతో 89వ దేశంగా ఉంది. పరిస్థితి ఇంతదారుణంగా ఉంటే ఏం చేశారని ఓట్లు అడుగుతున్నట్లు ? కేంద్రంలో, మెజారిటీ రాష్ట్రాల్లో బిజెపి లేదా దానితో జతకట్టిన వారి ప్రభుత్వాలే ఉన్నాయి గనుక అతివల స్థితి అధ్వానంగా ఉండటానికి కారకులు ఎవరంటే మోడీని చూసి ఓటువేయాలని బిజెపి చెబుతున్నందున మోడీనే అని చెప్పాల్సి వస్తోంది. కాదంటారా ?

మహిళా దినోత్సవ కానుక

- సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ
- ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు

న్యూఢిల్లీ, మార్చి8 (జనంసాక్షి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

నవ కేరళ - స్త్రీ భాగస్వామ్యం

పరిజ్ఞానం, సాంకేతికత ఆధారంగా రూపొందించిన 'నవ కేరళ అభివృద్ధి ప్రణాళిక'లో సమాన న్యాయం, లింగ సమానత్వం హామీ ఇచ్చింది కేరళ రాష్ట్ర ప్రభుత్వం. పరిశ్రమలు, ఉత్పత్తి, కార్మిక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతామని, ప్రతి రంగంలోనూ మహిళలు పనిచేసే పరిస్థితిని కల్పిస్తామని కేరళ ప్రభుత్వం చెబుతోంది. దేశంలో అత్యుత్తమ ఉన్నత విద్య, వృత్తిపరమైన నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి కోసం బాలికల ఆసక్తి, రాజకీయ, సామాజిక రంగాలలో మహిళలకు అధిక ప్రాతినిధ్యం వంటి అనుకూలమైన పరిస్థితులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా నవ కేరళ అభివృద్ధి సాధ్యమౌతుంది. కుటుంబశ్రీ సహా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని కేరళ ప్రోత్సహిస్తోంది.

దేశంలోనే ఉన్నత విద్యలో అత్యధికంగా మహిళా భాగస్వామ్యం కేరళలో ఉంది. సాంకేతిక విద్య మినహా అన్ని రంగాల్లో అబ్బాయిల కంటే బాలికలే ఎక్కువ. ఆర్ట్స్ అండ్ సైన్స్ కోర్సులలో 64 శాతం, మెడికల్ అనుబంధ సైన్స్ కోర్సులలో 81 శాతం బాలికలు ఉన్నారు. వృత్తిపరమైన అర్హతలు, ఉన్నత విద్యను పొందిన వారి జాబితాలో కేరళలోని మహిళలు ముందున్నారు. వారి సామర్థ్యాన్ని పెంపొందించడంతోపాటు పారిశ్రామిక, ఉత్పాదక, కార్మిక రంగాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచాలి. వర్క్‌ప్లేస్‌లను మహిళా-స్నేహపూర్వకంగా చేయడానికి, సమాన వేతనం ఉండేలా పని ప్రదేశాలలో జెండర్ ఆడిటింగ్ చేయబడుతోంది.మహిళలపై దాడులను అరికట్టడంలో భాగంగా సత్వర న్యాయం కోసం చర్యలు తీసుకుంటున్నారు. బాధితులకు న్యాయం జరగడంలో జాప్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. త్వరితగతిన విచారణ ద్వారా కేసుల పరిష్కారానికి, హింసను ఎదుర్కొనేందుకు కఠినమైన ప్రోటోకాల్‌ను ఏర్పాటు చేస్తామని, కార్యాలయంలో వేధింపుల ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకుంటామని మహిళలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భరోసా ఇస్తున్నారు.

రాజ్యసభకు సుధామూర్తి

- నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,మార్చి8 (జనంసాక్షి): ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి కోటాలో ఆమె పెద్ద సభలో అడుగు పెట్టబోతున్నారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా మూర్తి చేసిన కృషి అపారమైనదని ప్రధాని మోదీ కొనియాడారు. మన దేశం విధిని రూపొందించడంలో మహిళల శక్తి, సామర్థ్యాన్ని ఉదాహరణగా చూపుతుంద ్నారు. ఆమెకు ఫలవంతమైన పార్లమెంటు పదవీకాలం కావాలని ఆకాంక్షించారు ప్రధాని మోదీ. ఒక ఉపాధ్యాయురాలుగా ప్రస్థానం ప్రారంభించిన సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆమె భర్త ఎన్ఆర్ నారాయణ మూర్తి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు. సుధా మూర్తి రచయిత, దాతృత్వాన్ని నమ్ముతారు. 2006లో ఆమె చేసిన సామాజిక సేవకు గానూ ప్రభుత్వం భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీని అందుకున్నారు. 2023లో ఆమెకు భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ భూషణ్ కూడా లభించింది.

ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ కొండ సురేఖ
- ఐఎన్‌టియుసి ఆధ్వర్యం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధిపై సిఎం నేతృత్వంలో త్వరలో సమీక్ష

వరంగల్ ప్రతినిధి, మార్చి 8 (జనంసాక్షి) :

ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ తెలిపారు.

శుక్రవారం అతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐ ఎన్ టియుసి ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మహిళ దినోత్సవ వేడుకలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలసి మంత్రి నూతనంగా నియమకమైన నర్సులకు క్యాప్పింగ్, బ్యాడ్జీలను దరించారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ మాతృమూర్తుల తర్వాత అంతటి గొప్ప స్థానం వైద్య సిబ్బందికి దక్కుతుందని, పేషెంట్ల బాగోగులు చూసేది నర్సు లేనని అందుకే ఇటీవల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదట గా ఉద్యోగ నియామక పత్రాలు స్టాఫ్ నర్స్ లకు అందజేయబడి మిగితా ఉద్యోగులకు అందజేత ప్రక్రియ కొనసాగించ బడుతున్నదని, ఎం జీ ఎం ఆసుపత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగులు రోగులకు అందించే సేవలు మరువలేనివని ప్రభుత్వం వారి సేవలను తప్పక గుర్తిస్తుందని అన్నారు. 6 గ్యారెంటీ లను అమలుచేసే దిశలో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, గత ప్రభుత్వ తీరు వల్ల చాలా మంది ఉద్యోగులు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని ఇట్టి విషయాన్ని వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎం జీ ఎం అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో సమీక్షిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను లెక్కచేయక వైద్యరంగంలో రోగులకు సేవలందిస్తూ వృత్తికి గౌరవాన్ని తెస్తున్న నర్సుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. మహిళలు చదువు, ఉద్యోగం, రాజకీయం, సామాజిక రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎంజీఎం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

అనంతరం మంత్రి నర్సుల్లతో కలసి కేక్ కోసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ మాజీ సంచాలకులు డాక్టర్ సాంబశివరావు, ఆర్ ఎం ఓ లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళి, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కార్తిక్, జనరల్ సెక్రెటరీ, ఉపాధ్యక్షురాలు సల్మా, శ్రీపి సాజిని సుప్రియ, ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ప్రసాద్ సి బ్ల్యు సి సభ్యురాలు అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి రాంనగర్ లోని క్యాంప్ కార్యాలయం ఎస్సి కార్పొరేషన్ ద్వారా లిఎకనామిక్ సపోర్ట్ స్కీం క్రింద 5 లక్షల మేర చెక్కులను మంత్రి కొండా సురేఖ 10 మంది లబ్దిదారులకు అందజేశారు. జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్ పాల్గొన్నారు.

ఎన్‌డిఎ బలోపేతం లక్ష్యంగా బిజెపి కృషి

దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే లక్ష్యం

పాత, కొత్త మిత్రులతో సయోధ్య యత్నాలు

న్యూఢిల్లీ, మార్చి 8 (జనంసాక్షి):

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్‌డిఎను బలోపేతం చేసే దిశగా బిజెపి కృషి చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లో బలం పెంచుకోవడం కోసం కొత్త మిత్రులను చేర్చుకుంటోంది. పాత మిత్రులను దగ్గరకు తీసుకుంటోంది. 400 సీట్లు లక్ష్యమని చెబుతున్న క్రమంలో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాల్లో బలం కోసం పట్టుదలగా ఉంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించడంతో పాటు... ఆగ్రహించిన నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకుంటోంది. ప్రధానంగా దక్షిణాదిలో సీట్లు ఎంచుకోవా లని చూస్తోంది. పొత్తులు కుదుర్చుకుని మళ్లీ పాత మిత్రులను ఏకతాటిపైకి తెచ్చి బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కి నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 400 సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పుడు ఈ నినాదాన్ని ఎన్నికల ఫలితాల్లోకి అనువదించ డానికి తూర్పు నుండి పడమర, ఉత్తరం నుండి దక్షిణం వరకు సమీకరణాలను సెట్ చేయడంలో పార్టీ బిజీగా ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్, ఉత్తరప్రదేశ్‌లో జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ ఎన్‌డిఎలోకి తిరిగి వచ్చిన తర్వాత కొంత బలోపేతం అయ్యింది.

లోకాన్ని శాచించే శక్తి ఒక్క నారీలోకానిదే

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి.

జనగామ బ్యూరో (జనంసాక్షి): శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శాసనసభ్యురాలు సభను జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం క్రింద 500 రూ. లకే గ్యాస్ సిలిండర్ , ఇందిరమ్మ ఇండ్లు పథకం క్రింద 250 చ.గజాలు తో పాటు ఇంటిని నిర్మించుకునేందుకు 5లక్షల రూ. లు అందజేస్తామని ఫ్లెక్సీ ని ఆవిష్కరించి ప్రదర్శింప జేశారు. అనంతరం శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ... లోకాన్ని శాచించే శక్తి నారీలోకానికే ఉందని, మహిళల్లో చైతన్యం మరింత పెరగాల్సిన అవసరముందన్నారు. ప్రతి మహిళ సాధికారితకు పురుషుని ప్రోత్సాహం కూడా అవసరమని, అప్పుడే అభివృద్ధి పథంలో రాణిస్తారన్నారు. కుటుంబ ఆర్థిక ప్రగతికి మహిళ ప్రతీక అని, మహిళలు విద్యలో రాణించడం వలన కుటుంబ అభివృద్ధి ముడిపడి ఉంటుందన్నారు. మహిళలు పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్య నభ్యసించెందుకు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని, ఉన్నతంగా రాణించడంతో పాటు సాధికారత సాధించే దిశగా మార్గానిర్దేశనం చేపట్టామని, ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యం కై స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కేంద్రాలను పెట్టేందుకు ప్రణాళిక రూపొందించామని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మహిళాదినోత్సవం పురస్కరించుకుని మహిళలు నృత్యాలతో అలరింప జేశారు. సమాజంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళల్ని శాలువా లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, జనగామ, తొర్రూరు సి.డి.పి.ఓ. లు డెబోరా, హైమవతి, సంక్షేమ శాఖ సూపర్ వైజర్ లు, వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలు పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట ఏదీ?

కఠిన చర్యలు తీసుకోవడంలో పాలకుల విఫలం

న్యూఢిల్లీ, మార్చి 8 (జనంసాక్షి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఏటా జరుపుకుంటున్నా..వారి గురించి ఘనంగా చెప్పుకుంటున్నా దేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. ప్రతి రోజూ దేశంలో ఏదో ఒక మూల మహిళలపై అత్యాచారం, హింస, దాడులు, హత్యలు జరుగుతు న్నాయి. ఇండ్ల దగ్గర నుంచి వసతి గృహాల వరకు ఆడపిల్లలను లైంగిక అవసరాలకు వాడుకొనే వికృత స్థితి వ్యాపించింది. అత్యాచారం, అక్రమ రవాణా, హత్యలు సాధారణ విషయాలైపోతున్నాయి. దేశంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు, పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయి. దేశంలో మహిళలు, బాలికలు ముఖ్యంగా దళిత బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్ష, వేధింపులకు గురవుతు న్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు అమలు చేయడంలో విఫలమైనందకు పాలకులు సిగ్గు పడాలి. మహిళలపై హింసకు పాల్పడ్డవారిని శిక్షించటానికి బదులు, ఇటువంటి ఆంక్షలతో మహిళలకే శిక్ష విధిస్తున్నారు. బేటీపడావో,..బేటీ బచావో నినాదాం వినడానికే పరిమితం అయ్యింది. మహిళా సాధికారత గురించి చెప్పడమే తప్ప అవకాశాలు రావడం లేదు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చి ఐదేండ్లు దాటిపోయినా కనీసం ప్రభుత్వ రంగంలోనైనా ఈ చట్టం సరిగ్గా అమలు కాకపోవటం అన్యాయం. ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమిత మన్న భావన అందరిలోనూ ఉండేది. కానీ నేడు ఎందులోనూ తీసిపోమంటూ మహిళామణులు ముందుకు దూసుకెళ్తు న్నారు. పలురంగాల్లో ప్రతిభను కనబరుస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారు. అయినా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలకు పరిష్కారం కరువైంది. ఇంటి పని, వంట పని, గృహ నిర్వహణ, పెద్దల, పిల్లల, సంరక్షణ, నీళ్ళు, వంట చెరుకు తీసుకురావటం మొదలైన పనులతో మహిళలు రోజు మొత్తం శ్రమిస్తున్నారు.

దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

- జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ పూజలు

న్యూఢిల్లీ, మార్చి 8 (జనంసాక్షి) : దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
09 మార్చి 2024
తెలంగాణ

ప్రపంచ వ్యాప్తంగా ఛాయా సోమేశ్వర ఆలయం గుర్తింపు వచ్చింది

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, మార్చి 08(జనంసాక్షి)
మహాశివరాత్రి సందర్భంగా నల్గొండ పట్టణంలోని పానగల్ లో గల చారిత్రాత్మక పచ్చల,ఛాయా సోమేశ్వరాలయాలలో పూజలు నిర్వహించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ఆలయాలకు ఎంతో ప్రత్యేకత ఉంది.అంటే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఛాయా సోమేశ్వర ఆలయం ఏంటో గుర్తింపు వచ్చింది. ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా వచ్చే సంవత్సరంలోగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాలను అభివృద్ధి చేస్తాం మాది పేదల ప్రభుత్వం మహిళా సంక్షేమమే మా ధ్యేయం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు,మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుంది.త్వరలోనే వారికి వడ్డీలేని రుణాలు ఇస్తాం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బుగోని రమేష్ గౌడ్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎం జీ ఎం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ
- ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

వరంగల్ ఈస్ట్, మార్చ్ 08 (జనంసాక్షి) :
ఎం జీ ఎం ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ తెలిపారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యం లో ఎం జీ ఎం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మహిళ దినోత్సవ వేడుకలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలసి మంత్రి నూతనంగా నియమకమైన నర్సులకు క్యాప్పింగ్,బ్యాడ్జీలను దరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృమూర్తుల తర్వాత అంతటి గొప్ప స్థానం వైద్య సిబ్బందికి దక్కుతుందని, పేషెంట్ల బాగోగులు చూసేది నర్సు లేనని అందుకే ఇటీవల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదట గా ఉద్యోగ నియామక పత్రాలు స్టాఫ్ నర్స్ లకు అందజేయబడి మిగితా ఉద్యోగులకు అందజేత ప్రక్రియ కొనసాగించ బడుతున్నదని, ఎం జీ ఎం ఆసుపత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగులు రోగులకు అందించే సేవలు మరువలేనివని ప్రభుత్వం వారి సేవలను తప్పక గుర్తిస్తుందని అన్నారు. 6 గ్యారెంటీ లను అమలుచేసే దిశలో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, గత ప్రభుత్వ తీరు వల్ల చాలా మంది ఉద్యోగులు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని ఇట్టి విషయాన్ని వైద్య శాఖ మంత్రి వర్యులు దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎం జీ ఎం అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో సమీక్షిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను లెక్కచేయక వైద్యరంగంలో రోగులకు సేవలందిస్తూ వృత్తికి గౌరవాన్ని తెస్తున్న నర్సుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. మహిళలు చదువు, ఉద్యోగం, రాజకీయం, సామాజిక రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎంజీఎం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.అనంతరం మంత్రి నర్సుల్సతో కలసి కేక్ కోసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ మాజీ సంచాలకులు డాక్టర్ సాంబశివరావు, ఆర్ ఎం ఓ లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళి, ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కార్తిక్, జనరల్ సెక్రెటరీ, ఉపాధ్యక్షురాలు సల్మా, శ్రీపి సాజిని సుప్రియ, ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ప్రసాద్ సి డబ్ల్యు సి సభ్యురాలు అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మంత్రి రాంనగర్ లోని క్యాంప్ కార్యాలయం ఎస్సి కార్పొరేషన్ ద్వారా ఎకనామిక్ సపోర్ట్ స్కీం క్రింద 5 లక్షల మేర చెక్కులను మంత్రి కొండా సురేఖ 10 మంది లబ్దిదారులకు అందజేశారు. జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్ తదితరులు ఉన్నారు.

హౌసింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు

నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండటౌన్, మార్చి 08(జనంసాక్షి):
నల్గొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు.నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నల్గొండ చుట్టూ 700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు.ముషంపల్లి డబల్ రోడ్డు కు 100 కోట్ల రూపాయలు ఇప్పటికే కేటాయించామని, యువతకు ఉపాధి కల్పనలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 6000 మంది విద్యార్థులతో జాబ్ మేళ నిర్వహించామన్నారు.రాబోయే రెండు నెలల్లో మరొక జాబ్ మేళా నిర్వహిస్తామని,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు.ఎస్ ఎల్ బి సి కాల్వ లైనింగ్ పనులను చేస్తున్నామని, సొరంగ మార్గం పనులు పూర్తి చేయడాని నిధులను మంజూరు చేయించామని, త్వరలోనే ఆ పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు.నల్గొండ పట్టణంలోని ప్రతిక్ రెడ్డి జూనియర్ కళాశాల వద్ద జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకం అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారంభించారు.హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిరుపేదల కు సబ్సిడీ భోజన పథకాన్ని నిర్వహిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయం

ప్రాతః కాల పూజతో ప్రారంభమైన శివరాత్రి జాతర,ఐదురోజుల పాటు మహా అన్నదానం

రెండు రాష్ట్రల ఎడ్ల పందాలను ప్రారంభిగించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

మేళ్ల చెరువు (జనంసాక్షి)
మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నాలుగు గంటలకు కోదాడ శాసనసభ్యులు నలమాధ ఉత్తమ్ పద్మావతి ఆలయంలో అభిషేకం ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని శాసన సభ్యులు పద్మావతి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ శాగం రెడ్డి శంభిరెడ్డి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. పిమ్మట టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. అక్కడనుండి జాతీయస్థాయి వృషభ రాజుల బండలాగుట ప్రదర్శన(ఎద్దుల పోటీ) ను ఆమె ప్రారంభించారు. ఈరోజు రెండు పండ్ల విభాగం ప్రారంభమైనదని 12వ తేదీ మంగళవారం వరకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆమే తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయంలో ఐదు రోజులపాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని, స్వామివారి దర్శనం చేసుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. మహాశివరాత్రి జాతరకు అధికారులు మంచిగా ఏర్పాటు చేశారని అధికారులు అందరికీ తన అభినందనలు తెలిపారు. అక్కడనుండి శాసనసభ్యులు అయ్యప్ప స్వామి టెంపుల్ వెనకాల ఏర్పాటుచేసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు, జడ్పిటిసి శాగం రెడ్డి పద్మ గోవిందరెడ్డి, కాకునూరి భాస్కర్ రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, ఆలయ చైర్మన్ శాగం రెడ్డి శంబిరెడ్డి, జడ్పీ సీఈవో అప్పారావు ,ఆర్డిఓ శ్రీనివాసు,తాసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో అజ్గార్ అలీ, ఏసీపి ఎం నాగేశ్వరరావు,డిఎస్పి,సిఐ రజితా రెడ్డి, అధికారులు ప్రజాప్రతిని సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మధిర శివాలయంలో ఘన స్వాగతం

మధిర ఆర్‌సి, మార్చి 8 (జనంసాక్షి):
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క, కుమారుడు సూర్య విక్రమాదిత్యలు శుక్రవారం దైవ దర్శనం కోసం మధిర శివాలయాన్ని సందర్శించినప్పుడు ఆలయ పూజారి సత్యనారాయణ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మల్లు బట్టి విక్రమార్క దంపతుల పేరు మీద అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కకు తీర్థ ప్రసాదాలదించారు. మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం అయ్యాక మహాశివరాత్రి సందర్భంగా మొదటిసారి సందర్శించినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అంతేకాకుండా భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆలయ సిబ్బందికి సూచించారు ఎటువంటి సంఘటనలు జరగకుండా

జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మొక్కల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు.శుక్రారం వాటరింగ్ డే ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో మొక్కలకు నీరు పోశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్నందున మొక్కలకు ప్రతి రోజూ నీరు పోసి సంరక్షించాలని సూచించారు. అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ భాధ్యత తీసుకోవాలన్నారు.అప్పుడే ప్రతి మొక్కను సంరక్షించవచ్చని తెలిపారు. పట్టణాలలో మున్సిపల్ కమీషనర్‌లు, గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారంలో ఒక్కరోజైన ప్రతి మొక్కకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎం.పీ వద్దిరాజుకు ఐజేయు అభినందనలు

ఖమ్మంటౌన్,మార్చ్8(జనంసాక్షి)

రాజ్యసభ సభ్యునిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం నాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన నివాస గృహంలో కలిసి అభినందించి శాలువతో సత్కరించడం జరిగింది. రాజకీయాల్లో మరింతగా రాణించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి జనతా శివ, నగర అధ్యక్ష కార్యదర్శులు మైసపాపారావు చెరుకుపల్లి శ్రీనివాస్ ,ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం ,జిల్లా నాయకులు వై మాధవరావు ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఖమ్మం అర్బన్,మార్చ్8(జనంసాక్షి)
నగరంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైనటు వంటి కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగల పక్షాన అనేక పోరాటాలు చేసినందుకుగాను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు ఏ సమస్య ఉన్న ముందుండి పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించామని అందువలన ఈ అరుదైన గౌరవం నాకు తగ్గిందని తెలియజేశారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ మరియు జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ నన్ను గుర్తించి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు . ఎస్.సిల ఎ.బి.సి.డి వర్గీకరణ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి నేషనల్ కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే చర్య తీసుకోవాలని , కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారంగా దళితులకు 12 లక్షల డాఎఎ బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబా నికి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు 2 పార్లమెంటు స్థానా లు కల్పిం చాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పటిన తరువాత మాల కులస్తులకు మూడు క్యాబినెట్ మంత్రి పదవులు కేటాయించి మాదిగలకు అన్యాయము చేశారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము మాదిగ మరియు ఉపకులాలకు 4 మంత్రిపదవులను కేటాయించాలని డిమాండ్ చేశారు . తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము మాదిగ జనాభా నిష్పత్తి ప్రకారంగా నామినేటెడ్ పదవులను కేటాయించాలని , మాదిగ మరియు ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని, కీశే టి.ఎన్. సదాలక్ష్మి మాజీ మంత్రి విగ్రహాన్ని ట్యాంక్‌బండ్ పై స్థాపించి, జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని, రాష్ట్రంలో మున్సిపాలిటి పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని అలాగే విద్యా , వైద్య , ఉపాధి మరియు రాజకీయాలలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మహిళ సమైక్య రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాడిశాల వెంకన్న మాదిగ, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి సక్కుర్తి కోటేశ్వరరావు మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ, స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ మాదిగ, పాలేరు నియోజకవర్గం కొ ఇంచార్జ్ కొర్ని వెంకట నారాయణ మాదిగ , మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకయ్య బాబు మాదిగ , వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ నంద్రు వెంకన్న మాదిగ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ , కూసుమంచి మండల అధ్యక్షులు చెరుకుపల్లి భద్రయ్య మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు . నూతనంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతులను స్వీకరించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగకు పలువురు పూల బొకే ఇచ్చి శాలు వలతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు .

ఖమ్మం టీఎస్ఆర్టీసి డిపోలో ప్రయాణికుల కష్టాలు

బస్సు కోసం సుమారు గంటన్నర నిరీక్షణ

బస్టాండ్ లో పట్టించుకునే నాధుడే కరవు

ఖమ్మం, మార్చి 8, (జనంసాక్షి):
టి ఎస్ ఆర్ టి సి ఖమ్మం డిపో పరిధిలో ప్రయాణికుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. సమయానికి కొన్ని బస్సులు రాకపోవడంతో గమ్యస్థానాలకు చేరాల్సిన ప్రయాణికులు వారు అనుకున్న సమయం కంటే ఆలస్యంగా వెళ్తున్నారు. ఇందుకు కారణం డిపో పరిధిలో పనిచేస్తున్న కొంతమంది ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యమే. ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణం పేరుతో బస్టాండ్ లు కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతమంది ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారనే అపవాదు ఉంది. ఇది చాలదన్నట్లు ఖమ్మం డిపోలో పరిపాలన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రయాణికులు సాగించే రాకపోకల విషయంలో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించింది. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం బస్టాండ్ నుండి బయలుదేరాల్సిన లహరి బస్సు సాయంత్రం 4.15 గంటల వరకు ఖమ్మం బస్టాండ్ నుండి బయలుదేరలేదు. వాస్తవానికి ఖమ్మం నుండి బెంగళూరుకు మధ్యాహ్నం 3 గంటలకే బస్టాండ్ నుంచి లహరి బస్సు బయలుదేరాల్సి ఉంది. ప్రయాణికులు సైతం బస్ కోసం ప్రయాణ ప్రాంగణంలో వేచి ఉన్నారు. బస్సు బయలుదేరడానికి గంట తర్వాత కూడా బస్సు ఇంకా బస్టాండ్ కు చేరుకోలేదు. ప్రయాణికులు అక్కడ ఉన్న సిబ్బందిని ప్రశ్నిస్తే వస్తుంది.. వస్తుంది అంటున్నారు తప్ప బస్సు మాత్రం రాలేదు. సాయంత్రం 4.06 గంటలకు బస్సు ప్రయాణ ప్రాంగణానికి చేరుకుంది. 4.15 గంటలకు ఖమ్మం బస్టాండ్ నుండి ప్రయాణికులతో లారీ బస్సు బెంగళూరుకు బయలుదేరి వెళ్లింది. అదేవిధంగా సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరాల్సిన లహరి బెంగళూరు బస్సు సాయంత్రం 6 గంటలకు బస్టాండ్ కు చేరుకుంది. సుమారు గంటన్నర పాటు బస్సు ఆలస్యంగా బయలుదేరింది. బస్సుల కోసం బస్టాండ్కు చేరిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ఆర్టీసీ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఖమ్మం డిపోలో బస్సుల సమయపాలన నిర్దేశించి పరిపాలన సక్రమంగా చూడాల్సిన డిపో డిఎం, సిఐల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా శుక్రవారం లహరి బస్సుల సమయపాలన కనిపిస్తోంది. ఆర్టీసీలో ప్రయాణించండి, సంస్థ ఉన్నతికి తోడ్పడండి అంటూ ప్రకటనలు ఇచ్చే ఆర్టీసీ అధికారులు ఆచరణలో మాత్రం వాటిని గాలికి వదిలేస్తున్నారు. ఎవరేమనుకుంటే మాకేంటి అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ఖమ్మం డిపోలో పాలనపై టిఎస్ఆర్టిసి ఖమ్మం ఆర్ఎం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలా చేస్తేనే ప్రయాణికుల నమ్మకాన్ని పొందగలుగుతారు.

వీపణి

ఎస్‌బీఐ అభ్యర్థనపై 11న 'సుప్రీం'లో విచారణ

దిల్లీ: ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు మరింత గడువు కోరుతూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మార్చి 11న విచారణ జరపనుంది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టనుంది. మరోవైపు, ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6లోపు ఈసీకి సమర్పించాలంటూ గత నెలలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించడంలో విఫలమైన ఎస్‌బీఐపై ఏడీఆర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పైనా అదేరోజు వాదనలు విననుంది.దేశంలో ఎన్నికల బాండ్ల (ఇ్రీవఇబితినీ ః నీనిటబ)ను రద్దు చేయడంతో పాటు 2019 ఏప్రిల్ 12 నుంచి కొనుగోలు చేసిన బాండ్ల వివరాలను ఈనెల 6వ తేదీ లోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలని ౠఎని ఆదేశిస్తూ ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే, మార్చి 13 నాటికి ఎన్నికల బాండ్లు ఇచ్చిన వారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఈసీకి ఆదేశాలు జారీచేసింది. ఈనేపథ్యంలో బాండ్ల వివరాలను వెల్లడించేందుకు జూన్ 30 వరకు గడువు ఇవ్వాలంటూ ఈనెల 4న ఎస్‌బీఐ సుప్రీంకోర్టును అభ్యర్థించింది. దీనిపై తీవ్ర అభ్యంతరం తెలిపిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్).. ఎన్నికల బాండ్ల వివరాలు సమర్పించడంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించలేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు దాతల వివరాలు, విరాళాల మొత్తాన్ని ప్రజలకు వెల్లడించకూడదనే ఉద్దేశంతోనే బ్యాంకు అధికారులు గడువు కోరుతున్నారని ఆరోపిస్తోంది.

కొత్తగా ఉద్యోగంలో చేరాక

ఈ ఆర్థిక తప్పులు చేయొద్దు

ఉద్యోగంలో చేరడం జీవితంలో ఓ గొప్ప మైలురాయి. ప్రతినెలా కొంత నిర్దిష్ట మొత్తంలో సంపద చేతికందుతుంది. దీంతో సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లభిస్తుంది.అయితే, ఆర్థికంగా ఎదగడానికి పక్కా ప్రణాళిక అవసరం. లేదంటే తెలియకుండానే కొన్ని తప్పులు జరిగి పోతాయి. ఫలితంగా సొంతిల్లు, వాహనం, వివాహం, పిల్లల ఖర్చులు, పదవీ విరమణ వంటి పెద్ద లక్ష్యాల కోసం నిధులను సమకూర్చుకోవడం ఇబ్బందిగా మారుతుంది.కొత్త ఉద్యోగులు చేసే అత్యంత సాధారణ తప్పులలో ఒకటి బడ్జెట్‌ను రూపొందించడంలో నిర్లక్ష్యం చేయడం. ఆదాయం, వ్యయాలపై స్పష్టమైన అవగాహన లేకుండా అతిగా ఖర్చు చేయడం ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. వేతనం, ఏవైనా అదనపు ఆదాయ వనరులతో సహా మొత్తం మీ నెలవారీ ఆదాయాన్ని అంచనా వేయండి. ఆపై, అద్దె, యుటిలిటీలు, కిరాణా సామగ్రి, రవాణాతో సహా అన్ని ఖర్చుల జాబితాను సిద్ధం చేయండి. బడ్జెట్‌ను రూపొందించడం వల్ల ఆర్థిక వ్యవహారాలను మరింత సమర్థంగా నిర్వహించొచ్చు.ఉద్యోగంలో చేరిన మొదట్లో నివారించాల్సిన మరో తప్పు పొదుపునకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం. చాలా మంది కొత్త ఉద్యోగులు భవిష్యత్తు లక్ష్యాల కోసం డబ్బును కేటాయించకుండానే.. తక్షణ ఖర్చులను కవర్

చేయడంపై మాత్రమే దృష్టి పెడతారు. అత్యవసర నిధిని నిర్మించుకోవాలి. పదవీ విరమణ కోసం మదుపు చేయాలి. ఇలాంటి ప్రధాన ఖర్చుల కోసం ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ప్రతినెలా ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు కోసం కేటాయించాలి.ఉద్యోగంలో చేరిన కొత్తలో తరచూ రెస్టారంట్లకు వెళ్లడం, గ్యాడ్జెట్లు కొనడం, లగ్జరీ అపార్ట్‌మెంట్‌లో ఉండడం వంటి జీవనశైలి ఖర్చులకు అధికంగా వెచ్చిస్తుంటారు. ఇవి అప్పుడప్పుడైతే ఫరవాలేదు. కానీ, అలవాటుగా మారితే మాత్రం ఆర్థిక పరిస్థితి త్వరగా దెబ్బతింటుంది. దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు ఆటంకం కలుగుతుంది. కోరికల కంటే అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆదాయంలో కొంత భాగాన్ని ఇలాంటి ఖర్చుల కోసం కేటాయించుకుంటే ఫరవాలేదు.విద్యా రుణాలు, క్రెడిట్ కార్డ్ బాకీలు లేదా ఇతరత్రా అప్పుల వంటివి ఇప్పటికే ఉంటే.. వాటిని తీర్చడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలి. లేదంటే వడ్డీ భారం పెరుగుతుంది. ఇది ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తుంది. ప్రతి నెలా ఆదాయంలో కొంత భాగాన్ని రుణ చెల్లింపుల కోసం పక్కన పెట్టాలి. అధిక వడ్డీ అప్పులను ముందుగా తీర్చేయాలి.చాలా మంది కొత్త ఉద్యోగులు బీమా ప్రాముఖ్యతను విస్మరిస్తారు. ఆరోగ్య, జీవిత బీమా చాలా ముఖ్యమని గుర్తించాలి. ప్రమాదాలు, ఊహించని సంఘటనలు జరిగినప్పుడు తగినంత బీమా కవరేజీ ఉంటే మనపై ఆధారపడిన వారికి ఆర్థిక భరోసా ఉంటుంది. దీంట్లో పెట్టుబడి ఆర్థిక భద్రత కోసం మదుపు చేయడం అని గుర్తించాలి. ఆర్థిక వ్యవహారాలను సమర్థంగా నిర్వహించడంలో పన్ను ప్రణాళిక ముఖ్యమైన అంశం, అయినప్పటికీ చాలా మంది కొత్త ఉద్యోగులు దీనిని పట్టించుకోరు. ఆదాయం, పెట్టుబడులపై పన్నులు ఎలా ఉంటాయో తెలుసుకోవాలి. వాటికి సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. ప్రావిడెంట్ ఫండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా ప్లాన్‌ల వంటి పన్ను ఆదా పెట్టుబడి ఎంపికలను అన్వేషించాలి.పటిష్ఠ ప్రణాళిక, వివేకవంతమైన ఆర్థిక నిర్వహణతో మెరుగైన ఆర్థిక భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. క్రమశిక్షణతో కూడిన పొదుపు, స్థిరమైన మదుపు బంగారు జీవితానికి బాటలు వేస్తాయి.

నెక్ గుడ్ల ధరలు

	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 469	₹ 57
వరంగల్	₹ 471	₹ 57

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

(24 క్యారెట్లు)	(22 క్యారెట్లు)
₹63,950	₹60,900

చెన్నై

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹ 63,950	₹ 60,900

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 79,000

ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీలపై కర్ణాటక నిషేధం

బెంగళూరు: మహిళా దినోత్సవం రోజున కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీల నిర్వహణపై నిషేధం విధించింది.ఇవి మహిళలకు సురక్షితంగా లేకపోవడంతో పాటు మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంఘిస్తున్నట్లు తాము గుర్తించామని వెల్లడించింది. ఈమేరకు 2021 నాటి ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీ స్కీమ్‌ను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది."కొన్ని యాప్ ఆధారిత ప్రైవేటు సంస్థలు మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ప్రయాణాలకు అనువుగాని ఈ ద్విచక్ర వాహనాలను ట్రాన్స్‌పోర్ట్ వాహనాలుగా ఉపయోగిస్తున్నట్లు తేలింది. ఇక, ఈ స్కీమ్ వల్ల పన్నులు వసూలుచేయడం కూడా కష్టంగా మారింది. ప్రయాణికులు, ఆటో, క్యాబ్ డ్రైవర్లతో ఈ బైక్ రైడర్లు ఘర్షణ పడుతున్న ఘటనలు చోటుచేసుకున్నాయి. అందువల్ల శాంతి

భద్రతలు, మహిళల రక్షణ దృష్ట్యా ఈ స్కీమ్‌ను రద్దు చేస్తున్నాం" అని ప్రభుత్వం తమ నోటిఫికేషన్‌లో స్పష్టంచేసింది. 2021లో అప్పటి భాజపా ప్రభుత్వం ఈ ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీ సేవలను అమల్లోకి తెచ్చింది. దీన్ని ఆటో, క్యాబ్ యజమానులు, డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. వాటిని రద్దు చేయాలని ఆందోళనలకు దిగారు. మరోవైపు, ఈ బైక్ ట్యాక్సీల్లో వెళ్లే మహిళలపై రైడర్లు అసభ్య చేష్టలకు పాల్పడిన ఘటనలు వెలుగు చూశాయి.

'జెమిని'లో కొత్త ఫీచర్..

సమాధానంలో మార్పులు చేసుకునేలా!

గూగుల్ తమ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినిలో కొత్త ఫీచర్ తీసుకొచ్చింది. ప్రాంప్ట్‌లకు అనుగుణంగా అది ఇచ్చే సమాధానాల్లో స్వల్ప మార్పులు చేసుకునేందుకు వీలుగా దీన్ని రూపొందించింది.టెక్స్ట్‌లోని నిర్దిష్ట భాగాన్ని ఎంచుకొని దాన్ని మార్చడం, తొలగించడం వంటివి చేసుకోవచ్చు. ప్రస్తుతానికి ఈ ఫీచర్ వెబ్ వెర్షన్, ఇంగ్లిష్‌లో మాత్రమే అందుబాటులో ఉంది."జెమిని సమాధానాలను మరింత మెరుగుపర్చడానికి ఓ నిర్దిష్టమైన మార్గాన్ని ప్రవేశపెడుతున్నాం. జెమిని వెబ్ వెర్షన్‌లో ఇంగ్లిష్‌తో దీన్ని ప్రారంభిస్తున్నాం. మార్చాలనుకుంటున్న టెక్స్ట్ భాగాన్ని ఎంచుకొని.. కావాల్సిన విధంగా సూచనలు ఇవ్వాలి. మీరు వెతుకుతున్న దానికి దగ్గరగా ఉండే అవుట్‌పుట్ అందుతుంది" అని గూగుల్ ఓ బ్లాగ్ పోస్టులో వెల్లడించింది. ఆశించిన సమాధానం రానప్పుడు టెక్స్ట్ మొత్తాన్ని తిరిగి పొందడానికి బదులు కావాల్సిన చోట మార్పులు చేస్తే సరిపోతుందని తెలిపింది.ప్రాంప్ట్‌కు



అనుగుణంగా సమాధానం వచ్చిన తర్వాత యూజర్లు టెక్స్ట్‌లోని ఏదైనా భాగాన్ని ఎంచుకోవచ్చు. దాన్ని హైలైట్ చేస్తే సర్కిల్‌లో పెన్సిల్ గుర్తు కనిపిస్తుంది. దాని పక్కనే జెమిని లోగో కూడా ఉంటుంది. దానిపై యారో మార్క్‌ను ఉంచితే సవరించు అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే- రీజనరేట్, షార్ట్, లాంగర్, రిమూవ్ అనే నాలుగు ఆప్షన్లు ఉంటాయి. పేరుకు తగ్గట్లుగానే రీజనరేట్.. ఎంచుకున్న టెక్స్ట్ మొత్తాన్ని మార్చి మరోరూపంలో మన ముందుంచుతుంది. షార్ట్, లాంగర్.. టెక్స్ట్ పొడవును సవరిస్తాయి. అలాగే రిమూవ్‌ను ఎంచుకుంటే ఆ భాగం మొత్తం పూర్తిగా తొలగిపోతుంది.ఏఐ చాట్‌బాట్ సమాధానాలు గొప్పగా ఉన్నప్పటికీ.. కొంత భాగం వల్ల దాన్ని పూర్తిగా రీజనరేట్ చేయాల్సిన అవసరం వస్తుంటుంది.

మోదీ నోట 'మినీ స్కర్ట్' మాట..

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఫ్యాషన్ రంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎంతోకాలంగా ఈ రంగానికి భారత్ ఓ ఆవిష్కర్తగా నిలుస్తోందన్నారు.ఈసందర్భంగా ఆధునికతకు ప్రాచీన భారతీయ కళాత్మకతకు మధ్య సంబంధాన్ని వివరించారు. 'నేషనల్ క్రియేటర్స్ అవార్డు'ల ప్రదానోత్సవం సందర్భంగా విజేతలతో ముచ్చటిస్తూ.. శతాబ్దాల క్రితం చెక్కిన శిల్పాల్లోనూ నేటి ఫ్యాషన్ శైలి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.'ప్రపంచంలో రెడీమేడ్ జమానా నడుస్తోంది. మినీ స్కర్టులను ఆధునికతకు చిహ్నంగా ఎంతోమంది భావిస్తారు. ఓసారి కోణార్క్ కు వెళ్తే.. అక్కడ మినీ స్కర్టులతో కూడిన శతాబ్దాల నాటి విగ్రహాలను చూడొచ్చు. ఇప్పుడు ధరించినట్లుగానే అప్పుడు కూడా శిల్పాల భుజాలపైనా పర్సులు కనిపిస్తాయి. అటువంటి వస్త్రధారణ శైలిపై అప్పట్లో శిల్పాలు చెక్కేవారికీ అవగాహన ఉండేది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఫ్యాషన్ విభాగంలో విజేతగా నిలిచిన జాన్వీ (19) సింగ్ అనే కంటెంట్ క్రియేటర్‌కు అవార్డు ప్రదానం చేసిన అనంతరం ఆమెతో ఈ విషయాలు చెప్పారు.

రాజ్యసభకు సుధామూర్తి

నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శమన్నారు.

మానవ అక్రమ రవాణా గుట్టురట్టు

రష్యాకు రప్పించి.. యుద్ధంలో దించి..

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్ నుంచి యువకులను మోసపూరితంగా రష్యాకు తరలించి.. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధం లోకి దించుతోన్న ఓ మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్ గుట్టు రట్టయ్యింది.రష్యా కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోన్న ఇద్దరు ఏజెంట్లపై కేంద్ర దర్యాప్తు సంస్థ దృష్టి సారించింది. వారిని రాజస్థాన్‌కు చెందిన మొయినుద్దీన్ చిప్పా, క్రిష్టినాలుగా గుర్తించింది. 17 వీసా కన్సల్టెన్సీలు, వాటి యజమానులు, ఏజెంట్ల పేర్లనూ సీబీఐ తన ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఈక్రమంలోనే దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో సోదాలను ముమ్మరం చేసింది."మెరుగైన జీవితం, విద్య, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగావకాశాలు కల్పిస్తామంటూ నిందితులు తమ ఏజెంట్ల ద్వారా భారతీయులను రష్యాకు రప్పించారు. వారి నుంచి పెద్దమొత్తంలో వసూళ్లకు పాల్పడ్డారు. ఫీజుల్లో రాయితీ, వీసా పొడిగింపులు అందిస్తూ.. అనుమానాస్పద ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం కల్పించి విద్యార్థులను మోసగించారు. ఇటువంటి 35 కేసులను గుర్తించాం" అని సీబీఐ తెలిపింది. రష్యాకు చేరుకున్న అనంతరం పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారని, యుద్ధంలో చేరేలా బలవంతం చేశారని పేర్కొంది. ఈ క్రమంలో యుద్ధక్షేత్రంలో కొంతమంది బాధితులు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది.ఈ వ్యవహారంలో దిల్లీ,

తిరువనంతపురం, ముంబయి, చండీగఢ్, మదురై, చెన్నై తదితర 13 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు నిర్వహించింది. ఇప్పటివరకు రూ.50 లక్షలకుపైగా నగదు, ల్యాప్‌టాప్‌లు, ఫోన్లు, సీసీటీవీ ఫుటేజీ వంటి ఎలక్ట్రానిక్ రికార్డులు, ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, తనిఖీలు కొనసాగుతున్నాయని ఓ అధికారి చెప్పారు. విచారణ నిమిత్తం కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్ పలు రాష్ట్రాల్లో విస్తరించి ఉందని, వారంతా వ్యవస్థీకృత పద్ధతిలో పని చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ వ్యవహారాన్ని రష్యా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. బాధితులను వెంటనే భారత్‌కు తిరిగి పంపేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను 'సీబీఐ' ఛేదించిందని పేర్కొంటూ.. మోసానికి పాల్పడిన ఏజెంట్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపినట్లు చెప్పింది. మాస్కో సైన్యంతో ముడిపడిన సహాయక ఉద్యోగాల కోసం ఏజెంట్లు ఇచ్చే తప్పుడు హామీలకు మోసపోవద్దని, ఇది ప్రాణాలకే ప్రమాదకరమని పౌరులను హెచ్చరించింది. యుద్ధక్షేత్రంలోని భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చే విషయానికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది.

బ్యాంకు ఖాతాలపై చర్యల నిలిపివేతకు నో..!

ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు షాక్..

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమ బ్యాంకు ఖాతాలపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ కొట్టివేసింది.అయితే, హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పుపై 10 రోజుల పాటు స్టే విధించాలని హస్తం పార్టీ అభ్యర్థించింది. దాన్ని కూడా ట్రైబ్యునల్ తిరస్కరించింది.2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం.. ఇటీవల రూ.210 కోట్ల పన్ను రికవరీ నిమిత్తం కాంగ్రెస్‌కు చెందిన పలు ప్రధాన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసింది. దీనిపై పార్టీ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించడంతో స్వల్ప ఊరట లభించింది.దీనిపై తదుపరి విచారణ చేపట్టేంతవరకు బ్యాంకు ఖాతాలను యథావిధిగా నిర్వహించుకునేందుకు ట్రైబ్యునల్ అనుమతినిచ్చింది. దీంతో ఆ అకౌంట్లను పునరుద్ధరించారు. అయితే, ఈ వ్యవహారం పెండింగ్‌లో ఉండగానే ఇటీవల ఐటీ అధికారులు తమ బ్యాంకు ఖాతాల నుంచి రూ.65కోట్లు విత్‌డ్రా చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసింది.దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం కాంగ్రెస్ అభ్యర్థనను కొట్టేయడంపై కాంగ్రెస్ ట్రెజరర్ అజయ్ మాకెన్ స్పందించారు. ట్రైబ్యునల్ తీర్పుపై న్యాయపరమైన చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే దీనిపై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని వెల్లడించారు.

జాతీయం అంతర్జాతీయం
జనంసాక్షి

'పార్లమెంటులోనూ కేజ్రీవాల్ ఉంటే'..

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఆప్

దిల్లీ(జనంసాక్షి): మరికొన్ని రోజుల్లో సార్వత్రిక ఎన్నికలకు సైరన్ మోగనుండటంతో ప్రచారంపై పార్టీలన్నీ దృష్టి పెట్టాయి. ఇందులోభాగంగా ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించింది.దిల్లీ డీడీయూ మార్గ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆప్ కన్వీనర్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌లు పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో ఎన్నికల ప్రచార నినాదాన్ని ప్రకటించారు.'ఒక సామాన్యుడికి దిల్లీ అధికారం కట్టబెట్టారు. అందుకే మీరంటే వారికి (భాజపా) ద్వేషం. మొహల్లా క్లినిక్‌లను బుల్డోజర్లతో కూల్చివేశారు. ఇంటింటికీ రేషన్, వైద్య పరీక్షలు, ఔషధాలు పంపిణీ చేసే పథకాలను నిలిపివేశారు. ఆప్ ప్రభుత్వం ప్రారంభించే ప్రతి ప్రాజెక్టును దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అడ్డుకుంటోంది. దిల్లీలో అభివృద్ధిని అడ్డుకునే వారిని గుర్తించి తగినవిధంగా శిక్షించండి. నా కుటుంబంగా భావించే దిల్లీ ప్రజలకు సేవ చేసేందుకు అన్నివిధాలా కృషి చేశా. పార్లమెంటులోనూ కేజ్రీవాల్ ఉంటే.. దిల్లీ మరింత అభివృద్ధి చెందుతుంది అనేది మా నినాదం" అని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ ప్రభుత్వం చేసిన పనుల కరపత్రాలను ఆప్ కార్యకర్తలు పంపిణీ చేస్తారని అన్నారు.పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలను ఆప్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. లోక్‌సభలో ఎంపీల సంఖ్య ఎక్కువగా ఉంటే నిధులను ఆపేందుకు ఎవరూ సాహసం చేయరన్నారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్‌తో కలిసి దిల్లీ, గుజరాత్, హరియాణాలలో పోటీ చేస్తున్నామని.. పంజాబ్‌లో మాత్రం వేర్వేరుగా బరిలో నిలుస్తున్నట్లు చెప్పారు.

అభివృద్ధికి పెద్దపీట వేసిన కెసిఆర్

వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చాం - ఇప్పుడేమో తిరోగమన చర్యలు: వేముల

నిజామాబాద్, మార్చి 08 (జనంసాక్షి) : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరోగమన చర్యలతో తెలంగాణ పురోగతని అడ్డుకుంటున్నారని బాల్ఒండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అభిప్రాయపడ్డారు. కెసిఆర్ గతంలో అన్నిరంగాల్లో ప్రగతని చూపినా, ఆరంగాలను పూర్తిగా విస్మరించి, విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్ కృషి ఫలితంగా పదేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం...అభివృద్ధి, సంక్షేమం వైపు వడివడిగా అడుగులు వేసిందని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయగా, ఇందులో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు పెంచారు. ప్రత్యేకంగా దళితబంధు పథకం, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ, గౌడ, మహిళలకు సంక్షేమ పథకాల కొనసాగింపు వంటివి ప్రజలకు మేలు చేకూర్చాయి. సాగు, సంక్షేమంలో ముందుకు తీసుకుని వెళ్లామని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు ఊరట కలిగించేందుకు ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసిందని అన్నారు. గొల్ల, కురుమలను ఆదుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2017 లో సబ్సిడీ గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. అదేవిదంగా పశు సంవర్ధకశాఖలోని పలు పథకాలు, మత్స్య శాఖకు చెందిన పథకాలకు సైతం నిధుల కేటాయింపు జరిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన, మహిళా, అటవీ విశ్వవిద్యా లయాలతో జిల్లాకు సైతం ప్రయోజనం చేకూరింది. కెసిఆర్ అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత నిచ్చారు. సాగు, తాగునీటి రంగాలకు నిధుల కేటాయింపు పెరిగిందని వేముల అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. అయితే కాళేశ్వరాన్ని ఎండబెట్టి చుక్కనీరు రాకుండా చేయడంతో ఇప్పుడు సాగునీటి, తాగునీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బేగంపేట కాంగ్రెస్ నాయకులు

రామగిరి, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామ రైతాంగ సమస్యలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే పరిష్కరించాల్సిందిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బేగంపేట టౌన్ అధ్యక్షులు కల్వల శంకర్ రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్కి కొమురయ్య చుంచు శంకర్ అంకతి రాజేందర్ బర్పటి కొమురయ్యలు పాల్గొన్నారు.

బేగంపేట సమస్యలు మంత్రి దృష్టికి..

రామగిరి, మార్చి 8, (జనం సాక్షి): బేగంపేట గ్రామ రైతాంగ సమస్యలను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే పరిష్కరించాల్సిందిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారిని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బేగంపేట టౌన్ అధ్యక్షులు కల్వల శంకర్ రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్కి కొమురయ్య చుంచు శంకర్ అంకతి రాజేందర్ బర్పటి కొమురయ్యలు పాల్గొన్నారు.

ఇనుములను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సచివాలయంలో గల మంత్రి ఛాంబర్లో ఇటీవల బహుజన సాహిత్య అకాడమీ వారు ఇచ్చిన జాతీయ సేవారత్న అవార్డు,రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు లో అడ్వకేట్ ప్రాక్టీస్ కొరకు బార్ కౌన్సిల్ ఎన్ రోల్ ప్రతిజ్ఞ చేసి ఇచ్చిన ధృవీకరణ పత్రం పొందిన సందర్భంగా మంథని కి చెందిన ఇనుముల సతీష్ ను రాష్ట్ర ఐ.టి. శాఖా మంత్రి శ్రీధర్ బాబు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

డిజిటల్ ప్రచార రథాల (వ్యాన్)ను ప్రారంభించిన ఎంపీ బండి సంజయ్..

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) : త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాలు డిజిటల్ వ్యాన్ లను శుక్రవారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ప్రాంతంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రచార వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన అభివృద్ధి, సాధించిన ప్రగతి విజయాలు ప్రతి గ్రామానికి, ప్రజలందరికీ తెలియజేయాలనేఉద్దేశంతో డిజిటల్ వ్యాన్లను పార్టీ ఏర్పాటు చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వ పనితీరును , అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి డిజిటల్ వ్యాన్లు తగిన ప్రచారం నిర్వహిస్తాయన్నారు. దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వం పై విశ్వాసంతో ఉన్నారని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ పక్క అని గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీ ఉండాలని దేశ ప్రజలు బలంగా కోరుకుంటున్నారన్నారు. ప్రజా తహిత యాత్రకు అనూహ్య స్పందన లభిస్తుందని ప్రజలంతా బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై మరో మారు కాషాయ జెండా ఎగురుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి, దండు కొమురయ్య, విజయ్ , బల్వీర్ సింగ్, గజే రమేష్, ఎన్నం ప్రకాష్, లడ్డు ముందడ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో కిటకిటలాడిన శైవాలయాలు

నిజామాబాద్, మార్చి 08 (జనంసాక్షి) : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా మహా శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. శివాలయాల్లో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులతో శైవ క్షేత్రాలు కిక్కిరిశాయి. నీలకంటేశ్వరాలయం, శంభుని గుడి, భిక్కనూరు సిద్ధిరామేశ్వర ఆలయం, నందిపేట్ పలుగుగుట్ట, బోధన్ చక్రేశ్వర శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. రాష్ట్ర ప్రజలకు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. శివలింగానికి దండం పెట్టిన ఫోటోను కవిత షేర్ చేశారు. జిల్లాలోశివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిట లాడాయి. అన్ని ఆలయాల్లో శివనామస్మరణ మార్మోగిపోతోంది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, శివలింగాలకు అభిషేకం చేస్తున్నారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఆలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

వ్యవసాయ భూమిని కబ్జాకు యత్నిస్తున్నారు..

- మున్నురుకాపు కుటుంబానికి కుల బహిష్కరణ..
- సరైన న్యాయం చేయాలంటూ ఆర్డీఓ కి వినతి..

ఆర్మూర్, మార్చి 8 (జనంసాక్షి): గత నాలుగు తరాలుగా, వారసత్వంగా వస్తున్న వ్యవసాయ సాగు భూమిని కబ్జాకు యత్నిస్తూ మాపై దాడులకు పాల్పడుతున్నారని ఆలూరు మండల కేంద్రానికి చెందిన ఇస్సాపల్లి సుమలత ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ కి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నం. 679/1, 678, 672/2, 677 లో సుమారు విస్తీర్ణము నాలుగు ఎకరాల మూడు గుంటల వ్యవసాయ భూమి ఉందని వారు చెప్పారు. ఇట్టి భూమి విషయంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు మమ్మల్ని పిలిపించి మగ్గిడి గంగారెడ్డి అనే వ్యక్తికి సర్వే నంబర్ లోని భూమిని ఇవ్వాలని మాపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని వారన్నారు. మగ్గిడి గంగారెడ్డికి వ్యవసాయ భూమి ఇవ్వనందుకు మా మున్నూరు కాపు కులస్తులే మమ్మల్ని కుల బహిష్కరణ చేశారని వారు ఆరోపించారు.భూ వివాదం కోర్టు కేసులో ఉండగా ఆలూరు గంగారెడ్డి భార్య గడ్డం యశోద, వారి కూతురు విజయ భారతి ఒకే ఎకరం మూడు గంటల భూమి ఇవ్వాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని వారు తెలిపారు.ప్రజల సమస్యలు తీర్చి ప్రజలకు న్యాయం చేయాల్సిన వారే ఒక ఎకరం మూడు గంటల భూమిని కబ్జాకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. మాకు కుల బహిష్కరణ చేసిన పైన తెల్పిన సభ్యులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

డంప్ యార్డ్‌ను ఎత్తివేయిస్తా..

రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద షెడ్ వేయిస్తా.. ఎంపీ బండి సంజయ్ హామీ..

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) : కరీంనగర్ లోని బైపాస్ రోడ్డు సమీపంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంవద్దనున్న డంప్ యార్డ్ ను ఇరత ప్రాంతాలకు తరలించేందుకు క్రుషి చేస్తానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ కుమార్ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ డంప్ యార్డ్ ను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందించింది. ఈ ఆలయానికి నిత్యం గౌడ కులస్తులు అత్యధికంగా వస్తుంటారని, డంప్ యార్డ్ ఉండటంతో దుర్వాసన వెలువడుతోందని భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు కూడా తలెత్తుతున్నాయని వాపో యారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ త్వరలోనే డంప్ యార్డ్ ను తరలించేం దుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని దేవాలయ కమిటీ కోరడంతో ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ గౌడ పెద్దలు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ దేవిని దర్శించుకున్న ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనం సాక్షి) : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం రోజు కరీంనగర్ బైపాస్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి (తల్లి) దేవాలయమును సందర్శించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్. వారు అమ్మవారికి మొక్కులు చెల్లించి దేవాలయం పరిసరాలను పరిశీలించి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేవాలయం అభివృద్ధి కొరకు ప్రస్తుతం 10 లక్షలు , తదుపరి అభివృద్ధి కార్యక్రమాల కొరకు మరో 30 లక్షలు ఇస్తానని ప్రకటించారు. కరీంనగర్ పట్టణంలో ఉన్న అతి పురాతనమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి దేవాలయం. ఈ ఆలయం కు పట్టణంతో సహా వివిధ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు అమ్మవారి ఆశీస్సులతో ఇక్కడికి వస్తుంటారని ఈ దేవాలయం ను అనుకోని ఉన్న డంప్ యార్డ్ లోని వ్యర్థ పదార్థాల వలన విషవాయువులు వెలవడంవల్ల, దుర్గంధమైన దుర్వాసనతో వెలువడు గాలులతో ఇక్కడి పరిసరాలు కలుషితం అవుతూ, భక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ అప్పుడప్పుడు వనభోజనాలు జరుగుతుంటాయని ఆ విష వాయువు గాలుల వలన భక్తులకు అసౌకర్యం కలగడం జరుగుతుందని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం పక్కన ఉన్న డంపు యార్డును వెంటనే తొలగించాలని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ఇంచార్జీ కోడూరి మహేందర్ గౌడ్ , గౌడ కుల భాందవులతో కలిసి పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సంధ్భంగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి గౌడ కుల భాందవులందరు సన్మానం చేసి అమ్మ వారి ప్రతిమ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ గౌడకుల పెద్దలు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెనే హాస్పిటల్ లో ఘనంగా ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనంసాక్షి) : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని రెనే హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి మేకల అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రతి మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. నేటి సమాజంలో వివాహ వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని యుక్తవయస్సులో ఎటువంటి ఆకర్షణలకు గురి కాకుండా సరైన జీవన మార్గాన్ని అనుసరించడం ఎంతో అవసరమని చట్టాలను గౌరవిస్తూ వాటిని దుర్వినియోగం చేయకూడదని సూచించారు. నేడు వివాహం జరిగిన అతి తక్కువ సమయంలోనే ఎన్నో జంటలు విడాకులు తీసుకుంటున్నారని ఇది సరైన జీవన విధానం కాదని ఆమె అన్నారు. ప్రతి మహిళా తన జీవితంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, చిన్నతనం నుండే అన్ని విషయాల పట్ల అవగాహన ఉండేలా పిల్లలను పెంచాలని సూచించారు. ప్రతి మహిళా తన ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని అన్నారు. రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ... వైద్యరంగంలో మహిళల పాత్ర ఎంతో ఉందని వారు లేకుండా వైద్య రంగం లేదని రోగుల సేవల విషయంలో నర్సింగ్ స్టాఫ్ చేసే సేవలను కొనియాడారు. రెనే హాస్పిటల్ లో పూర్తిస్థాయి స్నేహపూరిత వాతావరణంతో కూడుకుని ఉంటుందని స్త్రీలకు ప్రత్యేక గౌరవం ఇవ్వడం జరుగుతుందని వారికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా హాస్పిటల్ చైర్మన్ గా తను ఎప్పుడు అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ... ప్రతి మహిళా తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్త్రీ లేనిదే సమాజంలో పరిపూర్ణత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డా.హరిత పారుపెల్లి, డా.జె.రజిత, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఇన్ఫర్టిలిటి వైద్యులు డా.రజనీ ప్రియదర్శిని ని, హాస్పిటల్ ప్రతి విభాగానికి చెందిన మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, డా.నిఖిల్ లక్ష్మణ్, సీనియర్ లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూధన్ రెడ్డి, హాస్పిటల్ జనరల్ మేనేజర్ అరవింద్ రావు లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ లబ్ది పొందాలన్న కుట్రతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకోం

- ఇరుకుల్ల గ్రామంలో పథకం ప్రకారం కేటిఆర్ డ్రామా..
- ప్రతి సంవత్సరంలాగే వేసవిలో నీటికొరత ఉంది, ఎమ్మెల్యే, మేయర్ దాన్ని వాడుకోవాలని చూస్తున్నారు.
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..

కరీంనగర్ బ్యూరో, మార్చి 08 (జనం సాక్షి) : పథకం ప్రకారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసి రైతు సెల్ ఫోన్ లో విద్యుత్తు అధికారులు రాత్రి మాత్రమే త్రీ ఫేస్ కరెంట్ ఇస్తామని మెసేజ్ పెట్టిండ్రనీ చెప్పి చూపించలేక పోయిన ఎమ్మెల్యే కేటిఆర్ డ్రామాలు మానుకోవాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. అదే ఇరుకుల్ల గ్రామ రైతులు గత సంవత్సరం అకాల వర్షాలకు పంట నష్ట పోతే పంట నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని వీళ్ళు మొసలి కన్నీరు కార్చడం సిగ్గు చేటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. రైతులకు కోతలు లేకుండా విద్యుత్తు సరఫరా ఇస్తున్నామని విద్యుత్తు అధికారులు స్పష్టంగా చెబుతున్నారని అన్నారు. నగరంలో ప్రతి సంవత్సరం లాగే వేసవిలో కొంత నీటి ఎద్దడి ఉందని దాన్ని కూడా పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎమ్మెల్యే గంగులకమలాకర్, మేయర్ సునీల్ రావు బాధ్యతా రహితంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి ఎద్దడి వచ్చిందని తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నో సార్లు వీరి అసమర్థత పై ధర్నాలు చేస్తే స్పందించని వారు దయ్యాలు వేదాలు మాట్లాడినట్టు ఉందని ఎద్దేవా చేశారు. మానేర్ డ్యాం లోనీటి నిల్వ కొంత తక్కువ ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ అఖిల్, షేక్ షేహెన్షా, మహమ్మద్ భారీ, కీర్తి కుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి, అష్రాఫ్, బషీర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు

వీణవంక మార్చి 8 (జనంసాక్షి): వీణవంక మండల కేంద్రంలో ఉమామహేశ్వర దేవస్థానంలోఅంగరంగ వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు.శివాలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్ ఒడితల ప్రణవ్ బాబు కు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం చేసుకుని.భక్తులను పలకరించారు.శివాలయ ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో మహాదేవునికి కుటుంబ సమేతంగా గోత్ర నామాలు చెప్తూ సంకల్పం చెప్తూ పాలు,నీళ్లతో అభిషేకం అర్చన పూజాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు బ్రాహ్మణ ఆశీర్వాదం చెప్తూ.తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నర్సింగాపూర్ శివాలయం.ఘన్ముకుల శివాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి.ఎండి సాయి హుస్సేన్.గంగాడి రాజిరెడ్డి. పంజాల సతీష్.మాదాసి సునీల్.నల్ల కొండల్ రెడ్డి.నల్ల కొండల్ రెడ్డి.కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

వీణవంక మార్చి 8 (జనంసాక్షి) వీణవంక మండల కేంద్రంలో ఉమామహేశ్వర దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు.శివాలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీధర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి స్వాగతం పలుకారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం చేసుకున్నారు.శివాలయ ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో శివాలయంలో శివునికి పాలు.నీళ్లతో అభిషేకం అర్చన పూజాలు నిర్వహించారు.ఆలయ అర్చకుడు బ్రాహ్మణ ఆశీర్వాదం చెప్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. మండలంలోని నర్సింగాపూర్. చల్లూర్ ఘన్ముకుల గ్రామాల్లో పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి.జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ చల్లూర్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు.ఎంపీపీ లత శ్రీనివాస్, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య, నాయకులు భానుచందర్ తోపాటు తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారత్‌దే ఆధిపత్యం

తొలి ఇన్నింగ్స్‌లో 218 పరుగులకు ఆలౌట్ అయిన ఇంగ్లండ్

- రెండో రోజు ఆట చివరికి 8 వికెట్లకు 473 రన్స్ చేసిన భారత్

ధర్మశాల వేదికగా జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో తొలి రెండు రోజుల్లో టీమిండియా ఆధిపత్యం ప్రదర్శించింది. ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 218 పరుగులకు ఆలౌట్ చేసిన రోహిత్ సేన.. తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యాన్ని సాధించే దిశగా కొనసాగుతోంది.భారత కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ సెంచరీలు చేశారు. ఇక రెండో రోజు ఆట ముగిసే సరికి భారత జట్టు ఆధిక్యం 250 పరుగులు దాటింది. కాగా.. భారత్ 255 పరుగుల ఆధిక్యంలో ఉంది. క్రీజులో కుల్దీప్ యాదవ్ (27), జస్ప్రీత్ బుమ్రా (19) పరుగులతో ఉన్నారు. ఓవర్ నైట్ స్కోరు 135/1తో రెండో రోజు ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడింది. టీమిండియా ఇన్నింగ్స్ లో రోహిత్ శర్మ (103), శుభ్‌మన్ గిల్(110) సెంచరీలతో చెలరేగారు. మరోవైపు.. వీరికి తోడు మిడిలార్డర్ లో దేవ్ దత్ పడిక్కల్ (65), సర్ఫరాజ్ ఖాన్ (56) పరుగులు చేయడంతో ఇండియా భారీ స్కోరు చేసింది. టీమిండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (15), ధృవ్ జురెల్ (15), అశ్విన్ డకౌట్ అయ్యారు. ఇక.. ఇంగ్లండ్ బౌలర్లలో ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. టామ్ హార్ట్లీ 2 వికెట్లు తీశాడు. అండర్సన్, స్టోక్స్ కు తలో వికెట్ దక్కింది. ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్ ప్రధాన పేసర్ ఆండర్సన్ టెస్టుల్లో 700 వికెట్ల మైలురాయికి ఒక వికెట్ దూరంలో ఉన్నాడు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఇంగ్లండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 57.4 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. భారత్ స్పిన్ బౌలర్ల దాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు చేతులెత్తేశారు. కుల్దీప్ యాదవ్, అశ్విన్ చెలరేగడంతో ఇంగ్లండ్ 218 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 5, అశ్విన్ 4 పడగొట్టారు. ఇదిలా ఉంటే.. భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ జానీ బెయిర్‌స్టోకు ఇది 100వ టెస్టు మ్యాచ్ కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన కెప్టెన్ రోహిత్ శర్మకు టెస్టు క్రికెట్‌లో ఇది 12వ సెంచరీగా నిలిచింది.మొత్తంగా రోహిత్ వన్డేల్లో 31 సెంచరీలు, టీ20ల్లో 5 సెంచరీలు సాధించాడు. ఈ టెస్టు సెంచరీతో రోహిత్ శర్మ పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్‌ను అధిగమించి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో స్టీవ్ స్మిత్ రికార్డును సమం చేశాడు.తొలి ఇన్నింగ్స్‌లో 54 బంతులు ఎదుర్కొన్న రోహిత్ శర్మ 3 సిక్సర్లు, 13 ఫోర్ల సాయంతో సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌లో రోహిత్‌కి ఇది రెండో సెంచరీ. గతంలో విశాఖపట్నంలోనూ రోహిత్ సెంచరీ సాధించాడు. అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో రోహిత్‌కి ఇది తొమ్మిదో సెంచరీ.నాలుగో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా ఆటగాడు స్టీవ్ స్మిత్ ఇప్పటివరకు 9 సెంచరీలు సాధించాడు. ప్రస్తుతం 9వ సెంచరీ నమోదు చేసిన రోహిత్.. స్మిత్ రికార్డును సమం చేశాడు. స్టీవ్ స్మిత్ 45 మ్యాచ్‌ల్లో 9 సెంచరీలు చేయగా, రోహిత్ 32 మ్యాచ్‌ల్లో 9 సెంచరీలు సాధించాడు. పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజం 29 మ్యాచ్‌ల్లో 8 సెంచరీలు సాధించగా, ఇప్పుడు బాబర్ రికార్డును రోహిత్ బద్దలు కొట్టాడు. ఇది మాత్రమే కాదు, అంతర్జాతీయ క్రికెట్‌లో ఓపెనర్‌గా అత్యధిక సెంచరీలు సాధించిన వెస్టిండీస్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్‌ను రోహిత్ శర్మ అధిగమించాడు. క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా క్రిస్ గేల్ 42 సెంచరీలు సాధించగా, రోహిత్ శర్మ 43 సెంచరీలతో ఉన్నాడు.ఈ విషయంలో రోహిత్ కంటే ఇద్దరు బ్యాట్స్‌మెన్ ముందున్నారు. వారిలో ఆస్ట్రేలియాకు చెందిన డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్ ఒకరు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఓపెనర్‌గా వార్నర్ 49 సెంచరీలతో నంబర్ వన్ స్థానంలో ఉండగా, సచిన్ టెండూల్కర్ 45 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు...

ఆకాశ్ దీప్..

బుమ్రాకు రెస్ట్ ఇవ్వడంతో రాంచీ టెస్టులో బెంగాల్ పేసర్ ఆకాశ్ దీప్‌కు అవకాశం దక్కింది. ఆడిన తొలి టెస్టులోనే ఆకాశ్.. రాంచీ టెస్టు తొలి సెషన్‌లో ఇంగ్లండ్ బ్యాటింగ్ వెన్ను విరిచాడు. ఫస్ట్ సెషన్‌లోనే మూడు కీలక వికెట్లు తీసి రాణించాడు. ధర్మశాలలో అతడిని పక్కనబెట్టినా టీమిండియాకు మరో పేసర్ దొరికినట్టేనన్న ప్రశంసలు అతడికి దక్కాయి.

చెత్త రికార్డు మూటగట్టుకున్న అశ్విన్

అంతర్జాతీయ కెరీర్‌లో వందో టెస్టు అంటే ఎవరికైనా ప్రత్యేకమే. ఈ మ్యాచ్‌లో తమ ఆట మరింత ప్రత్యేకంగా ఉండాలని ఏ క్రికెట్ అయినా కోరుకుంటాడు. కానీ భారత సీనియర్ స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ మాత్రం వందో టెస్టులో బ్యాటింగ్ చేస్తూ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో భాగంగా తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసిన అష్ అన్న.. బ్యాటింగ్‌లో మాత్రం డకౌట్ అయ్యాడు. తద్వారా ఓ చెత్త రికార్డును మూటగట్టుకోవాల్సి వచ్చింది.

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా రెండో రోజు ఆటలో.. అశ్విన్ ఐదు బంతులాడి ఒక్క పరుగు కూడా చేయకుండానే పెవిలియన్ చేరాడు. టామ్ హార్ట్లీ బౌలింగ్‌లో అశ్విన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. వందో టెస్టులో డకౌట్ అయిన ఆటగాళ్లలో అశ్విన్ మూడో ఆటగాడు కాగా అంతర్జాతీయ స్థాయిలో 8వ ప్లేయర్. ఇంటర్నేషనల్ లెవల్‌లో వందో టెస్టు ఆడుతూ సున్నా పరుగులకే ఔట్ అయినవారిలో భారత్ నుంచి ఇన్నాళ్లూ దిలీప్ వెంగ్‌సర్కార్, ఛతేశ్వర్ పుజారాలు ఉండగా తాజాగా ఆ జాబితాలో అశ్విన్ చేరాడు.

రోహిత్, గిల్ శతక జోరు..

మెరిసిన పడిక్కల్, సర్ఫరాజ్..

ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. తొలి రోజు ఆటలో బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించిన టీమిండియా.. రెండోరోజూ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. భారత సారథి రోహిత్ శర్మ (162 బంతుల్లో 103, 13 ఫోర్లు, 3 సిక్సర్లు)కు తోడు శుభ్‌మన్ గిల్ (150 బంతుల్లో 110, 12 ఫోర్లు, 5 సిక్సర్లు) శతకాలతో మెరిశారు. వీళ్లతో పాటు తొలి టెస్టు ఆడుతున్న దేవ్‌దత్ పడిక్కల్ (103 బంతుల్లో 65, 10 ఫోర్లు, 1 సిక్సర్), సర్ఫరాజ్ ఖాన్ (60 బంతుల్లో 56, 8 ఫోర్లు, 1 సిక్స్) లు అర్ధ సెంచరీలతో రాణించడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 8 వికెట్లు కోల్పోయి 473 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 218 పరుగులకే కట్టడి చేసిన భారత్.. ఇప్పటికే 255 పరుగుల భారీ ఆధిక్యాన్ని దక్కించుకుంది.

రెండో రోజు ఓవర్ నైట్ స్కోరు 135-1తో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ నిన్నటి జోరును కొనసాగించింది. లంచ్ లోపే రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌లు సెంచరీలు పూర్తిచేసుకున్నారు. శతకాలు చేశాక ఈ ఇద్దరూ పెవిలియన్‌కు చేరారు. రోహిత్‌ను స్టోక్స్ ఔట్ చేయగా గిల్‌ను అండర్సన్ బౌల్డ్ చేశాడు. రెండో వికెట్‌కు ఈ ఇద్దరూ 171 పరుగులు జోడించడం విశేషం.

అనంతరం దేవ్‌దత్ పడిక్కల్ - సర్ఫరాజ్ ఖాన్‌లు భారత స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 97 పరుగులు జతచేశారు. అర్ధ సెంచరీ చేశాక సర్ఫరాజ్ ఖాన్‌ను బషీర్ ఔట్ చేయగా పడిక్కల్ కూడా అతడి బౌలింగ్‌లోనే బౌల్డ్ అయ్యాడు. టాప్ - 5 బ్యాటర్లు అర్ధ సెంచరీలు చేసినా ఆ తర్వాత భారత బ్యాటింగ్ ఆర్డర్ తడబడింది. రవీంద్ర జడేజా (15), ధృవ్ జురెల్ (15), అశ్విన్ (0)లు విఫలమయ్యారు. కానీ 9, 10 స్థానాల్లో వచ్చిన కుల్‌దీప్ యాదవ్ (55 బంతుల్లో 27 నాటౌట్, 2 ఫోర్లు), జస్ప్రిత్ బుమ్రా (55 బంతుల్లో 19 నాటౌట్, 2 ఫోర్లు) 9 వికెట్‌కు అజేయంగా 45 పరుగులు జోడించి ఇంగ్లండ్‌కు విసుగు తెప్పిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఇప్పటికే సుమారు 20 ఓవర్లు ఆడటం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో బషీర్ నాలుగు వికెట్లు తీయగా టామ్ హార్ట్లీ రెండు వికెట్లు పడగొట్టాడు.

ఆకట్టుకున్న దేవదత్ పడిక్కల్

రజత్ పాటిదార్‌కు బదులుగా టీమ్‌ఇండియాలో ఆడే అవకాశం దక్కించుకున్న మరో యంగ్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్.. ధర్మశాల టెస్టు రెండో రోజు తొలి అర్ధ సెంచరీ సాధించి ఆకట్టుకున్నాడు. కేవలం 83 బంతుల్లోనే అర్ధ సెంచరీకి చేరుకున్న పడిక్కల్ 8 అద్భుతమైన ఫోర్లు, ఒక సిక్సర్ కూడా బాదాడు. సర్ఫరాజ్ ఖాన్ తో కలిసి పడిక్కల్ కూడా సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సెంచరీలతో చెలరేగిన రోహిత్, గిల్ ల వికెట్లను వరుసగా కోల్పోయి కష్టాల్లో పడిన భారత జట్టును పడిక్కల్, సర్ఫరాజ్ ఖాన్ లు తలా హాఫ్ సెంచరీలతో భారత జట్టును మళ్లీ గాడిలో పెట్టేందుకు సహకరించారు. చివరగా, రెండో రోజు ఆటలో మూడో సెషన్‌లో షోయబ్ బషీర్ బాదిన పడిక్కల్ తన ఇన్నింగ్స్‌లో 103 బంతులు ఎదుర్కొని 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 65 పరుగులు చేశాడు. నిజానికి, ఇంగ్లండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ అవుట్ అయిన తర్వాత రజత్ పాటిదార్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఈ సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలిచింది. ఆపై టీమ్ ఇండియా వరుసగా 3 మ్యాచ్‌లను గెలుచుకుని అద్భుతంగా పునరాగమనం చేసింది. ఇప్పుడు భారత జట్టు మరో విజయం దిశగా దూసుకుపోతోంది. ధర్మశాల టెస్టులోనూ భారత్ విజయం ఖాయంగా కనిపిస్తోంది.

న్యూజిలాండ్ విజయాలలో కేన్ విలియమ్సన్, టిమ్ సౌథీల కీలక పాత్ర

సీనియర్స్ ప్లేయర్స్ కేన్ విలియమ్సన్, టిమ్ సౌథీలు ఇప్పటికీ న్యూజిలాండ్ విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. విలియమ్సన్ పరుగుల వరద పాటిస్తుంటే.. సౌథీ వికెట్స్ పడగొడుతున్నాడు. అండర్19 ప్రపంచకప్ కలిసి ఆడిన ఈ ఇద్దరు.. అంతర్జాతీయ 100 టెస్ట్ మ్యాచ్ కూడా కలిసే ఆడారు. క్రైస్ట్‌చర్చ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ విలియమ్సన్, సౌథీలకు కెరీర్‌కి 100వ టెస్ట్ మ్యాచ్. 100 టెస్ట్ మ్యాచ్‌ల మైలురాయిని చేరుకున్న 5, 6వ న్యూజిలాండ్ ఆటగాళ్లుగా వీరు నిలిచారు. కేన్ విలియమ్సన్, టిమ్ సౌథీలు 2008లో జరిగిన ఐసీసీ పురుషుల అండర్19 ప్రపంచకప్‌లో ఆడారు. అండర్19 ప్రపంచకప్‌కు కొన్ని వారాల ముందు టీ20 ఫార్మాట్‌లో సౌథీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. సంవత్సరం లోపే టెస్ట్ అరంగేట్రం కూడా చేశాడు. అయితే విలియమ్సన్ తన టెస్ట్ అరంగేట్రం చేయడానికి రెండేళ్లు వేచి చూడాలి

కన్నప్ప నుంచి ఫస్ట్ లుక్ విడుదల

మంచు విష్ణు ప్రధానపాత్రలో నటిస్తోన్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప' రూపుదిద్దుకొంటోంది. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి చిత్ర బృందం సర్‌ప్రైజ్ ఇచ్చింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 'కన్నప్ప' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఇందులో మంచు విష్ణు కన్నప్పగా కనిపించి అలరించారు. భారీ బ్జడెట్, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో సీనియర్ నటుడు మోహన్‌బాబు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్-నయనతారలు శివపార్వతులు గా కనిపించనున్నారని టాక్ వినిపిస్తుండగా, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు.

లంబసింగి నుంచి పాటవిడుదల

భరత్‌రాజ్ కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'లంబసింగి' .. ఎ ప్యూర్ లవ్‌స్టోరీ... అనేది ఉప శీర్షిక. నవీన్ గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. 'బిగ్ బాస్' ఫేమ్ దివి కథానాయికగా నటిస్తున్నారు. ఆనంద్.టి నిర్మిస్తున్నారు. దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కురసాల సమర్పకులు. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఇందులోని 'వయ్యారి గోదారి నువ్వే... నా దారికొచ్చి చేరావులే...' అంటూ సాగే పాటని విడుదల చేసింది చిత్రబృందం. ఈ పాటకి కాసర్ల శ్యామ్ సాహిత్యం సమకూర్చగా, జావేద్ అలీ ఆలపించారు. ఆర్.ఆర్. ధ్రువన్ స్వరకర్త. ఈ మెలోడీ పాటకు సంగీత ప్రియుల నుంచి మంచి స్పందన వస్తోంది.



గ్యాంగ్ ఆఫ్ గోదావరి పోస్టర్ విడుదల

టాలీవుడ్ నటుడు విశ్వక్‌సేన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే విశ్వక్ నటించిన గామి చిత్రం ప్రేక్షకుల ముందుకురాగా మరో సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఈ సినిమాకు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. అంజలి, డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇక మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అంజలి కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తుంది. ఇక ఈ సినిమాను మొదట మార్చి 8న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వల్ల ఈ సినిమా వాయిదా పడుతూ వస్తుంది. ఇక త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

నాగసాధువులా తమన్నా

ఓటీటీ చిత్రం 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ అయిన 'ఓదెల 2'చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి.. ఒక దండము, మరో చేతిలో ఢమరుకం, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతం అనేలా తమన్నా దర్శనమిస్తోంది. కాశీ ఘాట్‌లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. తమన్నా విషయంలో ఇది అన్ బిలివబుల్ మేకోవర్ అనే చెప్పుకోవాలి. ఈ ఏజ్ హీరోయిన్లలో ఏ హీరోయిన్ కూడా ఇలా కనిపించింది లేదు. ఈ ఫస్ట్‌లుక్ అందరినీ ఆకట్టుకుంటూ.. శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్ అనేలా ఉంది. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలతో ఈ సినిమా రూపుదిద్దు కుంటోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. సినిమాలో టాప్ క్లాస్ ఉండబోతున్నాయని, 'ఓదెల 2' కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేయబోతున్నారని మేకర్స్ తెలుపుతున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే ఈ సినిమా నేషనల్ వైడ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలియజేశారు. కాగా.. సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పని చేస్తుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

వైవిధ్యంగా గామి మూవీ

కథాకథనం కోసం దర్శకుడి ఆరాటం

విశ్వక్ సేన్ వైవిధ్యం వున్న పాత్రలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు. అలాంటి వైవిధ్యమున్న సినిమా 'గామి' అని విశ్వక్, చిత్ర నిర్వాహకులు చెబుతూ వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రచారాలు కూడా విరివిగా చేశారు, ప్రచార చిత్రాలు చాలా ఆసక్తికరంగా కూడా వున్నాయి. ఈ సినిమా పూర్తి చేయడానికి సుమారు ఐదేళ్లు పట్టింది. ఈ సినిమాతో విద్యాధర కాగిత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా కోసమని ఎక్కడో హిమాలయాల్లో మంచు బాగా కురిసే ప్రాంతాల్లో షూటింగ్ చేయడం, కొన్నిసార్లు ప్రత్యేకమైన ఋతువులకోసం ఎదురుచూడటం వంటివి చేయడంతో సినిమా పూర్తి చేయడానికి చాలా కాలం పట్టిందని చెబుతున్నారు. ఇందులో విశ్వక్ సేన్ అఘోరా పాత్రలో కనపడనున్నారని ప్రచారాల్లో చెప్పారు. చాందిని చౌదరి కథానాయికగా నటించింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని థియేటర్లలోకి వచ్చింది. శంకర్ (విశ్వక్ సేన్) ఒక అఘోర, అతనికి మానవ స్పర్శ, అంటే ఇంకొక మానవుడిని ఎవర్ని ముట్టుకున్నా అతనికి అదొక రకమైన వ్యాధి వచ్చి చనిపోతాడు. శంకర్‌కి ఉన్న ఈ వ్యాధికి మందు హిమాలయాల్లోని త్రివేణి సంగమం దగ్గర ఉండే ఒక మొక్కలో ఆ ఔషధం ఉంటుందని, ఆ ఔషధం తీసుకుంటే శంకర్ వ్యాధి నయమవుతుందని స్వామీజీ చెప్తాడు. ఈ మొక్క కూడా 35 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని.. ఆ సమయంలోనే ఆ మొక్కని తీసుకురావాలని చెప్తాడు. జాహ్నవి (చాందిని చౌదరి) ఒక డాక్టర్, రీసర్చ్ కోసం అదే ఔషధం కోసం ప్రయత్నం చేస్తుంది. శంకర్‌ని ఆ హిమాలయాలకి తీసుకువెళతానంటుంది. మరోవైపు దక్షిణ భారతదేశంలో ఒక గ్రామంలో దుర్గ అనే దేవదాసి తన కుమార్తె ఉమతో ఉంటుంది. ఆమెకు దేవదాసి నుండి తప్పించేస్తారు, కుమార్తెని దేవదాసిగా చేయాలని చూస్తారు. ఇంకోవైపు ఒక లేబరేటరీలో మనుషుల మీద వివిధ రకాలైన భయంకరమైన పరీక్షలు చేస్తూ ఉంటారు,.

కామెడీ టైమింగే నన్ను ఆకట్టుకుంది

భర్త జాకీ భగ్నానీపై రకుల్ ప్రీత్ కామెంట్

వివాహమైన తర్వాత తొలిసారి తన భర్త జాకీ భగ్నానీ గురించి మాట్లాడారు నటి రకుల్ ప్రీత్ సింగ్ . అస్సాం వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జాకీ తనకు సెన్స్ ఆఫ్ హ్యూమర్ చాలా ఎక్కువని చెప్పగా, పక్కనే ఉన్న రకుల్ అది నిజమేనన్నారు. ఆయన్ని పొగడ్తలతో ముంచెత్తారు. 'జాకీ మంచి మనసు, హాస్య చతురత కలిగిన వ్యక్తి. అతడిలోని కామెడీ టైమింగే తొలుత నన్ను ఆకర్షించింది. తను ఎప్పుడూ సరదాగా ఉంటాడు. చుట్టూ ఉన్నవాళ్లు సంతోషంగా ఉండేలా చూస్తాడు' అని ఆమె అన్నారు. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ హిందీ పరిశ్రమలో ఇటీవల దశాబ్దకాలం పూర్తి చేసుకున్నారు. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో కామన్ ఫ్రెండ్స్ వల్ల బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. గత మూడేళ్ల నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఫిబ్రవరి 21న వీరి పెళ్లి జరిగింది. గోవాలోని ఓ ప్రముఖ రిసార్ట్స్‌లో జరిగిన వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. వివాహం అనంతరం ఇటీవల అస్సాం టూర్‌కు వెళ్లారు. అక్కడి ప్రముఖ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అస్సాం స్టేట్ ఫిల్మ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
09 మార్చి 2024

ఎన్డీఎస్ నివేదిక, నిపుణుల సూచనల ఆధారంగానే

కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్ణయం

- రెండు రోజుల్లో మహిళలకు శుభవార్త
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- మంథని బిక్షేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

మంథని, మార్చి 8 (జనంసాక్షి) : నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ అథారిటీ, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన నిపుణుల సూచనల ప్రకారం కాళేశ్వరం పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథనిలో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు పలుకార్యక్రమాల్లో పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బిక్షేశ్వరాలయంలో పూజలు చేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పుణ్య స్నానాల కోసం వచ్చిన భక్తులకు అల్పాహారం అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే భక్తులకు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీరాం భట్ల సంతోషి- శ్రీనివాస్ దంపతులు నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాళేశ్వరం పై ప్రభుత్వం స్పష్టతతో ఉందన్నారు. నిపుణుల నివేదిక ల మేరకు నిర్ణయం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి, భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇది వరకే స్పష్టం చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాంకేతిక నిపుణుల సలహాలను తీసుకోకపోవడం వల్ల రూ. లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు ఈ దుస్థితికి చేరిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీధర్ బాబు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని మహిళల ఉపాధి, సాధికారత కు సంబంధించిన రెండు మూడు రోజుల్లో శుభవార్త వెల్లడించనున్నట్లు శ్రీధర్ బాబు తెలిపారు. మంథని ఆర్టీసీ డిపో ను సందర్శించిన శ్రీధర్ బాబు అక్కడ నెలకొన్ని సమస్యలు తెలుసుకున్నారు. బస్సుల కొరత తీర్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

అఫ్జల్ హసన్ బ(ది)లీ చెల్లదు

- ఆకాశరామన్న ఉత్తరాలను పరిగణిస్తారా..?
- ప్రాథమిక విచారణ లేకుండానే ఇలాంటి చర్యలు చేపట్టడం తగదు
- హైకోర్టు ఆగ్రహం.. బదిలీపై స్టే

మంత్రి శ్రీనివాస్‌రెడ్డితో అఫ్జల్ హాసన్ (ఫైల్ ఫొటో)

ఖమ్మం, మార్చి 8 (జనంసాక్షి) : టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ కు హైకోర్టు భారీ ఊరట కల్పించింది. ఇటీవల ప్రభుత్వం అఫ్జల్ హసన్ ను ఖమ్మం జిల్లా నుండి ములుగు జిల్లాకు డిప్యూటేషన్ పై బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీని సవాల్ చేస్తూ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ హైకోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ నిర్వహించిన న్యాయమూర్తులు బదిలీని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆకాశ రామన్న ఉత్తరాలను పరిగణనలోకి తీసుకోకుండా, ప్రాథమిక విచారణ లేకుండానే ఇలాంటి చర్యలు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అఫ్జల్ స్థానాన్ని యథావిధిగా కొనసాగించాలని బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులను ఆదేశించింది.

ఏమిటి వివాదం..?

టీఎన్జీవోస్ లో వివాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగులు వర్గపోరుతో రోడ్డున పడుతున్నారు. ప్రస్తుతం ప్రస్తుతం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న అఫ్జల్ హసన్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ పోస్టులో కొనసాగకుండా చూడాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గెజిటెడ్ యూనియన్ లో కీలకంగా ఉన్న ఏలూరు శ్రీనివాసరావు సహాయంతో అఫ్జల్ వ్యతిరేకవర్గం జిల్లా కార్యాలయానికి తాళం వేశారు. ఇంకా ఆ వివాదం సర్దుమణగలేదు. దీనిపై గతంలో యూనియన్ బాధ్యతలు చేపట్టిన విశ్రాంత పెద్దమనిషి ఆరోగ్యకరమైన సూచనలు చేసినప్పటికీ వ్యతిరేకవర్గం దానిని పెడచెవిన పెట్టింది. ఖమ్మం జిల్లాలో టీఎన్జీవో యూనియన్ లో జరుగుతున్న పరిణామాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆ సంఘం పరువు బజారుకీడ్చాయి. దీనిపై ఇరువర్గాలను సమన్వయపరిచి ఇద్దరికీ సర్ది చెప్పి వివాదానికి ముగింపు పలకాల్సిన కొంతమంది ప్రభుత్వ పెద్దలు సైతం అఫ్జల్ కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. నాన్ గెజిటెడ్ యూనియన్ లోని కొంతమంది అధికారులు తమ వ్యక్తిగత గొడవలను ప్రభుత్వ పెద్దలకు తప్పుగా చెప్పి, ఇలా కక్ష సాధింపు ధోరణికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ నాయకుడు సైతం ఈ విధంగానే టీఎన్జీవోస్ యూనియన్ వ్యవహారాల్లో వేలు పెట్టి ఉద్యోగుల ఆగ్రహానికి గురయ్యాడు. ఆగ్రహాన్ని ఉన్న బ్యాలెట్ బాక్సుల సాక్షిగా ఉద్యోగులు చూపించారు. ప్రస్తుత ప్రభుత్వంలోనూ కీలకంగా ఉన్న కొంతమంది పెద్దలు యూనియన్ వ్యవహారాల్లో వీలు పెట్టడం శోచనీయం. ఇలా చేస్తే గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పెద్దగా తేడా లేకుండా పోతుంది. కక్ష సాధింపు ధోరణి అనేది అన్ని స్థాయిల్లో ముఖ్యంగా ప్రభుత్వ అనుబంధ యూనియన్లలో సరికాదని విశ్రాంత ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని ఉద్యోగులను సమన్వయపరిచి ఎవరి పనులు వారు చూసుకునే విధంగా ఆదేశించాల్సి ఉంది. లేనిపక్షంలో ఈ వివాదం ఇలానే కొనసాగితే ప్రభుత్వానికి సైతం చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది.

శివరాత్రి ప్రత్యేక పూజలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు పాల్గొన్నారు. శివలింగానికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వెలిగిపోవాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త సతీమణి ఉప్పల స్వప్న, వారి కుమారులు ఉప్పల సాయి కిరణ్, ఉప్పల సాయి తేజ పాల్గొన్నారు.

పార్టీ మారుతారంటూ పుకార్లు

- కెసిఆర్‌ను కలిసి చర్చించిన మల్లారెడ్డి

హైదరాబాద్,మార్చి8(జనంసాక్షి) : తాను పార్టీ మారుతున్నాని వస్తున్న వార్తల్లో నిజం లేదని మాజీ మంత్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. సిఎం సలహాదారును కలవడంతో పుకార్లు పుట్టించారని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మల్లారెడ్డి భేటీ అయ్యారు. వీరి భేటీలో కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ మార్పు అంశం, మల్కాజిగిరి టికెట్ కేటాయింపు, రాజశేఖర్ రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేత సహా పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. వాస్తవానికి గత కొద్ది రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారని, కాంగ్రెస్‌లోకి వెళ్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం అలర్ట్ అయ్యింది. పార్టీ అధినేత కేసీఆర్.. మల్లారెడ్డికి కబురు పంపారు. దీంతో నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి మల్లారెడ్డి, ఆయన తనయుడు భద్రారెడ్డి వచ్చారు. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మారడంపై ప్రధానంగా చర్చించారట. గురువారం నాడు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో మల్లారెడ్డి భేటీ అవడంపై చర్చించారు. అలాగే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేతపైనా కేసీఆర్ ఆరా తీశారు. కాగా, తాను పార్టీ మారబోనని కేసీఆర్‌తో తేల్చి చెప్పారు మల్లారెడ్డి. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, మీవెంటే నడుస్తానని కేసీఆర్ కు మల్లారెడ్డి స్పష్టం చేశారట. అలాగే తమ కుటుంబానికి మల్కాజిగిరి ఎంపీ సీటు వద్దని చెప్పారట. ఈ సీటును మెరెవరికైనా ఇవ్వాలని కేసీఆర్‌కు సూచించారట మల్లారెడ్డి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మల్లారెడ్డి కుమారుడు బరిలోకి దిగుతారని జోరుగా ప్రచారం జరిగింది.

ప్రభుత్వ నిబంధనల మేరకే నియామకాలు

- పకడ్బందిగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్
- అర్హులైన వారికే ఉద్యోగాలు
- ట్రిబ్ అధికారులు

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : గురుకుల ఉపాధ్యాయుల నియామకాలలో ఎలాంటి గందరగోళం జరగలేదని ప్రభుత్వ నిబంధనల మేరకే నియామకాలు చేపట్టామని ట్రిబ్ అధికారులు పేర్కొన్నారు. "పరేషానులో గురుకుల అభ్యర్థులు" అంటూ ఒక దినపత్రికలో వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. పారదర్శకంగా నిర్వహించిన పరీక్ష విధానంలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా చాలా పకడ్బందీగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 2018 లో గత ప్రభుత్వం రీలింకిష్‌మెంట్ పద్ధతిని తొలగించారని, సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు వెయిటింగ్, రెండో జాబితా పద్ధతిని 1998 లోనే రద్దు చేశారని తెలిపారు. నిజానిజాలు తెలియకుండా అభ్యర్థులను గందరగోళంలోకి నెట్టవద్దని, అభ్యర్థులు కూడా అవాస్తవాలను నమ్మవద్దని అధికారులు వివరించారు. గత ఏడాది 9210 పోస్టులకు 9 నోటిఫికేషన్లు ఇచ్చామని ఆగస్టులో అన్ని పోస్టులకు సిబిటి విధానంలో పరీక్షలు నిర్వహించి , ఫలితాలు పారదర్శకంగా ప్రకటించామని అధికారులు వివరణ ఇచ్చారు. కోర్టు కేసులను పరిష్కరించి ఫలితాలు ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఫలితాలను ప్రకటించి చిత్తశుద్ధిని నిరూపించు కున్నామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న తరుణంలో త్వరగా నియామకాలు చేపట్టాలన్న ఆలోచనతో 200 మంది సిబ్బందితో రాత్రింబవళ్ళు చాలా పకడ్బందీగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ ను నిర్వహించామని ట్రిబ్ అధికారులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అనువైన తేదీల్లోనే మెడికల్ వెరిఫికేషన్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ట్రిబ్ అధికారులు పేర్కొన్నారు. ఏ ఒక్క పోస్టు కూడా అనర్హులకు ఇవ్వకూడదనే దృఢ సంకల్పంతోనే పని చేస్తున్నామని ట్రిబ్ అధికారులు స్పష్టం చేశారు.

సుందిళ్ల బ్యారేజ్ ని పరిశీలించిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం

మంథని, మార్చి 8 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద గోదావరి నదిపై నిర్మించిన సుందిళ్ల బ్యారేజీ నీ శుక్రవారం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం సందర్శించారు. స్థానిక బ్యారేజ్ అధికారులతో కలిసి బ్యారేజ్ దిగువన గేట్ల వద్దకు వెళ్లి 45 నుండి 50 గేట్ల మధ్య ఉన్న చెల్లాచెదురైన బ్లాకులను పరిశీలించారు. ఒక గునుపంతో 46 వ బ్లాక్ వద్ద పరీక్షించారు. అనంతరం బ్యారేజ్ లో మరికొంత ముందుకు వెళ్లి 20 నుండి 30 డేటు వద్ద పరిశీలనలు చేశారు. అనంతరం బ్యారేజ్ పైకి చేరుకొని స్థానిక అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో శాస్త్రవేత్తలు యు సి విద్యార్థి, ఆర్ పాటిల్, సిడబ్ల్యుసి సభ్యుడు ఎస్ హెచ్ శివకుమార్, రాహుల్ కుమార్ సింగ్ , అమితాబ్ మీనా, బ్యారేజ్ ఈఈ ఓంకార్సింగ్ డిఈ లక్ష్మీనారాయణ డిఈ సునీత ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట వేసిన కెసిఆర్

- వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చాం
- ఇప్పుడేమో తిరోగమన చర్యలు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరోగమన చర్యలతో తెలంగాణ పురోగతని అడ్డుకుంటున్నారని బాల్‌ఒండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అభిప్రాయపడ్డారు. కెసిఆర్ గతంలో అన్నిరంగాల్లో ప్రగతని చూపినా, ఆరంగాలను పూర్తిగా విస్మరించి, విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్ కృషి ఫలితంగా పదేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం...అభివృద్ధి, సంక్షేమం వైపు వడివడిగా అడుగులు వేసిందని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయగా, ఇందులో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు పెంచారు. ప్రత్యేకంగా దళితబంధు పథకం, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ, గౌడ, మహిళలకు సంక్షేమ పథకాల కొనసాగింపు వంటివి ప్రజలకు మేలు చేకూర్చాయి. సాగు, సంక్షేమంలో ముందుకు తీసుకుని వెళ్లామని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు ఊరట కలిగించేందుకు ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసిందని అన్నారు. గొల్ల, కురుమలను ఆదుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2017 లో సబ్సీడీ గొర్రెల పంపిణీకి శ్రీకారం చుట్టింది. అదేవిదంగా పశుసంవర్ధకశాఖలోని పలు పథకాలు, మత్స్య శాఖకు చెందిన పథకాలకు సైతం నిధుల కేటాయింపు జరిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన, మహిళా, అటవీ విశ్వవిద్యాలయాలతో జిల్లాకు సైతం ప్రయోజనం చేకూరింది. కెసిఆర్ అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత నిచ్చారు. సాగు, తాగునీటి రంగాలకు నిధుల కేటాయింపు పెరిగిందని వేముల అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇచ్చామని అన్నారు. అయితే కాళేశ్వరాన్ని ఎండబెట్టి చుక్కనీరు రాకుండా చేయడంతో ఇప్పుడు సాగునీటి, తాగునీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు.

నేడు రెండు ఎస్టీపీల ప్రారంభం

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : హైదరాబాద్ మహా నగరంలో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేసే లక్ష్యంతో చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పెద్ద చెరువు, నల్లచెరువు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించనున్నారు. వీటిలో పెద్ద చెరువు ఎస్టీపీని వర్చువల్ గా ప్రారంభిస్తారు.

తెలంగాణ భవన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మార్చి8 (జనంసాక్షి): తెలంగాణ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, రుద్రమదేవిలా మహిళలు పోరాటం చేయాలన్నారు.

ఐటిడిఎ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం!

- అమలు కోసం పెరుగుతున్న డిమాండ్

ములుగు, మార్చి8 (జనంసాక్షి) : ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లిషు మీడియం పాఠశాలలను నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ భావించినా..అది పట్టాలకు ఎక్కలేదు. గతంలో ఇంగ్లీష్ మీడియం ప్రాంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఇంగ్లిషు బోధన జరపాలని యోచించారు. ఆ మేరకు కసరత్తు చేస్తున్నారని ప్రకటించారు. కానీ అడుగుకూడా ముందుకు పడలేదు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఈ విషయంలో పట్టుదల చూపాల్సి ఉంది. గిరిపుత్రులకు విద్యారంగంలో చేయూత అందించాలని గిరిజనులు కోరుతున్నారు. గిరిజన ఆవాస ప్రాంతాల్లో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం కొనసాగించాలని డిమాండ్ ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో 104ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలు గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.ఇందులో భాగంగా ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇంగ్లిషు బోధనపై మెళకువలు, అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని గతంలో నిర్ణయించారు.గతేడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ఇంగ్లిషు బోధన జరగనుందని అట్టహాసంగా ప్రకటించారు. ఇందుకోసం ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడంతో పాటు ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. రెండు జిల్లాల పరిధిలో ఈ మేరకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే ఇవేమీ సాకారం కాలేదు. సరికదా ఉన్న పాఠశాల్లోనే సక్రమమైన వసతులు లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లిషు మీడియం పాఠశాలలు లేకపోవడంతో విద్యార్థుల కనీసం బేసిక్ అవగాహన కూడా నేర్చుకోలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మీడియంలో నడుస్తున్న పాఠశాలలను ఇంగ్లిషు మీడియం పాఠశాలలను మార్చాలన్న డిమాండ్ ఉన్న తెలిసిందే. ఒకటవ తరగతి నుంచి ఇంగ్లిషు మీడియం పాఠశాలలను నడిపేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ద్వారా ప్రైవేట్ పోటీని తట్టుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లిషు మీడియం అందుబాటులో లేకపోవడంతో అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి ఏటా లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి చదివిస్తున్నారు. ఈ డిమాండ్ దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి ఉంది.

సోదరుడు తిరుపతిరెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 8 (జనంసాక్షి) : గుండెపోటుతో మాదాపూర్ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన సోదరుడు తిరుపతి రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. తిరుపతి రెడ్డ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గురువారం తిరుపతిరెడ్డికి గుండెపోటు రావడంతో చికిత్స కోసం మాదాపూర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. తిరుపతి రెడ్డికి యాంజియోగ్రామ్ చేసిన వైద్యులు.. గుండె రక్తనాళాల్లో బ్లాక్స్ ఉన్నాయని గుర్తించారు. వెంటనే ఆయను స్టంట్స్ వేశారు. ప్రస్తుతం తిరుపతి రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. రానున్న రోజుల్లో లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు అయిన తిరుపతిరెడ్డి పోటీ చేస్తారని కొన్ని రోజులుగా ప్రచారం సాగుతోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ తిరుపతిరెడ్డి పేరుతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఈ ప్రచారం ఊపందుకుంది. ప్రస్తుతం సీఎం రేవం త్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తు న్న కొడం గల్ నియోజకవర్గ బాధ్యతలను తిరుపతి రెడ్డి చూసుకుంటున్నారు. ఎన్నికల్లో తన సోదరులు ఎవరూ పోటీ చేయరని సిఎం ఇప్పటికే ప్రకటించారు.

మతిస్థిమితం కోల్పోయినట్లు కెటిఆర్ వ్యాఖ్యలు

- విమర్శలపై మండిపడ్డ గజ్జెల కాంతం

హైదరాబాద్, మార్చి8(జనంసాక్షి) : బీఆర్ఎస్ నేత కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గజ్జెల కాంతం విమర్శించారు. రాజకీయాలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో కాంతం విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజెపీ తీసుకొచ్చిన అన్ని చట్టాలకు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిశారని.. ప్రధానిని ఒక ముఖ్యమంత్రి పెద్దన్న అంటే తప్పేమీ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల అవసరాలు, రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎంగా రేవంత్‌రెడ్డి, పీఎం మోదీకి వినతిపత్రాలు ఇచ్చారన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని అందుకే బీఎస్పీతో సైతం పొత్తుకు సిద్ధపడుతున్నారని విమర్శించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105